
తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం




సంపుటి :03, సంచిక :55 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, బుధవారం ఆగస్టు 20, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur

## మిగ్-21 విమానాలకు వీడ్కోలు... ఛండీగఢ్ లో చివరి ల్యాండింగ్!

భారత వాయుసేనలో ఒక శకం ముగింపు..
చివరిసారిగా గాల్లోకి మిగ్-21
సెప్టెంబర్ 19న చండీగఢ్‌లో చివరి ల్యాండింగ్
1971 యుద్ధంలో కీలక పాత్ర పోషించిన యుద్ధ విమానం
ప్రమాదాల కారణంగా 'ఫ్లయింగ్ కాఫిన్' అనే అపవాదు
తేజస్ విమానాల ఆలస్యంతోనే సేవల కొనసాగింపు



2లో.

## ద్వైపాక్షిక సంబంధాలు మెరుగుపరచడమే లక్ష్యం

ప్రధాని మోదీతో చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ కీలక సమావేశం
సరిహద్దు సమస్య పరిష్కారంపై 24వ విడత ప్రత్యేక ప్రతినిధుల చర్చలు
భారత్ లేవనెత్తిన మూడు కీలక అంశాలపై చర్యలు తీసుకుంటామని చైనా హామీ



2లో.

# విద్యా ఉద్యోగాల్లోనే రిజర్వేషన్లు

రాజకీయ రిజర్వేషన్ల అవసరం లేదు
ఉద్యోగులకు జీతాలు కూడా చెల్లించడం లేదు
కాంగ్రెస్, బిఆర్ఎస్‌లకు బిజెపి ప్రత్యామ్నాయం
వికారాబాద్ పర్యటనలో బిజెపి అధ్యక్షుడు రాంచంద్రరావు



**వికారాబాద్,ఆగస్టు 19(తెలుగు వెలుగు):** కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగులను సైతం మోసం చేస్తోందని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ఆరోపించారు. రాబోయే ఏ ఎన్నికలు అయినా బీజేపీ అభ్యర్థులే గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం వికారాబాద్ జిల్లాలో పర్యటించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడుగా ఎన్నికైన తర్వాత మొదటిసారి వికారాబాద్ జిల్లాకు రాంచందర్ రావు వచ్చారు.జిల్లా పార్టీ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో రాంచందర్ రావుకు ఘనస్వాగతం పలికారు. ఆయనను బీజేపీ శ్రేణులు గజమాలతో సన్మానించారు. తేజ ఫంక్షన్ హాల్లో కార్యకర్తల సమావేశంలో పాల్గొని రాంచందర్ రావు ప్రసంగించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీలు ప్రజలను మోసం చేశాయని రాంచందర్ రావు ధ్వజమెత్తారు. విద్య, ఉద్యోగాల్లో మాత్రమే రిజర్వేషన్లు ఉండాలని.. రాజకీయాల్లో అవసరం లేదని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇవ్వాలన్న చిత్తశుద్ధి కాంగ్రెస్ పార్టీకి లేదని... నిజంగా చిత్తశుద్ధి ఉంటే, బీసీల జాబితాలో ముస్లింలను ఎందుకు చేరుస్తున్నారని అన్నారు. బీసీలకు ఇప్పటికే బీసీ-బీ, బీసీ-ఈ, ఈబీసీ కింద రిజర్వేషన్లు అమలులో ఉన్నాయని... రిజర్వేషన్లు విద్య, ఉద్యోగాల్లో మాత్రమే ఉండాలని... రాజకీయాల్లో మాత్రం ఇది సరైన పద్ధతి కాదని అన్నారు. మతం ఆధారంగా రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకమని స్పష్టం చేశారు. మిగతా2లో...

## ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి



2లో

విపక్షాల కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా తెలుగు తేజం!
సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తిగా పనిచేసిన జస్టిస్ రెడ్డి
ఆయన స్వస్థలం తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా
ఏకగ్రీవం చేయాలన్న అధికార పక్షం ఆశలకు గండి



కాళేశ్వరం కమిషన్ నివేదిక...

## హైకోర్టులో కేసీఆర్, హరీశ్ రావు పిటిషన్లు

2లో.

జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికను కొట్టివేయాలని కోరుతూ పిటిషన్లు
పీసీ ఘోష్ కమిషన్‌కు విచారణార్హత లేదన్న కేసీఆర్


## తెలంగాణ రైతులకు అన్యాయం చేయొద్దు

యూరియా కోటా విడుదల చేయండి
కేంద్రానికి సిఎం రేవంత్ రెడ్డి వినతి



**హైదరాబాద్,ఆగస్టు 19(తెలుగు వెలుగు):** తెలంగాణ రైతాంగానికి అవసరం మేరకు యూరియాను తక్షణం సరఫరా చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. తెలంగాణపై వివక్ష చూపించొద్దని అన్నారు. కేటాయించిన వాటా మేరకు రాష్ట్రానికి యూరియా సరఫరా చేయకపోవడంతో తలెత్తుతున్న సమస్యలను తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు కేంద్ర మంత్రులకు వివరించిన విషయాన్ని సీఎం గుర్తు చేశారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో తెలంగాణ రాష్ట్రానికి 8.30 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను కేటాయించినప్పటికీ, ఇప్పటివరకు 5.32 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా చేయడం వల్ల ఇబ్బందులు రైతాంగానికి తలెత్తాయని పేర్కొన్నారు. మిగతాది 2లో...

## వాటి ధరలు తగ్గించండి.. అప్పుడు అన్ని ధరలు తగ్గుతాయి: కెటిఆర్



**హైదరాబాద్, 19(తెలుగు వెలుగు):**గత పుష్కరకాలంగా పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ ధరలను పెంచి లక్షల కోట్ల రూపాయలను కేంద్రం ప్రజల నుంచి దోచుకుందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మండిపడ్డారు. జిఎస్టీ స్లాబ్ రద్దు లేదా మార్పు అని.. వీటి ద్వారానే ప్రజల జీవితాల్లో నిజమైన దీపావళి వస్తుందంటూ కేంద్ర సర్కార్ ప్రచారం చేస్తుందని విమర్శించారు. బుధవారం జిఎస్టీ కౌన్సిల్ సమావేశం నేపథ్యంలో కేంద్రానికి కెటిఆర్ బహిరంగ లేఖ రాశారు. ఒకవైపు ప్రతినెల వేలాది రూపాయలు పెట్రోల్, ఎల్పిజి, డీజిల్ రూపంలో భారం మోపుతూ.. జీఎస్టీ స్లాబ్ మార్పు వలన కేవలం పదుల రూపాయల భారం తగ్గిస్తామంటూ ప్రచారం చేసుకుంటున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు."ధరల తగ్గింపుపైన చిత్తశుద్ధి ఉంటే.. దానికి ప్రాథమిక కారణమైన పెట్రోల్ ధరలను తగ్గించాలి. పెట్రోల్, డీజిల్ తగ్గితే రవాణా భారం తగ్గి.. దాదాపు అన్ని వస్తువుల ధరలు తగ్గుతాయి. పెట్రోల్, డీజిల్, ఎల్పిజిపైన పన్నులు తగ్గించి.. సెస్సులను మిగతా2లో...

# బెట్టింగ్ యాప్‌లకు అడ్డుకట్ట

- ఆన్‌లైన్ గేమింగ్ బిల్లుకు కేబినేట్ ఆమోదం
- నేడు పార్లమెంట్‌ముందుకు బిల్లు వచ్చే అవకాశం
- కోటా-బురిడీలో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణం
- కటక్-భువనేశ్వర్ 6 లేన్ల రింగ్ రోడ్డు నిర్మాణానికి ఓకే
- కేంద్ర కేబినేట్ పలు కీలక నిర్ణయాలు

2లో.



## ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా

# జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి

**న్యూఢిల్లీ, ఆగస్టు 19(తెలుగు వెలుగు):** ఉపరాష్ట్రపతి ఎన్నికల బరిలో విపక్షాల ఇండియా కూటమి తమ అభ్యర్థిని ఖరారు చేసింది. ఎవరూ ఊహించని విధంగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి, తెలంగాణకు చెందిన జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి పేరును ఈరోజు అధికారికంగా ప్రకటించింది. ఈ నిర్ణయంతో ఉపరాష్ట్రపతి ఎన్నిక ఏకగ్రీవం కావాలన్న అధికార పక్షం ప్రయత్నాలకు ప్రతిపక్షాలు గండికొట్టినట్టయింది. జస్టిస్ సుదర్శన్ రెడ్డి న్యాయవ్యవస్థలో విశేషమైన అనుభవం ఉంది. ఆయన 2007 నుంచి 2011 వరకు సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా సేవలు అందించారు. ఆ తర్వాత గోవా లోకాయుక్తగా కూడా బాధ్యతలు నిర్వర్తించారు. ఆయన స్వస్థలం తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా ఆకుల మైలారం గ్రామం. న్యాయ వ్యవస్థలో ఉన్నత స్థాయిలో పనిచేసిన తెలుగు వ్యక్తిని ప్రతిపక్షాలు తమ అభ్యర్థిగా ఎంపిక చేయడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ఇప్పటికే అధికార ఎన్డీయే కూటమి తమ అభ్యర్థిగా దక్షిణాదికి చెందిన సీపీ రాధాకృష్ణన్ పేరును ప్రకటించిన విషయం తెలిసిందే. దీనికి బదులుగా ఇండియా కూటమి సైతం దక్షిణాది నుంచే బలమైన అభ్యర్థిని నిలబెట్టాలని నిర్ణయించుకుంది. అనూహ్యంగా జస్టిస్ సుదర్శన్ రెడ్డి పేరును తెరపైకి తెచ్చింది. దీంతో ఇప్పుడు ఉపరాష్ట్రపతి ఎన్నికల పోరు ఇద్దరు దక్షిణాది నేతల మధ్య ఆసక్తికరంగా మారింది. ఈ ఎంపిక ద్వారా ప్రతిపక్షాలు కేవలం పోటీ ఇవ్వడమే కాకుండా, న్యాయవ్యవస్థకు చెందిన ప్రముఖుడిని బరిలోకి దించి వ్యూహాత్మకంగా వ్యవహరించాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## కాళేశ్వరం కమిషన్ నివేదిక... హైకోర్టులో కేసీఆర్, హరీశ్ రావు పిటిషన్లు

**హైదరాబాద్,ఆగస్టు 19(తెలుగు వెలుగు):** కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికను రద్దు చేయాలని కోరుతూ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ప్రస్తుతం ఈ పిటిషన్లు హైకోర్టు రిజిస్ట్రీ పరిశీలనలో ఉన్నాయి. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌కు విచారణార్హత లేదని, ఆ కమిషన్ సమర్పించిన నివేదికను కొట్టివేయాలని వారు కోరారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తమ విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకోలేదని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ మేరకు కేసీఆర్, హరీశ్ రావు వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని వారు ఆరోపించరు. ప్రభుత్వానికి ఏది కావాలో కమిషన్ నివేదిక ఆ విధంగా ఉందని వారు పేర్కొన్నారు. కాళేశ్వరం కమిషన్ చైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్ సమర్పించిన నివేదికకు ఇటీవల రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. విచారణకు సంబంధించిన వివరాలను కమిషన్ విశ్లేషణాత్మకంగా నివేదికలో పొందుపరిచిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ నివేదికను త్వరలో అసెంబ్లీలో ప్రవేశపెడతామని, అన్ని రాజకీయ పార్టీల అభిప్రాయాలను స్వీకరిస్తామని రేవంత్ రెడ్డి ప్రకటించారు.

## తెలంగాణ రైతులకు అన్యాయం చేయొద్దు

(మొదటి పేజీ తరువాయి)

ఈ విషయంలో పార్లమెంట్ సభ్యులు కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ మంత్రి జేపీ నడ్డాకి సమర్పించిన వినతిపత్రంలో పేర్కొన్నారు. యూరియా సరఫరా విషయంలో సీఎం రేవంత్ స్వయంగా కేంద్ర మంత్రికి వివరించడమే కాకుండా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పలు దఫాలుగా లేఖలు రాసిన విషయాన్ని ప్రస్తావించారు. కానీ రాష్ట్ర అవసరాల మేరకు యూరియా సరఫరా చేయకుండా కేంద్రం వివక్ష చూపుతోందని అన్నారు. రైతుల సమస్యలపై పార్లమెంట్ వేదికగా ఎంపీలు ఆందోళన సాగిస్తున్నప్పటికీ కోటా మేరకు యూరియా విడుదల చేయకుండా నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని ఆక్షేపించారు. అవసరమైన మేరకు తక్షణం యూరియా సరఫరా చేయాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు.

## మిగ్-21 విమానాలకు వీడ్కోలు... ఛండీగఢ్‌లో చివరి ల్యాండింగ్!

**న్యూఢిల్లీ,ఆగస్టు 19(తెలుగు వెలుగు):** భారత వాయుసేన చరిత్రలో చెరగని ముద్ర వేసిన మిగ్-21 యుద్ధ విమానాల ప్రస్థానం ముగింపు దశకు చేరుకుంది. ఆరు దశాబ్దాల పాటు దేశానికి సేవలందించిన ఈ తొలి సూపర్ సోనిక్ ఫైటర్ జెట్, సెప్టెంబర్ 19న చండీగఢ్ ఎయిర్‌బేస్‌లో తన చివరి ల్యాండింగ్ చేయనుంది. 1963లో వాయుసేనలో చేరిన ఈ విమానం, తన వేగం, చురుకుదనంతో ఒకప్పుడు ఆకాశంలో రారాజుగా వెలిగింది. యుద్ధ క్షేత్రంలో అసమాన ధీరుడు1971 భారత్-పాక్ యుద్ధంలో మిగ్-21 విమానాలు కీలక పాత్ర పోషించాయి. ఆ యుద్ధంలో పాల్గొన్న ఎయిర్ మార్షల్ (రిటైర్డ్) పృథ్వీ సింగ్ బ్రార్ తన అనుభవాలను గుర్తుచేసుకున్నారు. పాకిస్థాన్‌లోని ఎయిర్‌బేస్‌పై రెండు 500 కేజీల బాంబులు జారవిడిచి, శత్రువులకు చెందిన నాలుగు ఎఫ్-86 సాబ్రే జెట్‌ల నుంచి చాకచక్యంగా తప్పించుకున్నానని ఆయన తెలిపారు. "మృత్యువుకు క్షణాల దూరంలో ఉన్నాననిపించింది. కానీ మిగ్-21 వేగం, నా శిక్షణ నన్ను కాపాడాయి" అని బ్రార్ వివరించారు. 2019లో వింగ్ కమాండర్ అభినందన్ వర్థమాన్ నడిపిన మిగ్-21 బైసన్, పాకిస్థాన్‌కు చెందిన ఆధునిక ఎఫ్-16 విమానాన్ని కూల్చివేసిందని భారత్ ప్రకటించగా, పాకిస్థాన్ ఈ వాదనను ఖండించింది.

## వాటి ధరలు తగ్గించండి.. అప్పుడు అన్ని ధరలు తగ్గుతాయి: కెటిఆర్

(మొదటి పేజీ తరువాయి)

పూర్తిగా ఎత్తివేసి మీ చిత్తశుద్ధి నిరూపించుకోండి. చేనేతపై జీఎస్టీని పూర్తిగా రద్దు చేయాలి. అన్ని జీవిత బీమా, ఆరోగ్య బీమా పాలసీలపై జీఎస్టీని పూర్తిగా రద్దు చేయాలి. విద్యకు సంబంధిత ఫీజులపై విధించే జీఎస్టీని పూర్తిగా తొలగించాలి. క్యాన్సర్ చికిత్సకు అవసరమైన మందులు, ప్రాణాలు కాపాడే జీవనావశ్యక ఔషధాలపై జీఎస్టీని పూర్తిగా రద్దు చేయాలి" అని కెటిఆర్ లేఖలో పేర్కొన్నారు.

## ఉధృతంగా ప్రవహిస్తున్న మంజీర

- జలదిగ్బంధంలోనే ఏడుపాయల

**మెదక్,ఆగస్టు 19(తెలుగు వెలుగు):** సింగూరు ప్రాజెక్టు నుంచి నీటిని దిగువకు విడుదల చేయడంతో మంజీరా ఉగ్రరూపం దాల్చింది. వన దుర్గ ఆనకట్టకు 69,000 వేల క్యూసెక్కుల ప్రవాహం వస్తోంది. దీంతో ఏడుపాయల పుణ్యక్షేత్రం ఆరు రోజులుగా జలదిగ్బంధంలోనే ఉంది. గర్భగుడినీ మంజీరా ముంచెత్తింది. రాజగోపురంలో ఉత్సవ విగ్రహాన్ని ఏర్పాటు- చేసి అమ్మవారి దర్శనాన్ని కల్పిస్తున్నారు. మంజీరా పరివాహక ప్రాంత రైతులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. మరోవైపు సింగూరు ప్రాజెక్టుకు వరద ప్రవాహం కొనసాగుతోంది. ఇన్‌ఎ÷-లో 39,009 క్యూసెక్కులు ఉండగా.. ఔట్‌ఎలో 43,466 క్యూసెక్కులుగా ఉంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థం 29.917 టీ-ఎంసీలు కాగా.. ప్రస్తుతం 19.534 టీఎంసీలుగా నమోదైంది.

# ద్వైపాక్షిక సంబంధాలు మెరుగుపరచడమే లక్ష్యం

### ప్రధాని మోదీతో చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ కీలక సమావేశం

**న్యూఢిల్లీ,ఆగస్టు 19(తెలుగు వెలుగు):** భారత్, చైనా మధ్య నెలకొన్న ఉద్రిక్తతల సడలింపు దిశగా కీలక ముందడుగు పడింది. చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ మంగళవారం న్యూఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడం, వివాదాస్పద అంశాలను సామరస్యంగా పరిష్కరించుకోవడంపై ఈ భేటీలో ప్రధానంగా చర్చించినట్లు తెలుస్తోంది. జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ ఆహ్వానం మేరకు రెండు రోజుల పర్యటన కోసం భారత్‌కు వచ్చిన వాంగ్ యీ, తన పర్యటనలో భాగంగా ఈ ఉన్నత స్థాయి సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారత్-చైనా సరిహద్దు సమస్యపై 24వ విడత ప్రత్యేక ప్రతినిధుల స్థాయి చర్చలు కూడా జరిగాయి. ఈ చర్చల్లో సరిహద్దు వాణిజ్యం, నదీ జలాల సమాచార మార్పిడి, కనెక్టివిటీ, వాణిజ్య సంబంధాలు, యాత్రికులకు సౌకర్యాలు వంటి పలు కీలక అంశాలు ప్రస్తావనకు వచ్చాయి. అంతకుముందు వాంగ్ యీ, భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్‌తో కూడా ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఈ సమావేశంలో రేర్ ఎర్త్స్, ఎరువులు, టన్నెల్-బోరింగ్ యంత్రాలకు సంబంధించి భారత్ వ్యక్తం చేసిన మూడు ప్రధాన ఆందోళనలపై సానుకూలంగా స్పందిస్తామని, తగిన చర్యలు తీసుకుంటామని వాంగ్ యీ హామీ ఇచ్చినట్లు సమాచారం.

జైశంకర్ మాట్లాడుతూ, "రెండు దేశాల మధ్య అభిప్రాయ భేదాలు వివాదాలుగా మారకూడదు, అలాగే పోటీతత్వం సంఘర్షణకు దారితీయకూడదు," అని స్పష్టం చేశారు. ఈ పర్యటన ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై అభిప్రాయాలను పంచుకోవడానికి ఒక మంచి అవకాశమని ఆయన పేర్కొన్నారు. ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 1 వరకు చైనాలోని తియాంజిన్‌లో షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) శిఖరాగ్ర సమావేశం జరగనున్న నేపథ్యంలో వాంగ్ యీ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ సదస్సుకు ప్రధాని నరేంద్ర మోదీ కూడా హాజరయ్యే అవకాశం ఉంది.

# బెట్టింగ్ యాప్‌లకు అడ్డుకట్ట

### ఆన్‌లైన్ గేమింగ్ బిల్లుకు కేబినేట్ ఆమోదం

**న్యూఢిల్లీ,ఆగస్టు 19(తెలుగు వెలుగు):** ఆన్‌లైన్ బెట్టింగ్‌ను అరికట్టే దిశగా కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ఆన్‌లైన్‌లో బెట్టింగ్‌ను నేరంగా పరిగణిస్తూ 'ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు'ను తీసుకురాబోతోంది. దీనికి ప్రధాని మోదీ నేతృత్వంలో మంగళవారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఆమోదముద్ర వేసినట్లు- సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ఈ బిల్లును బుధవారం లోక్‌సభలో ప్రవేశపెట్టే అవకాశం ఉంది. ప్రధాని మోడీ అధ్యక్షతన మంగళవారం డిల్లీలో కేంద్ర కేబినెట్ భేటీ- అయ్యింది. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు మంత్రి మండలి ఆమోద ముద్ర వేసింది. భేటీ- అనంతరం కేబినెట్ నిర్ణయాలను మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. ఆన్ లైన్ బెట్టింగ్‌ను ఇకపై తీవ్ర నేరంగా పరిగణించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయి ంచింది. డిజిటల్ ప్లాట్‌ఫామ్స్ వేదికగా బెట్టింగ్‌కు పాల్ప డితే శిక్ష తప్పదని, భారీ జరిమానాలు విధించే విధంగా ఆన్ లైన్ గేమింగ్ బిల్లును రూపొందించినట్లు- కేంద్రం తెలిపింది. ఇకపై ఆన్ లైన్ గేమింగ్ ప్లాట్‌ఫామ్స్‌పై కేంద్ర మే నేరుగా నిఘా పెట్టనుంది. ఆన్ లైన్ బెట్టింగ్ యాప్స్, వెబ్‌సైట్స్ ఆగడాలకు మన దేశంలో వందల మంది ప్రాణాలు కోల్పోయారు. చేపకు గాలం వేసినట్టు- కొత్త కస్టమర్లకు మొదట్లో రూ. వందకు రూ. రెండొందలు.. రూ. వెయ్యికి రెండు వేలు, మూడు వేలు ఇస్తూ మెల్లిగా ఊబిలోకి లాగుతున్నారు. ఈజీ మనీ కోసం అత్యాశతో కొందరు, వ్యసనాల బారిన పడి ఇంకొందరు.. పగలు, రాత్రి తేడా లేకుండా 24 గంటలు మునిగి తేలుతున్నారు. గతంలో ఈ వ్యసనం కొంతమంది యువత వరకే పరిమిత మవగా..ఇప్పుడది ప్రభుత్వ ఉద్యోగులు, పోలీసులు, సాఫ్ట్వేర్ ఇంజినీర్లు, బ్యాంకర్లు..అనే తేడా లేకుండా ప్రతి రంగానికి చేరింది. ప్రతి వంద మందిలో దాదాపు 95 శాతం మంది చేతులు కాల్చుకుని, ఆర్థికంగా చితికిపోతు న్నారు. డబ్బుల కోసం కొందరు అడ్డదారి తొక్కుతుం డగా..అవమానంగా భావించేవారు తమ ప్రాణాలతోపాటు కుటుంబ సభ్యుల ప్రాణాలు బలి తీసుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వం ఇకపై ఈ ఆన్ లైన్ బెట్టింగ్ ఆగడాలకు అడ్డుకట్ట వేయడమే లక్ష్యంగా ఆన్ లైన్ గేమింగ్ బిల్లుకు ఆమోదం తెలిపింది. ఏదైనా పెద్ద ఘటన.. లేదంటే కుటుంబ సభ్యులు వీటి బారినపడి బలైన చోట మాత్రమే ఫిర్యాదు ఆధారంగా పోలీసులు స్పందిస్తున్నారు. లేదంటే ఇది తమ పనికాదన్నట్టు- లైట్ తీసుకుంటు-న్నారనే విమర్శలున్నాయి. పలువురు సినీ, క్రీడా ప్రముఖులు ఈ యాప్‌లను ప్రమోట్ చేసినందుకు దర్యాప్తు సంస్థల నుంచి విచారణ ఎదుర్కొంటున్నారు. ఇప్పటికే పలు రాష్ట్రాల్లో ఈ యాప్స్‌పై నిషేధం ఉంది. ఈ నేపథ్యంలో బెట్టింగ్ యాప్స్‌పై చర్యలకు కేంద్రం సిద్ధమైనట్లు- తెలుస్తోంది. ఇకపోతే రాజస్థాన్‌లోని కోటా- బుందిలో రూ.1507 కోట్లతో కొత్త విమానాశ్రయ నిర్మాణానికి కేబినేట్ ఆమోదం తెలిపింది. రూ.8307.74 కోట్లతో హైబ్రిడ్ యాన్యుటీ- మోడ్‌లో భువనేశ్వర్ బైపాస్ నిర్మించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.రాజస్థాన్‌లోని కోటా-బురిడీలో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి కేంద్ర కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కోటా ఎయిర్‌పోర్ట్‌కు 440.06 హెక్టార్ల భూమి, రూ.1507 కోట్ల మంజూరుకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. అలాగే.. ఒడిశాలో కటక్-భువనేశ్వర్ 6 లేన్ల రింగ్ రోడ్డు నిర్మాణానికి కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. రూ.8307 కోట్ల వ్యయంతో భువనేశ్వర్ రింగ్‌రోడ్డు నిర్మాణాం చేపట్టానున్నారు. కోట-బుండి గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయాన్ని రూ.1507.00 కోట్ల అంచనా వ్యయంతో అభివృద్ధి చేయడానికి ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ- ఆఫ్ ఇండియా చేసిన ప్రతిపాదనను కేబినెట్ ఆమోదించిం దని తెలిపారు.

# విద్యా ఉద్యోగాల్లోనే రిజర్వేషన్లు

(మొదటి పేజీ తరువాయి)

ప్రత్యామ్నాయంగా తెలంగాణలోని ప్రజలు నమ్మకంతో బీజేపీ వైపు చూస్తున్నారని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో ఏ ఎన్నిక జరిగినా బీజేపీని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని జోస్యం చెప్పారు రాంచందర్ రావు. రైతు బంధు నిధులు ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని ఆరోపించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ లక్షలాది మంది రైతులకు ఏ ఒక్కసారి ఆపకుండా పీఎం కిసాన్ యోజన నిధులు జమ చేస్తున్నారని స్పష్టం చేశారు. రిటైర్‌మెంట్ డబ్బులు కూడా ఇవ్వకుండా ఉద్యోగులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు, ఉద్యోగులు నేడు బీజేపీ వైపు చూస్తున్నారని చెప్పుకొచ్చారు. దేశవ్యాప్తంగా నరేంద్ర మోదీ పాలన వైపు చూస్తున్నారని వెల్లడించారు. కార్యకర్తలు కలిసి కట్టుగా పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని రాంచందర్ రావు దిశానిర్దేశర చేశారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్రం యూరియా ఇవ్వడం లేదు అని అబద్ధపు ప్రచారం చేస్తున్నారని.. రైతుల ఇబ్బందులకు నిజమైన కారణం రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యమేనని అన్నారు. మార్క్‌ఫెడ్ ద్వారా యూరియా సరఫరా సరిగ్గా జరగడం లేదని... ఎరువుల దుకాణాల్లో యూరియా దొరక్కపోవడానికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను కేంద్రంపై నెట్టడం సిగ్గుచేటని అన్నారు రామచందర్ రావు. రాబోయే రోజుల్లో ఏ శక్తి అడ్డొచ్చినా, తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం తథ్యమని అన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే వికారాబాద్ జిల్లా పేరును అనంతగిరి జిల్లాగా మారుస్తామని.. అనంతగిరి పర్యాటక కేంద్రంగా దక్షిణ ఊటీగా ప్రసిద్ధి చెందిందని, అనంత పద్మనాభస్వామి ఆశీర్వాదంతో రానున్న రోజుల్లో వికారాబాద్‌లో బీజేపీ మూడు అసెంబ్లీ స్థానాలు గెలుస్తుందని అన్నారు రామచందర్ రావు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా బీజేపీని గెలిపించేలా ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో ప్రజలు ఇప్పుడు బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు ప్రత్యామ్నాయంగా బీజేపీని చూస్తున్నారని.. గత బీఆర్ఎస్,ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు రెండూ ఒకే తీరుగా పాలనలో వైఫల్యం చెందాయని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ దళితబంధు, రైతుబంధు అంటూ మాయమాటలు చెప్పి, సరిగ్గా అమలు చేయక మోసం చేసిందని... అందుకే ప్రజలు వారిని ఇంటికి పంపారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతుభరోసా కింద ప్రతి రైతుకి 15 వేలు ఆర్థిక సాయం ఇస్తామని హామీ ఇచ్చింది కానీ.. వాస్తవానికి రెండు విడతల్లో కేవలం రూ.6 వేలు మాత్రమే ఇచ్చారని.. ఇది రైతులను మోసం చేయడమేనని అన్నారు. వికారాబాద్‌లో రాబోయే మున్సిపాలిటీ- ఎన్నికల్లో కూడా బీజేపీ గెలుపు ఖాయమని.. విద్యావంతులు, రైతులు, విద్యార్థులు, నిరుద్యోగులు, మహిళలు అన్ని వర్గాల ప్రజలు ఇప్పుడు కాంగ్రెస్, బీఆర్ఎస్ మోసాన్ని గుర్తించారని అన్నారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధి కోసం ఇప్పటికే 12 లక్షల కోట్లను కేటాయించిందని.. తెలంగాణ అభివృద్ధి కోసం డబుల్ ఇంజిన్ సర్కారు అవసరమని అన్నారు. ప్రతి కార్యకర్త, నాయకుడు ప్రజల ఇళ్లకు వెళ్లి కేంద్రం చేస్తున్న అభివృద్ధి పనులు వివరించాలని అన్నారు.

# భవిష్యత్ అంతా హార్టికల్చర్‌దే

### శ్రమిస్తే ఐటి రంగంకన్నా మిన్నగా ఉద్యోగాలు

### వ్యవసాయశాఖమంత్రి పొంగులేటి



**హైదరాబాద్,ఆగస్టు 19(తెలుగు వెలుగు):** కొండా లక్ష్మణ్ బాపూజీ హార్టికల్చర్ యూనివర్సిటీలో అక్షయ డైనింగ్ హాలును మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. భారతదేశంలోనే అన్ని సౌకర్యాలతో హార్టికల్చర్ యూనివర్సిటీని ఏర్పాటు- చేయడానికి ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. మిగతా అన్ని రంగాల కంటే వ్యవసాయరంగానికే అత్యంత ప్రాధాన్యం ఉంది. భవిష్యత్తు అంతా వ్యవసాయానిదే. గత 4 సంవత్సరాల క్రితం కరోనా సమయంలో అన్ని వ్యవస్థలు మూతపడినా, నాగలి ఆగలేదు. రైతు శ్రమ ఆగలేదు. ఇంకా ఎక్కువ మొత్తంలో దిగుబడులు సాధించడం జరిగింది. హార్టికల్చర్ విద్యార్థుల భవిష్యత్తు ఉజ్వలంగా ఉటుందని, విద్యార్థులుగా ప్రావీణ్యతను పెంచుకుంటే, సాఫ్ట్ వేర్ ఉద్యోగుల కన్నా, మీకు ఎక్కువ డిమాండ్ ఉంటుందని మంత్రి పేర్కొన్నారు. విద్యార్థులు మొత్తం కోర్సులో సగానికి కన్నా ఎక్కువ రోజులు పొలాల్లో ఉండి, వ్యవసాయంలో ప్రావీణ్యం సంపాదించుకోవాలని, రైతు చేసే వ్యవసాయ విధానాలను పరిశీలించాలని తెలిపారు. హార్టికల్చర్ పంటలను అభివృద్ధి చేస్తే, అనేక సమస్యలకు పరిష్కారం లభిస్తుందని, దేశంలో లక్ష కోట్లతో పామాయిల్ దిగుమతి చేసుకోవడం జరుగుతుందని, పామాయిల్ దిగుమతి తగ్గించాలంటే, ఇప్పుడు దేశవ్యాప్తంగా ఉన్న 13 లక్షల ఎకరాలలో ఉన్న పామాయిల్ పంటను 70 లక్షల ఎకరాలకి విస్తరించినట్లయితే, డిమాండ్ ను అధిగమించడానికి అవకాశం ఉంటు-ందన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 2.65 లక్షల ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు చేయడం జరుగుతుందని, ఆయిల్ పథకాన్ని అమలు చేయడంలో రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలోఉందని, రానున్న 4 సంవత్సరాలలో రాష్ట్రంలో పామాయిల్ పంటను 10 లక్షల ఎకరాలకు రాష్ట్రంలో విస్తరించడానికి ప్రణాళిక చేయడం జరిగిందన్నారు. కూరగాయలు, పండ్ల తోటలతో పాటు-గా జాజి, వక్క, మెకడమియా లాంటి అన్ని పంటలను పండించడానికి తెలంగాణ నేలలు అనుకూలంగా ఉన్నాయని అన్నారు. భవిష్యత్తు అంతా హార్టికల్చర్ దే అని నేను భావిస్తున్నానని పేర్కొన్నారు. రైతుల ఆదాయం పెరగడానికి ఉద్యానపంటలు ఒక గ్రోత్ ఇంజన్ గా నిలుస్తున్నాయని మంత్రిగారు పేర్కొన్నారు. హార్టికల్చర్ శాస్త్రవేత్తలు, రైతులు హార్టికల్చర్ పంటలు సాగుచేయడానికి అవసరమైన పరిశోధనలను విస్తృతం చేసి, సూచనలు సలహాలు అందించాలని మంత్రిగారు పేర్కొన్నారు. యూనివర్సిటీ-లో పరిశోధన, సాంకేతిక పరిజ్ఞానం, ఆధునిక బోధన విషయాలలో పూర్తి స్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తుందని మంత్రిగారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయకమిషన్ చైర్మన్ శ్రీ కోదండ రెడ్డి గారు, వైస్ చాన్స్ లర్ రాజిరెడ్డి గారు, వ్యవసాయశాఖ సెక్రటరి శ్రీ రఘునందన్ రావు గారు, వ్యవసాయ కమిషన్ సభ్యులు మరియు యూనివర్సిటి ప్రొఫెసర్లు పాల్గొన్నారు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
బుధవారం, 20 ఆగస్టు 2025



## పత్తి పంటలో గంజాయి మొక్కలు105 గంజాయిమొక్కలు స్వాధీనం



**నారాయణఖేడ్ ఆగస్టు 19 తెలుగు వెలుగు ప్రతినిధి:** హరికృష్ణ డిసి మెదక్, మానెమ్మ , I/C జిల్లా ప్రొహిబిషన్ ,ఎక్సైజ్ ఆఫీసర్ ఆదేశాల మేరకు తేదీ:– 19/08/2025 డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్, సంగారెడ్డి టీం, నమ్మదగిన సమాచారంతో శ్యామా నాయక్ తండా లో, నాగలిగిద్ద మండల్ లో జాదవ్ పీరు నాయక్ S/O రూప్లా నాయక్ తన వావ్యసాయ భూమిలో అంతర్పంట గా గంజాయి మొక్కలను సాగు చేస్తున్నాడనే సమాచారంతో తనికీలు నిర్వహిం చగా, పీరు నాయక్ తన వావ్యసాయ భూమి లో పత్తి పంటలో అంతర్ పంటగా గంజాయిమొక్కలను సాగూచేస్తున్నాడు. అట్టి గంజ మొక్క లను లెక్కపెట్టగా(105) గంజాయిమొక్కలుఉన్నాయి.అధికారుకు వారి సింబ్బంది సహాయం వాటిని తొలగించి వాటిని నారాయణఖేడ్ ఎక్సైజ్ శాఖకు తరలించారు. ఈ దాడుల్లో పాల్గొన్నసీఐ శంకర్ మరియు ఎస్సైలు హనుమంతు, అనుదీప్ మరియు సిబంది అరుణ్జ్యోతి, పండరి, రాజేష్, శివకృష్ణ పాల్గొనడంజరిగింది.

## ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం...

**- ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే కృష్ణారావు...**



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని మూసాపేట్ వెంకటేశ్వర నగర్ లో శ్రీ శ్రీ శ్రీ భూదేవి సహిత శ్రీ వేంకటేశ్వర స్వామి 24 వ కళ్యాణ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే మూసాపేట్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్, ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్, కూకట్ పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## అన్నదాతలకు అన్ని విధాల సహకారం..

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**

**డివిజన్‌కు నూతన వ్యవసాయ పరికరాలు..**

**ఏడిప రమాదేవితో ఎమ్మెల్యే సమీక్ష..**



నియోజకవర్గ పరిధిలోని రైతులను అన్ని విధాల ఆదుకునేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఏడిప రమాదేవి, మండల వ్యవసాయ అధికారి నిశాంత్ కుమార్ తో ఆయన సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రైతుల కోసం నూతనంగా వచ్చిన యంత్రాల గురించి అడిగి తెలుసుకున్నారు. రైతులకు వ్యవసాయానికి సంబంధించి ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అన్ని చర్యలు తీసుకోవాలని కోరారు. వ్యవసాయాన్ని ఇలాంటి ఆటంకం లేకుండా ముందుకు నడిపేందుకు తన వంతుకు సహకారాన్ని అందిస్తానని సందర్భంగా ఆయన వెల్లడించారు. **పరికరాలు ఇవి..** డివిజన్ కు సంబంధించి నూతనంగా వచ్చిన పరికరాల వివరాలు ఏడీఏ రమాదేవి వివరించారు. బ్యాటరీ/పుట్/మ్యానువల్ స్ప్రేయర్ లు 875, పవర్/జ్ఞాపక స్ప్రేయర్ లు165, రోటవేటర్లు 50, కల్టివేటర్/డిస్క్ హారో/ఎంపీ ప్లాన్/కేజ్ వీల్స్/రోటో ప్లెడర్లు 90, సీడ్ కం ఫర్టిలైజర్స్ డ్రిల్ లు 10, బండ్ ఫార్మర్లు (నాన్ పిటిఓ) మూడు, బంటు ఫార్మర్లు రెండు, పవర్ విడర్ నాలుగు, బ్రష్ కట్టర్లు 14, పవర్ టిల్లర్లు ఏడు, మెతి సెల్లర్స్ 5, స్టా బేలర్ లు 18 మంజూరు అయినట్లు వెల్లడించారు. వీటిని రైతుల అవసరాలకు వినియోగించనున్నట్లు స్పష్టం చేశారు. ఈ సమీక్షలో రమాదేవితో పాటు నిశాంత్ కుమార్ తదితర సిబ్బంది పాల్గొన్నారు

## వడ్డేపల్లి ఎన్క్లేవ్ వద్ద ఆటో బుద్ధి పడిపోయిన గడ్డర్...

**● మరమ్మతులను వెంటనే చేపట్టాలని రోజా దేవి రంగారావు డిమాండ్...**



**తెలుగు వెలుగు ప్రతినిధి శేర్లింగంపల్లి:** శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్లో గల వడ్డేపల్లి ఎంక్లేవ్ పక్కన నాలా మీదుగా మాధవరం నగర్ కాలనీకి ఏర్పాటుచేసిన లింక్ రోడ్ పైన గడ్డర్ ను ఒక ఆటో డీ కొట్టడం వలన గడ్డర్ వంగిపోయి పడిపోయే ప్రమాద స్థితిలో ఉన్నందున అధికారులు ఏ ఈ నిఖిల్తో కలిసి కార్పొరేటర్ రోజా దేవి రంగారావుమంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రస్తుతం కురుస్తున్న వర్షాల దృశ్య గడ్డర్ ఏ క్షణానైనా పడిపోయే ప్రమాదం ఉన్నందువలన ముందస్తు చర్యలుగా అక్కడి రోడ్డు పైన రాకపోకలు ఆపేసి గడ్డర్ మరమత్తు పనులు వీలైనంత త్వరగా చేపట్టి వాహనదారుల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా చూడాలని అధికారులను కోరారు.


## సీఎన్జీ సబ్సిడీ ఆటోలను అందజేసిన పిఏసి చైర్మన్ అరికెపూడి గాంధీ...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన సిఎన్జి సబ్సిడీ ఆటోల స్కీం లో భాగంగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని షంషీగూడ, శ్రీనగర్ కాలనీలకు చెందిన లబ్ధిదారులకు మంజూరైన ఆటోలను పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ చేతుల మీదుగా ప్రారంభించి, లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సిఎన్జి సబ్సిడీ ఆటో ల స్కిమ్ కింద 7 మంది లబ్ధిదారులకు ఆటోలను అందించడం ఎంతో అభినందనీయమని, లబ్ధిదారులకు జీవనోపాధి లభిస్తుందని వారి జీవితాల్లో వెలుగు నింపినట్లు ఉంటుంది అని, ఆటో లు బాగా నడుపుకొని జీవితంలో పైకి రావాలని తెలియచేసారు. శంషాగూడ ప్రాంతానికి చెందినఆటో లబ్ధిదారులు ఎం రాజు, తిరుపతి, శంకర్ ,రాంబాబు, దేవేందర్, రాజు, శివుడు ఈ ఏడు మందికి ప్రభుత్వం తరఫున సిఎన్జి ఆటోలు మంజూరైనవనీ వీరికి 2 లక్షల 40 వేల రూపాయలు సబ్సిడీ కింద మాఫీ అయినట్లు తెలియచేసారూఈ కార్యక్రమంలో నాయకులు మారెళ్ళ శ్రీనివాసరావు, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, పురెందర్ రెడ్డి, మల్లయ్య, పవన్ గౌడ్, కాజా, శ్రీనగర్ కాలనీ అధ్యక్షుడు వీరన్న, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీని జిల్లాలో పటిష్టపరిచేందుకు తన వంతు కృషి...

**● బిజెపి రంగారెడ్డి జిల్లా అర్బన్ కార్యదర్శి దుర్గాప్రసాద్**



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి (అర్బన్) జిల్లా కార్యదర్శిగా నియమితులైన సీనియర్ నాయకులు కళ్యాణి దుర్గాప్రసాద్ నాయకులతో కలిసి మంగళవారం పార్టీ జిల్లా అధ్యక్షులు ఎన్.శ్రీనివాస్ రెడ్డిని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, జిల్లా స్థాయిలో కొత్తగా పదవులు పొందిన నాయకులు మరింత బాధ్యతగా పని చేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. అనంతరం దుర్గాప్రసాద్ మాట్లాడుతూ, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంస్థల సభ్యులందరినీ కలుపుకుని ముందుకుసాగుతూ జిల్లాలో బీజేపీని తిరుగులేని శక్తిలా బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బీజేపీని అధికారంలోకి తీసుకురావడమే తమ ప్రథమ కర్తవ్యంగా పని చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన పార్టీ నాయకులు చెన్నమనేని స్రవంతి, మణిభూషణ్ చారి, పలువురు జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీనియర్ నాయకులు మాజీ లతా కౌన్సిలర్ శ్రీశైలం గౌడ్ మనవరాలు పుట్టినరోజు వేడుకలు



సీనియర్ నాయకులు మాజీ లతా కౌన్సిలర్ శ్రీశైలం గౌడ్ మనవరాలు పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆలుగడ్డ ప్రవీణ్ యాదవ్ సీనియర్ జర్నలిస్టు ఖాజాపాషా కెపి, జర్నలిస్టు రఘు, పాపిరెడ్డి గూడెం మాజీ సర్పంచ్ శివయ్య ముదిరాజ్ బీసీ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మేకల వెంకటేష్ ముదిరాజ్ కాంటెస్టెడ్ ఎంపీటీసీ కొత్త సురేష్ మరియు వారి మిత్రబృందం తదితరులు పాల్గొన్నారు

## కూకట్పల్లిలో వర్షం వల్ల దెబ్బతిన్న ప్రాంతాలను సందర్శించి బాధితులను పరామర్శించిన బండి రమేష్ ...





**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లి ప్రాంతంలో గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు చాలా ప్రాంతాల్లో కొన్ని నివాసాలు దెబ్బతిన్నాయి. కూకట్పల్లి నియోజకవర్గ పరిధిలోని ఫతేనగర్ డివిజన్ ప్రభాకర్ రెడ్డి నగర్ లో చంద్రకళ అనే మహిళ ఇల్లు పాక్షికంగా ధ్వంసం అయింది. ఈ ఇంటిని టిపిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ మంగళవారం స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. బాధిత మహిళను వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఇంటి పునర్నిర్మాణం కోసం ఇందిరమ్మ ఇంటి పథకంలో ఆర్థిక సహాయం చేయనున్నట్టు రమేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, తూము వేణు, బాకీ ,తూము సంతోష్, మేకల రమేష్, గోవిందు, నాగరాజు, భాస్కర్, సోను, మేఘనాథ్, శ్రావణ్, వాసు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిఆర్ఎస్ పార్టీ కూకట్పల్లి నియోజకవర్గం కోఆర్డినేటర్ రెడ్డి సతీష్ అరోరా జన్మదిన వేడుకలు...





**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లి నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ కోఆర్డినేటర్ రెడ్డి సతీష్ ఆరోరా జన్మదిన సందర్భంగా ఆర్ ఆర్ చికెన్ సెంటర్ రోడ్ నెంబర్ 3 ఆఫీస్ దగ్గర కేక్ కటింగ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.అనంతరం కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆశీస్సులతో బాలాజీ నగర్ కార్పొరేటర్ శిరీష బాబురావు, పవన్ కుమార్ చేతుల మీదుగా శివానంద రీహబిలేషన్ సెంటర్ లోని రోగులందరికీ పండ్లు, బ్రెడ్స్, స్వీట్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో శివానంద రెహబులేషన్ హెడ్స్ అనంత రెడ్డి, డాక్టర్ యోబు,మాజీ కార్పొరేటర్ పగడాల బాబురావు, ప్రభాకర్ గౌడ్, వెంకటేష్ చౌదరి, సాయిబాబా చౌదరి, రాజేష్ రాయ్, రాజశేఖర్ రెడ్డి. సత్య ప్రకాష్., కంచనపల్లి నాగరాజు,చిక్కం వంశీ. మురళి ,శరత్ , శ్యామ్, శ్రీనివాసరాజు. లక్ష్మణ్.వలవల నాయుడు. . .దినేష్. మోజెస్.రావెల్. ప్రకాష్. సురేష్. రంగమోహన్. బాలాజీ. బొట్టు విష్ణు. నాని, లక్ష్మణ్, అనిల్, ప్రభాకర్, టిఫిన్స్ కృష్ణ, నాగేశ్వరరావు. పాపారాయుడు.సుభాష్ గౌడ్. వివేక్ నగర్ శ్రీనివాస్, జశ్వంత్. రవీందర్ రెడ్డి. బండి ప్రభు, రమణ. పృధ్వీరాజ్, శ్రీకాంత్, గోవింద్, ప్రతాప్, తిరుపతిరావు. ప్రసాదరావు. , శ్రీనివాసరాజు, శ్రీనివాస్ చౌదరి,సత్య ప్రకాష్, చిన్న ప్రకాష్, నాగేశ్వరావు, లక్ష్మణ్ ,పాతూరు గోపి, సాయి, రమేష్ చౌదరి, , దినేష్ ,ప్రభాకర్ , వెంకటరెడ్డి, నాని, దేవా, బాలకృష్ణ, శివానంద యూసఫ్,కన్నలత. లక్ష్మీ రాజ్యం,రమాదేవి. భారతి. హేమ. సావిత్రి , అనిత, ప్రేమలత,లలిత తదితరులు పాల్గొన్నారు.

## మైసమ్మా.. కాపాడమ్మా

**● షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**● ఘనంగా కేశంపేట చర్ల మైసమ్మ బోనాలు**

**● బోనాల వేడుకల్లో ఎమ్మెల్యే అదిరిపోయే స్టెప్పులు**



మైసమ్మ తల్లి మమ్మల్ని కాపాడు తల్లి అంటూ చర్ల మైసమ్మకు షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మొక్కుకున్నారు. కేశంపెట గ్రామంలో చర్ల మైసమ్మ తల్లి బోనాల సందర్భంగా ఆ తల్లిని దర్శించుకొని ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. మంగళవారం కేశంపేట మండల కేంద్రంలో జరిగిన బోనాల కార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తదితర పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. అమ్మవారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్న అనంతరం బోనాల వేడుకల సందర్భంగా డప్పు వైద్యాల మధ్య పోతురాజుల సందడితో ఎమ్మెల్యే భక్తుల కోరిక మేరకు నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ..అమ్మవారి ఆశీస్సులతో నియోజక వర్గంలోని ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకోవడం జరిగింది.అనంతరం పోతురాజులతో కలిసి చిందులు వేస్తూ నృత్యం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు గూడవిరేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగదీశ్వరప్ప మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబార్ అలీ ఖాన్ నేతలు చెంది తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, ఇబ్రహీం, శ్రీకాంత్ రెడ్డి, కృష్ణారెడ్డి ,అందే మోహన్ ముదిరాజ్, గిరి యాదవ్, అనసూయ నర్సింలు, పర్వతాలు, రూప్ల నాయక్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# అదనపు హంగులు.. కొంగొత్త రంగులు..



**● మారనున్న షాద్ నగర్ మినీ స్టేడియం రూపురేఖలు.. ● రూ.2.75 కోట్లు మంజూరు చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ● స్టేడియం పనులకు రేపు ఉదయం 9 గంటలకు శ్రీకారం..**

మూడు దశాబ్దాల కాలంలో శిలాఫలకం నుంచి మొదలుపెట్టి రూపాంతరం చెందేదాక ఎన్నో మలుపులు తిరిగిన షాద్ నగర్ మినీస్టేడియం మరో కొత్త మలుపు తిరగబోతుంది. అదనపు హక్కు హంగులు దిద్దుకొని క్రీడాకారులను మురిపించబోతోంది. షాద్ నగర్ పట్టణంలోని మినీ స్టేడియం తలరాత మార్చేందుకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ రూ. 2.75 కోట్లు మంజూరు చేశారు. బుధవారం మినీ స్టేడియం కు సంబంధించిన అదనపు హంగుల పనులకు శంకుస్థాపన చేయబోతున్నారు. దీనితో క్రీడాకారుల నుంచి హర్షం వ్యక్తమవుతోంది. **ఇదీ చరిత్ర..** షాద్ నగర్ మినీ స్టేడియం కు చెందిన చరిత్ర చాలా పెద్దది. మొదటిసారి 1992లో అప్పటి చిన్న నీటిపారుదల శాఖ మంత్రి డా. పి శంకర్రావు పాత కోర్టు పక్కన గల మైదానంలో మినీ స్టేడియం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అప్పటి క్రీడా శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కానీ చాలా ఏళ్లపాటు అది కలగానే మిగిలిపోయింది. 2010లో అప్పటి ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి మొదట సారి స్టేడియం పనులకు శ్రీకారం చుట్టారు. అది కొంత దూరం వచ్చాక ఆయన అధికారం కోల్పోవడం తో అక్కడికే పనులు ఆగిపోయాయి. తర్వాత అధికారంలోకి వచ్చిన టీఆర్ఎస్ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ ఈ స్టేడియం పనులను పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొచ్చారు. ఆ తరువాత పూర్తిస్థాయి సదుపాయాలు లేక ఇబ్బందులు ఎదురవుతున్న ఈ స్టేడియంలో చక్కగా అభివృద్ధి చేసి క్రీడాకారులకు అందించాలని ఉద్దేశంతో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తాజాగా ఈ స్టేడియం నిర్మాణానికి నిధులు మంజూరు చేశారు. ఈ నిధుల ద్వారా పూర్తిస్థాయిలో స్టేడియం ను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. **క్రీడలకు ప్రోత్సాహం అవసరం: ఎమ్మెల్యే** గ్రామీణ యువతను భవిష్యత్తు వైపు నడిపించే క్రీడలకు ప్రోత్సాహం ఎంతో అవసరం అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అభిప్రాయపడ్డారు. మినీ స్టేడియం నిర్మాణానికి తాజాగా నిధులు మంజూరు చేసిన ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు అత్యుత్తమ స్థాయిలో తమ ప్రతిభను కనబరచాలంటే వారికి కావలసిన సదుపాయాలు అందుబాటులో ఉండాలని అన్నారు. గత పాలకులు మినీ స్టేడియం అభివృద్ధి మీద పూర్తిస్థాయిలో దృష్టి సారించలేదన్నారు. స్టేడియం లో ఉన్న సమస్యలు క్రీడాకారులు తన దృష్టికి తేవడంతో స్పందించి అక్కడ సదుపాయాలు కల్పించేందుకు నిధులు మంజూరు చేసినట్లు వెల్లడించారు. వీలైన ంత వేగంగా పనులు పూర్తిచేసి స్టేడియం ను అన్ని విధాల సంసి ద్ధం చేసి క్రీడాకారులకు అందజేస్తామని ఎమ్మెల్యే వివరించారు. ఎమ్మెల్యే కృషిపై క్రీడాకారుల నుంచి హర్షం వ్యక్తం అవుతుంది..

# దరఖాస్తుల పరిశీలనలో వేగం పెంచాలి

**● షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్" ● షాద్ నగర్ ఆర్డీవో కార్యాలయంలో అధికారులతో సమీక్ష ● సమీక్షా సమావేశానికి హాజరైన అడిషనల్ కలెక్టర్ చంద్రారెడ్డి ● అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇవ్వాలని ఆదేశాలు ● రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి**



షాద్ నగర్ నియోజక వర్గ వ్యాప్తంగా రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల పరిష్కారంలో వేగం పెంచాలని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అధికారులను ఆదేశించారు. మంగళ వారం షాద్ నగర్ ఆర్డీవో కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశానికి రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రారెడ్డి, ఆర్డీవో ఎన్ఆర్ సరిత తదితర స్థానిక అధికారులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. వచ్చిన దరఖాస్తులను మరో 15 రోజుల్లో పూర్తిగా పరిష్కరించాలని ఏ ఒక్కటికూడా పెండింగ్ ఉండొద్దని ప్రభుత్వం నుంచి ఆదేశాలు ఉన్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యంగా రేషన్ కార్డుల విషయంలో అధికారులు మీనామేశాలు లెక్కించకుండా అవసరమైతే ఇతర పనులను పక్కనపెట్టి వెంటనే రేషన్ కార్డుల సర్వే ప్రక్రియతో పాటు అన్ని విషయాలను గ్రహించి వాటిని మూడు వారాల లోపల పూర్తి చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. నిర్లక్ష్యం చేస్తే చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఎమ్మెల్యే అన్నారు. దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హులైన వారికి వెంటనే కార్డులు అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా గత రెవెన్యూ సదస్సులకు సంబంధించి షాద్ నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా 3,105 దరఖాస్తులు వచ్చినట్లు సమీక్ష సమావేశాలు అధికారులు ఎమ్మెల్యే దృష్టి తెచ్చారు. ఇందులో 1,937 అప్రూవ్ అయ్యాయని మిగతా 1183 డిజెక్టేడ్ అయ్యాయని పేర్కొన్నారు. ఇప్పటికీ 548 దరఖాస్తులు పరిశీలించి పూర్తిచేసినట్టు అధికారులు ఎమ్మెల్యేకు వివరించారు. కొన్ని సాంకేతిక కారణాలవల్ల పూర్తయిన పనులు కూడా పెండింగ్లో ఉన్నట్లు భూభారతిలో కనిపిస్తున్నాయని ఈ సందర్భంగా అధికారులు ఎమ్మెల్యే తీసుకువచ్చారు. రంగారెడ్డి జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా జిల్లాకు సంబంధించిన పెండింగ్ దరఖాస్తులు ఏవి ఉండకూడదని ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ అధికారులకు ఆదేశించారు. మిగతా పనులు ఏవైనా ఉంటే వాటిని పక్కన పెట్టాలని ముందుగా రేషన్ కార్డుల దరఖాస్తుల ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా సంక్షేమ కార్యక్రమాలను ప్రజల కోసం చేపట్టిందని వాటిలో నిర్లక్ష్యం ఉండకూడదని అధికారులకు ఎమ్మెల్యే కరాకండిగా సూచించారు. అదేవిధంగా రెవెన్యూ పరిపాలన పరమైన విషయాలను ఈ సమీక్ష సమావేశంలో అధికారులతో ఎమ్మెల్యే శంకర్ చర్చించారు. పలు ప్రభుత్వ శాఖల అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించారు..

# సినీ పరిశ్రమ కార్మికుల న్యాయమైన కోర్కెలు పరిష్కరించకుండా కాలయాపన చేయడం సరైంది కాదు.

**● తమ్మారెడ్డి భరద్వాజ లాగా సినీ పరిశ్రమ పెద్దలందరూ కార్మికులకు అండగా నిలవాలి ● పినపాక ప్రభాకర్, రాష్ట్ర కన్వీనర్, కార్మిక సంక్షేమ సంఘం తెలంగాణ**



గత పదహారు రోజులుగా తెలుగు సినీ పరిశ్రమలో సాధారణ కార్మికుల నుంచి లైట్ బాయ్స్, డ్రైవర్లు, మేకప్ ఆర్టిస్టులు, టెక్నీషియన్లు, ఫైటర్స్, డ్యాన్సర్స్ వరకు సుమారు 15000 మంది కార్మికులు తమ వేతనాల పెంచాలని, పెంచిన వేతనాలను సకాలంలో చెల్లించాలని గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సమ్మె చేస్తున్నా నిర్మాతల మండలి, అటు ప్రభుత్వం కూడా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సరైంది కాదని, వెంటనే కార్మికుల న్యాయమైన కోర్కెలు నెరవేర్చాలని కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ పినపాక ప్రభాకర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సినిమా షూటింగ్‌లు, పోస్ట్-ప్రొడక్షన్ పనులన్నీ నిలిచిపోయాయి అని, దీనివల్ల కార్మికులు ఇబ్బంగులు ఎదుర్కొంటున్నారని, ఈ సమ్మె కేవలం ఒక తాత్కాలిక వివాదం మాత్రమే కాదనీ , తెలుగు చిత్ర పరిశ్రమలో దశాబ్దాలుగా పేరుకుపోయిన అసమానతలకు, కార్మికుల పట్ల ఉన్న నిర్లక్ష్యామే అన్నారు.తెలుగు సినీ పరిశ్రమలో సుమారు 24 క్రాఫ్టలలో 15,000 మందికి పైగా రిజిస్టరైన కార్మికులు పనిచేస్తున్నట్లు, వీరిలో సాధారణ కార్మికుల నుంచి లైట్ బాయ్స్, డ్రైవర్లు, మేకప్ ఆర్టిస్టులు, టెక్నీషియన్లు, ఫైటర్స్, డ్యాన్సర్స్ వరకు అనేక మంది ఉన్నారని,ఈ కార్మికులందరూ సినీ పరిశ్రమపై ఆధారపడి జీవిస్తూ, అనేక కష్ట నష్టాలు పడుతుంటే, స్టార్ హీరోల రెమ్యునరేషన్లు ఆకాశాన్ని అంటుతున్నాయి, అగ్ర హీరోలు సినిమాకు రూ 80 కోట్ల నుంచి రూ 150 కోట్లు తీసుకుంటున్నారని నివేదికలు చెబుతున్నాయి. హీరోయిన్లు కూడా ఒక్కో సినిమాకు రూ 5 కోట్ల నుంచి రూ 10 కోట్ల వరకు పారితోషికాలు అందుకుంటున్నారు. కానీ కాయా కష్టం చేసే కార్మికులకు మాత్రం వేతనాలు పెంచకపోవడం దారుణం అన్నారు. ఒక సినిమా బడ్జెట్‌లో ఎక్కువ భాగం హీరో, హీరోయిన్ల, దర్శకుల రెమ్యునరేషన్‌లకే కేటాయిస్తున్నప్పుడు, కార్మికుల వేతనాలను పెంచడానికి నిరాకరించడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. కార్మికులకు పని ప్రదేశంలో భద్రత. ప్రమాదాలు జరిగినప్పుడు సరైన పరిహారం, వైద్య సదుపాయాలు అందడం లేదు. కార్మికుల సంక్షేమం కోసం బీమా, ఆరోగ్య భద్రత వంటి కనీస సౌకర్యాలు కూడా లేక పోవడం విడ్డూరంగా ఉందన్నారు. సినీ పరిశ్రమలో పెద్దలు అందరూ తమ్మారెడ్డి భరద్వాజ లాగా కార్మికులకు అండగా ఉండాలి. కార్మికులు పదహారు రోజులుగా సమ్మె చేస్తున్నా ఇంకా నిర్మాతల మండలి సమస్య పరిష్కరించకుండా జటిలం చేయటం సరైంది కాదు. వెంటనే కార్మికుల న్యాయమైన కోర్కెలు నెరవేర్చాలని కోరారు..



# తిప్పలు పడొద్దు రైతన్న!

**నేను జూసుకుంటా..!! యూరియా దాచిపెట్టినా..**

**బ్లాక్‌లో అమ్ముకున్నా తప్పకుండా చర్యలు తీసుకుంటాం**

**గూడూరు, మహబూబాబాద్ ఆగష్టు 19:** రైతన్నలు యూరియా కోసం పడుతున్న తిప్పల ఇషయం తెలుసుకుని గూడూరులోని సోసయిటీ గిడ్డంగిని అప్పటికప్పుడు పోయి తనికీ జేసిన మహబూ బాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, అక్కడ..,ఎవ్వుడైనా దొంగ లెక్కలు జేసి... యూరియా అమ్ముకుంటే తప్పకుండా చర్యలు గట్టిగుంటాయ్!...సర్కారు చెప్పినట్టే..రైతన్నలకు పంచి పెట్టాలి...!! యూరియా దాచిపెడితే... దబిడి దిబిడే! అని ఖరాఖండిగా జెప్పిన జిల్లా ఎస్పీ. యూరియా అమ్మేటోళ్ల మీద పోలీసుల కన్ను వుండాలని, రైతన్నలు యిమాత్రం గాబరా పడకుండా, కొంచెం ఓపిక పట్టాలని జెప్పినా ఎస్పీ...బి

# మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ ఔదార్యం

**యాగశాల నిర్మాణానికి 2.50,000 విరాళం**



పెద్ద జానమ్మపేట శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో కొనసాగుతున్న మహా కుంభ సంప్రోక్షణ, పవిత్రోత్సవాల్లో భాగంగా మంగళవారం భక్తిశ్రద్ధలతో సుదర్శన హోమాన్ని నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు ఆధ్వర్యంలో హోమం నిత్య పూజలతో పాటు సుదర్శన హోమాన్ని నిర్వహించారు. నందిగామ మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ యాగశాల నిర్మాణానికి 2. 50,000 విరాళం ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఆయన వెంట నందిగామ మాజీ ఎంపిటిసి కొమ్ము కృష్ణ,కుమారస్వామి గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు జంగా నరసింహులు, రవీందర్ గౌడ్ పట్టణ ప్రముఖులు సాయి ఈశ్వర్ రెడ్డి, పలబట్ల బలరాజ్,కానుగు రాం భూపాల్,గుండాల సలయ్య తదితరులు పాల్గొన్నారు..

# షాద్ నగర్‌లో ఎరువుల దుకాణాల ఆకస్మిక తనిఖీ

**- పరిశీలించిన రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రారెడ్డి**





రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రారెడ్డి షాద్ నగర్ లోని పరిగి రోడ్డు ఈడెన్ ప్లాజా దగ్గర ఉన్న మన గ్రోమోర్ ఎరువుల గోదామును ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఇందులో భాగంగా యూరియా స్టాక్ ను మరియు ఈ పాస్ మెషీన్ ను పరిశీలించడం జరిగింది. రైతులకు అవసరం మేరకే యూరియాను అమ్మాలని అక్కడ ఉన్న స్టోర్ సిబ్బందిని ఆదేశించడం జరిగింది. అదేవిధంగా అక్కడ ఉన్న రైతులతో మాట్లాడుతూ యూరియా నిల్వల గురించి రైతులు అపోహ చెందాల్సిన అవసరం లేదని యూరియా సరిపడా అందుబాటు లో ఉందని రైతులకు అవగాహన కల్పించమని అధికారులకు చెప్పడం జరిగింది మరియు రైతులు నానో యూరియా వైపు మొగ్గు చూపాలని చెప్పడం జరిగింది. కార్యక్రమంలో షాద్ నగర్ సహాయ వ్యవసాయ సంచాలకులు రమాదేవి, మండల వ్యవసాయ అధికారి నిశాంత్ కుమార్, ఏవో టెక్నికల్ శోభారాణి, మన గ్రోమోర్ సిబ్బంది పాల్గొనడం జరిగింది..

# డాక్టరేట్ స్వీకరించిన సంధ్య రాణి




స్త్రీ, శిశు సంక్షేమ శాఖ, షాద్ నగర్ లో సూపర్ వైజర్ గా విధులు నిర్వహిస్తున్న సంధ్య రాణి ఉస్మానియా యూనివర్సిటీ 84వ స్నాతకోత్సవంలో ఇస్రో చైర్మన్ డా. వి. నారాయణన్, ఉస్మానియా యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్. కుమార్ మొలుగారం చేతుల మీదుగా సోషల్ వర్క్ డిపార్ట్మెంట్ లో పీహెచ్ డి పట్టాను అందుకున్నారు. డా. ధీరజ అసోసియేట్ ప్రొఫెసర్ (ఎన్ఐఆర్డీ) పర్యవేక్షణలో " స్వయం సహాయక సంఘాల ద్వారా గంగపుత్ర కమ్యూనిటీ లో మహిళా సాధికారత – నిజామాబాద్ జిల్లాలో ఒక అధ్యయనం" అనే అంశంపై చేసిన పరిశోధనకు ఉస్మానియా యూనివర్సిటీ అక్టోబర్ 2024లో డాక్టరేట్ ను ప్రకటించింది.

# ప్రభుత్వ ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు ఉచిత స్కూల్ బ్యాగ్స్, పలకలు, మరియు వాటర్ బాటిల్స్ పంపిణి

**పంపిణీ చేసిన జాతీయ మానవ హక్కుల మరియు క్రైమ్ కంట్రోల్ బ్యూరో బృందం**

**అందరూ ఇలాంటి మంచి కార్యక్రమాలు చేయాలి... జాతీయ మానవ హక్కుల మరియు క్రైమ్ కంట్రోల్ బోర్డు రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు లక్కాకుల అనిల్ కుమార్**



నందిగామ మండలం గుడి మామిడిపల్లి గ్రామపంచాయతీ లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు జాతీయ మానవ హక్కుల మరియు క్రైమ్ కంట్రోల్ బ్యూరో రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు లక్కాకుల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఉచిత స్కూల్ బ్యాగ్స్, పలకలు మరియు వాటర్ బాటిల్స్ జాతీయ మానవ హక్కుల మరియు క్రైమ్ కంట్రోల్ బ్యూరో బృందం పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రధాన ఉపాధ్యాయులు మనోహర్ రెడ్డి సార్ మరియు రమేష్ సార్ మరియు ఆనంద్ సార్ మరియు వైస్ ప్రెసిడెంట్ అదెట్ల శివ సాయి తరుణ్ ప్రోగ్రాం ఆర్గనైజర్ చిర్ర సందీప్ కుమార్ మరియు చిర్ర రామచందర్ చిర్ర శ్రావణ్ కుమార్ మరియు ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కొంప ముంచిన అయ్యవారి పల్లి వాగు

**అయ్యవారి పల్లి అంజన్ రెడ్డి ఇకలేడు**

**గుండెపోటుతో మృతి - నేడు అంత్యక్రియలు**

**సకాలంలో చికిత్స అందక పోవడంతో మృతి**

**భీమారం, కంసాన్ పల్లి ద్వారా షాద్ నగర్ వచ్చేవరకు ఆలస్యం**



అందరితో కలుపుగోలుగా ఉంటూ అందరివాడిగా గ్రామంలో పేరు తెచ్చుకుని తన ఆటపాటలతో నిత్యం మెప్పిస్తూన్న అంజన్ రెడ్డి ఇక లేడు అన్న సమాచారం ఆవేదనకు గురిచేస్తుంది. ఫరూక్ నగర్ మండలం అయ్యవారిపల్లి గ్రామానికి చెందిన రైతు అంజన్ రెడ్డి నిన్న గుండెపోటుతో మృత్యువాత పడ్డాడు. గుండెపోటుతో అంజన్ రెడ్డి మృతి చెందాడు. నిన్న గుండెపోటుతో విలవిలలాడిన అంజన్ రెడ్డిని మెరుగైన చికిత్స కోసం షాద్ నగర్ ఆసుపత్రికి తరలించే క్రమంలో అయ్యవారిపల్లి వాగు ప్రవహిస్తుండడంతో షాద్ నగర్ తీసుకెళ్లేందుకు ఆలస్యమైంది. గుండెపోటు వచ్చిన సమయంలో అతని ఆసుపత్రికి చేర్చేందుకు గ్రామస్తులు కుటుంబ సభ్యులు ప్రయత్నించారు. అయ్యవారిపల్లి వాగు ప్రవహిస్తుండడంతో అక్కడి నుండి వెళ్లేందుకు వీలు కాలేదు. దీంతో భీమారం, కంసాన్ పల్లి ద్వారా షాద్ నగర్ పట్టణానికి చికిత్స కోసం తీసుకువచ్చారు. కాలయాపన జరగడంతో అతనికి మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ పంపించాల్సి వచ్చింది. అప్పటికే ఆలస్యం కావడంతో గుండెపోటు అధికమై అస్వస్థతతో అంజన్ రెడ్డి మార్గమధ్యంలోని మృత్యువాత పడ్డాడు. సకాలంలో చికిత్స అంది ఉంటే అంజన్ రెడ్డి బ్రతికే వాడని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం గ్రామంలో సందడి చేసే అంజన్ రెడ్డి చిన్న పెద్ద అందరితో కలుపుగోలుగా ఉండేవాడని గ్రామస్తులు ఆయన మిత్రులు చెబుతున్నారు. అంజన్ రెడ్డి మరణంతో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. నిత్యం తన ఆటపాటలతో జనాలను నవ్వించేవాడు. సరదాగా స్టెప్పులు వేస్తూ అనేక పాటలపై గమ్మత్తుగా నృత్యాలు చేసే అంజన్ రెడ్డి ఇక లేడు అన్న వార్తను గ్రామస్తులు జీర్ణించుకోలేకపోతున్నారు. గ్రామ యువ నాయకుడు గోటిక గోపాల్ రెడ్డి మాట్లాడుతూ అంజన్ రెడ్డి మృతి ఎంతో బాధాకరమని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు. **మాయదారి వాగు ప్రాణం తీసింది**అంజన్ రెడ్డి మృతికి అయ్యవారిపల్లి వాగు కారణమైందని గ్రామస్తులు కన్నెర్ర జేస్తున్నారు. గత ప్రభుత్వం అయ్యవారిపల్లి వాగుపై వంతెన మంజూరు చేసి పనులు ఆలస్యం చేయడం నిధులు సరిగ్గా సమకూర్చకపోవడంతో సమస్య జడులమైందని వర్షాలు పడ్డప్పుడల్లా వాగు ప్రవహిస్తున్నప్పుడు భీమారం కంసాన్పల్లి గ్రామాల మీదుగా నియోజకవర్గ కేంద్రానికి చేరుకోవాల్సి ఉంటుందని గ్రామస్తుడు యువ నాయకుడు భరత్ సింహారెడ్డి పేర్కొన్నారు. గత ప్రభుత్వం చేసిన నిర్లక్ష్యానికి ఇలా నిండు ప్రాణాలు బలవుతున్నాయని భరత్ సింహారెడ్డి ఆరోపించారు. గతంలోనే వంతెన మంజూరు చేసి దానికి సరిపడా నిధులు ఇచ్చి వంతెన పనులు నిరంతరంగా కొనసాగించి ఉంటే ఈరోజు ప్రజల ప్రాణాలకు ఈ గతి పట్టేది కాదని భరత్ సింహారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం చేసిన నిర్లక్ష్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ ప్రభుత్వ పెద్దలు తమ గ్రామానికి వంతెన పనులు తొందరగా పూర్తయ్యేలా చూసి ప్రజలను ఆదుకోవాలని భరత్ సింహారెడ్డి విజ్ఞప్తి చేస్తున్నారు..

# దేనికైనా "తగ్గేదెలే"..!

**● పరిష్కారం దొరికే దాకా ఒగ్గేదెలే..**

**● షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"**

**● ఈ వర్షం సాక్షిగా.. నేనున్నానని ప్రజలకు భరోసా..** **● 2వ వార్డులో ఎమ్మెల్యే శంకర్ "బస్తీ పర్యటన"**

**● డ్రైనేజీ, రోడ్లు, విద్యుత్ సమస్యల గుర్తింపు** **● వర్షాన్ని లెక్కచేయకుండా వార్డులో ఎమ్మెల్యే పర్యటన**












షాద్ నగర్ పట్టణ అభివృద్ధి విషయంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ "తగ్గేదేలే" అంటున్నారు.. సమస్యలు పరిష్కారం కానంతవరకు వాటిని "ఒగ్గేదేలే" అంటూ ముందుకు దూసుకెళ్తున్నారు. మంగళవారం షాద్ నగర్ పట్టణంలోని రెండవ వార్డులో స్థానిక ఎమ్మెల్యే విల్లపల్లి శంకర్ మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డి తదితర చెరువులతో కలిసి బస్తీ బాట పట్టారు. ఓవైపు కుండపోతగా వర్షం కురుస్తున్నా తగ్గేదేలే అంటూ సమస్యలను తెలుసుకున్నారు. రెండో వార్డులో పలు కాలనీలలో పర్యటించిన ఎమ్మెల్యే నిండు వర్షంలో ఎంతో ఓపికగా ప్రజల నుండి సమస్యలను విన్నారు. ఇంటింటికి వెళ్లి కాలనీలలో పేరుకుపోయిన సమస్యలు మౌలిక సదుపాయాల విషయంలో ప్రజలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజీ, అంతర్గత రహదారులు, విద్యుత్ స్తంభాల సమస్యలను ప్రజలు ఎక్కువగా ఎమ్మెల్యే ముందు ఏకరవు పెట్టారు. సమస్యలను సావధానంగా విన్న ఎమ్మెల్యే శంకర్ ప్రజల సంధించిన ప్రశ్నలకు సమాధానంగా చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు. **మౌలిక వసతులను కల్పిస్తా..**రెండో వార్డులో పర్యటించి ప్రజల నుండి వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. పట్టణ అభివృద్ధి తన ధ్యేయమని తెలిపారు. మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నామని ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని పేర్కొన్నారు. పనుల్లో జాప్యం లేకుండా త్వరగా పూర్తిచేసి ప్రజల సమస్యలను పరిష్కరిస్తానని భరోసా ఇచ్చారు. కాలనీలలో అనుసంధానమైన అంతర్గత రహదారులు మెరుగైన రవాణా సౌకర్యం వాతావరణం కల్పించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అన్నివేళలా ప్రజలకు తను అందుబాటులో ఉంటానని అదేవిధంగా తమ పార్టీ శ్రేణులు కూడా ప్రజలకు అందుబాటులో ఉంటారని సూచించారు. ప్రజా సమస్యలు తదితర అంశాలపై స్థానిక మున్సిపల్ కమిషనర్ సునీతారెడ్డి తో నివేదించి వాటికి పరిష్కారం మార్గాలు వెంటనే కనుగొనాలని అక్కడే ఆదేశించారు. **ఈ వర్షం సాక్షిగా..**మంగళవారం ఉదయం కురుస్తున్న కొండపూత వర్షాన్నీ లెక్కచేయకుండా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ రెండో వార్డులో పర్యటించడం పట్ల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఏ ఎమ్మెల్యే ఇలా కుండపోత వర్షంలో సమస్యలను ప్రజల నుండి అడిగి తెలుసుకున్న పాపాన పోలేదని పలువురు ప్రజలు పేర్కొన్నారు. ఇంత వానలో కూడా తమ కాలనీలకు వచ్చి ఇండ్ల వద్దకు చేరుకుని అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు సమీక్షించడం అదేవిధంగా రోడ్ల సమస్యను అడగడం పట్ల స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఒక సాదాసీదాగా సామాన్య వ్యక్తిగా వీర్లపల్లి శంకర్ వార్డులో పర్యటించడం అది కూడా వర్షం పడుతున్న లెక్కచేయకుండా వార్డులో తిరగడం ఎంతో సంతోషమని అన్నారు. ప్రజా సమస్యలపై మొక్కవోని దీక్షతో ముందుకు సాగుతున్న ఎమ్మెల్యేకు తమ వంతు సహకారం అందిస్తామని కాలనీ ప్రజలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సునీత, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబార్ అలీ ఖాన్, పట్టణ అధ్యక్షుడు కుంకల్ల చెన్నయ్య మాజీ కౌన్సిలర్లు రాజేందర్ రెడ్డి శ్రీనివాస్ నేతలు చెంది తిరుపతిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, బచ్చలి నరేష్, అందే మోహన్ ముదిరాజ్, బచ్చలి రమేష్, ఖదీర్, రమేష్ గౌడ్, మాధవలు యాదవ్,శ్రీను నాయక్, మురళీ మోహన్ మసూద్ ఖాన్ రవితేజ,శంకర్, శంకర్,భగవాన్ దాస్, మంగ అశోక్, మంగ మధు, తిరుపతి గౌడ్,ముబారక్ అలీ ఖాన్, యాదగిరి, మహబూబ్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

# ఇన్స్పైర్, ఇగ్నైట్ కార్యక్రమం విద్యార్థుల భవిష్యత్‌కు పూలదారి

**● ఎమ్మెల్యే జారె ఆదినారాయణ**







**తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట:** అశ్వారావుపేట నియోజకవర్గంలో చేపట్టిన ఇన్స్పైర్, ఇగ్నైట్ కార్యక్రమం విద్యార్థుల భవిష్యత్‌కు పూలదారి లాంటిదని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. మంగళవారం నియోజకవర్గంలోని దమ్మపేట మండలంలోని అంకంపాలెం గిరిజన బాలికల జూనియర్, డిగ్రీ ఆశ్రమ కళాశాలల విద్యార్థినులకు, ఏహెచ్ఎస్ బాలికల ఆశ్రమ పాఠశాల అంకంపాలెం, చీపురుగూడెం బాలుర ఆశ్రమ పాఠశాలల్లో ఎమ్మెల్యే జారె ప్రత్యేక చొరవతో హైదరాబాద్ నుండి ప్రత్యేకంగా వచ్చిన మోటివేషన్ స్పీకర్లు విద్యార్థులకు విలువైన మార్గదర్శకాలను అందించారు. చదువులలో ఉత్తమ ఫలితాలు రాబట్టటానికి తీసుకోవలసిన జాగ్రత్తలు సమయాన్ని సద్వినియోగం చేసుకోవటం జీవితలక్ష్యసాధనలో పట్టుదల, జీవితంలో ఆత్మవిశ్వాసం ప్రాధాన్యతల గురించి చక్కగా వివరించారు. విద్యార్థులు పెద్ద కలలు కనాలి వాటిని సాధించేందుకు కష్టపడి ముందుకు సాగాలని స్పష్టమైన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏటిడబ్ల్యూఓ చంద్రమోహన్ పాల్గొని విద్యార్థులను ప్రోత్సహిస్తూ ఇలాంటి స్ఫూర్తిదాయక కార్యక్రమాలు గ్రామీణ ప్రాంత విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తాయని పేర్కొన్నారు. ఐటీడీఏ పరిధిలో విద్యార్థుల కోసం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పెద్ద పెద్ద కలలు కనండి వాటిని సాధించేందుకు నిరంతరం కష్టపడాలని సూచించారు. పట్టుదలతో చదివితే గ్రామీణ ప్రాంతం నుండి కూడా ఉన్నత స్థానాలు చేరుకోవచ్చుని భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉందనే చక్కని సందేశం అందించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కాకా రమేష్, ఎస్ఐ సాయికిషోర్ రెడ్డి ఆయా పాఠశాలల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కన్ను తెరిచిన విద్యుత్ శాఖ..!

**● ఒకే రోజు 40 వేల ఇంటర్నెట్ కనెక్షన్లు కట్టే..**

**తెలంగాణ తెలుగు తెలుగు ప్రత్యేక ప్రతినిధి హైదరాబాద్:** ఒకటే రోజు 40 వేల ఎయిర్ టెల్, 20 వేల జియో ఇంటర్నెట్ కనెక్షన్లు కట్ చేశారురామంతపూర్ విద్యుత్ శాఖ ఘటనకు ఇంటర్నెట్ కేబుల్ వైర్ లు కారణమంటూ కేబుల్ వైర్లను తొలగిస్తున్న విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్తు స్తంభాలకు కుప్పలు కుప్పలుగా ఇంటర్నెట్ వైర్లను వేలాడదీవిస్తున్నారని దానివల్ల సిబ్బంది విద్యుత్ సువర్ణ పడి ప్రమాదాలు జరుగుతున్నాయని విద్యుత్తు శాఖ అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ ప్రాంతంలో చూసిన ఏ గల్లీలో చూసిన వైర్లు వేలాడదీసి ఉన్నాయని దానివల్ల విద్యుత్ షార్ట్ సర్క్యు వస్తున్నాయని తెలిపారు రాత్రి వేళల్లో విద్యు త్తు పోయినప్పుడు సిబ్బంది సమస్యను పరిష్కరించడంలో ఇబ్బందులు పడుతున్నారని అధికారులు తెలియపరిచారు కేబులు వైర్లు స్తంభాలపై వేలాడదీయవద్దని కట్టవద్దని జియో ఎయిర్టెల్ వివిధ సంస్థలకు తెలిపిన పట్టించుకోవడంలేదని అభిప్రాయపడ్డారు కేబుల్ వైర్లను తొలిగించడంతో హైదరాబాద్లో ఇంటర్నెట్ సేవలకు తీవ్ర అంతరాయం TGSPDCL విచక్షణారహితంగా ఇంటర్నెట్ కేబుల్ ఫైర్ లను కట్ చేస్తుంది అంటున్న ఇంటర్నెట్ ఆపరేటర్లు వేలాది మంది ఇంటర్నెట్ వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారు అంటున్న ఎయిర్ టెల్, జియో ఫైబర్ రెండు గంటల్లో 40 వేల కంప్లైంట్లు వచ్చాయి అంటున్న ఎయిర్ టెల్, మాకు 20 వేల కంప్లైంట్లు వచ్చాయి అంటున్న జియో ఫైబర్ ఇంటర్నెట్ ఇప్పుడు ప్రతి ఒక్కరికి ప్రాథమిక అవసరం విద్యుత్ శాఖ ఇంటర్నెట్ కేబుల్ లైన్ లను కట్ చేస్తే హైదరాబాద్ నగరానికి తీవ్ర నష్టం జరుగుతుంది - లెఫ్టినెంట్ జనరల్ డాక్టర్ ఎస్పీ కొచ్చర్ డైరెక్టర్ జనరల్ COAI (సెల్యులార్ ఆపరేటర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా)

# జాతీయ పతాకంతో ఆకాశంలో విహరించిన పక్షి

**కరీంనగర్లో అద్భుతం..**



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్:** కరీంనగర్లో వింత చోటుచేసుకుంది. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా అమర్చిన జాతీయ జెండాను పట్టుకుని ఓ పక్షి ఆకాశంలో విహరించడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది.ఇప్పుడు ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్గా మారి చక్కర్లు కొడుతోంది.కరీంనగర్లోని మానేరు డ్యాం గేట్ల పైనుండి పక్షి విహరించింది... పక్షికి సైతాన్ దేశభక్తి ఎలా ఉందో జాతీయ జెండానే రుజువు చేస్తుందని నేటిజెన్లు అంటున్నారు భారతదేశం లో ఎంతోమంది నివసిస్తున్నప్పటికీ జాతీయ జెండా పైన గౌరవం లేకుండా ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు పక్షిని చూసి మనుషులు బుద్ధి తెచ్చుకోవాలని ఆరోపిస్తున్నారు దేశభక్తి ఎలా ఉందో పక్షిని చూసినా నేర్చుకోవాలని అభిప్రాయపడుతున్నారు

# గరగ ఎత్తుకుని పైడితల్లి జాతర ప్రారంభించిన ఎమ్మెల్యే





**తెలుగు-వెలుగు,తూ. గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** అనపర్తి మండలం రామవరం శ్రీ పైడితల్లి అమ్మ వారి జాతర మహోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి" గరగ" ఎత్తుకొని జాతర మహోత్సవాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే స్వగ్రామం రామవరం లో ఎంతో ప్రసిద్ధిగాంచిన, కోరిన కోరికలు తీర్చే చల్లని తల్లి "పైడితల్లి"జాతర మహోత్సవం ఎమ్మెల్యే నల్లమిల్లి ప్రారంభించగా పెద్ద ఎత్తున భక్తులు జాతర మహోత్సవాన్ని తిలకించి పైడితల్లి కటాక్షం పొందారు . ఈ కార్యక్రమంలో కుతుకులూరు సొసైటీ చైర్మన్ నల్లమిల్లి సుబ్బారెడ్డి, సర్పంచ్ గిరడా గంగాభవాని,తేనెల శ్రీను, కర్రి చిన్నారెడ్డి, నల్లమిల్లి గోపాలకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం ఇలాగాలోనే మరీ ఇంత ఘోరమా!

## అంబులెన్స్ లేక చనిపోయిన వ్యక్తిని తోపుడు బండిలో తరలించిన పోలీసులు




**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి కొడంగల్:** సీఎం రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వయసున్న నియోజకవర్గంలోనే అంబులెన్స్ లేకపోవడం ఆశ్చర్య కరమని స్థానికులు ఆకారం వ్యక్తం చేస్తున్నారు. కొడంగల్ – నారాయణపేట జిల్లా కోస్గి పట్టణంలో మొగులయ్య (28) అనే వ్యక్తి ద్విచక్రవాహనంపై బస్టాండ్ వైపు వెళ్తుండగా టిప్పర్ ఢీకొట్టడంతో అక్కడికక్క డే మృతి చెందారు అంబులెన్స్ లేకపోవడం ఎంత విడ్డూరంగా ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు తన సొంత నియోజకవర్గంలోనే ఈ టువంటి ఘటన చోటు చేసుకోవడం విస్మయం వ్యక్తం అవుతుంది. జడ్పిటిసిగా ఎమ్మెల్యేగా పిసిసిగా ఎంపీగా రాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేస్తున్న రేవంత్ రెడ్డి అంబిలేసు కూడా పెట్టుకోని దుస్థాయి స్థితిలో ఉన్నారా అంటూ ప్రతిపక్షాలు మండిపడుతున్నాయి మాటలకు తప్ప చేతల్లో ఎక్కడ కూడా పనిలేదని ఉదాహరణగా ఆయన నియోజకవర్గంలోనే ఇలా చనిపోవడం దారుణమని స్థానిక ప్రజలు అభిప్రాయపడుతున్నారుమాటల్లో మరో కేసీఆర్ గా మారిపోయారని దుయ్యబడుతున్నారు. మాటల్లో గనులు చేతల్లో గుండు సున్న అంటూ స్థానిక ప్రతిపక్ష నేతలు మండిపడుతున్నారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు అంబులెన్స్ లేకపోవడంతో మొగులయ్య మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అర కిలోమీటరు దూరంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి తోపుడు బండిపై మృతదేహాన్ని తరలించారుసంతలో నిమ్మకాయలు విక్రయించేందుకు వచ్చిన ఓ చిరువ్యాపారికి చెందిన తోపుడు బండిని అతని అనుమతి లేకుండానే తీసుకొని పోలీసులు మృతదేహాన్ని తరలించడం చూసి అక్కడున్న జనం అవాక్కయ్యారు....

# తప్పు మాది కాదు ఆహ్వానించినా సర్పంచ్ రాలేదు: ఎమ్మెల్యే నల్లమిల్లి



**తెలుగు-వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** ఆగస్టు 15 వ తేదీన పొలమూరు సర్పంచ్ గురించి అధికారులను అడగడం, మూడుసార్లు సర్పంచ్ ను రమ్మని పిలిచినా,ఎమ్మెల్యే వస్తున్నారని తెలిపిన హాజరు కాలేదని అధికారులు చెప్పడంతో నేను జండా ఆవిష్కరణ చేయడం జరిగిందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తెలిపారు. మంగళవారం అనపర్తి ఎమ్మెల్యే కార్యాలయంలో నల్లమిల్లి రామకృష్ణారెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రామవరం లో అధికారులు జాతీయ జెండా ఆవిష్కరించమని కోరినప్పటికీ బీసీ మహిళ సర్పంచ్ గంగాభవానిని ఆవిష్కరించమని కోరడం ఆ విధంగా చేయడం జరిగిందని అన్నారు. సాక్షాత్తు మీ నాయకుడే రాష్ట్రంలో ఎక్కడ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గోలేదని జాతీయ జెండా ఆవిష్కరించకుండా భారత జాతిని జగన్మోహన్ రెడ్డి అవమాన పర్చారని అటువంటప్పుడు ప్రోటోకాల్ ప్రోటోకాల్ అంటూ గావు కేకలు పెట్టడం హాస్యాస్పదంగా ఉందని మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి ని ఉద్దేశించి ఎమ్మెల్యే నల్లమిల్లి విమర్శించారు. మీ హయాంలో తెలుగుదేశం పార్టీకి చెందిన సర్పంచులను మీరు ఏ విధంగా అవమానపరిచారో మరిచిపోయారా అంటూ ఎమ్మెల్యే ప్రశ్నించారు. ఒక బీసీ సర్పంచ్ ను స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలో పాల్గొనకుండా ఒత్తిడి చేసి ఆమె హక్కులను హరించడం మీకు సమంజసంగా ఉందా అని ఎమ్మెల్యే ప్రశ్నించారు. సమావేశంలో ఇంకా పని విషయాలు ఎమ్మెల్యే ప్రస్తావించి పలు విమర్శలు, ఆరోపణలు చేశారు. ఈ సమావేశంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి (దత్తుడు శ్రీను), మండల బిజెపి అధ్యక్షులు బుల్లి రెడ్డి, భాస్కర్ రెడ్డి (బాసి), మామిడిశెట్టి శ్రీను, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# ఆధారాలతో వీడియో విడుదలతో తంతు బహిర్గతం: మాజీ ఎమ్మెల్యే "సత్తి"




**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):**స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ప్రతి చోట ఫోటోలు, వీడియోలు విడుదల చేసిన రామకృష్ణారెడ్డి పొలమూరు కార్యక్రమం మాత్రం దాచిపెట్టడం ప్రశ్నార్ధకమని మాజీ ఎమ్మెల్యే, అనపర్తి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి కోఆర్డినేటర్ డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి విమర్శించారు. మంగళవారం వైసీపీ కార్యాలయంలో సత్తి మాట్లాడుతూ మేము సోషల్ మీడియాలో ఆధారాలతో సహా వీడియో విడుదల చేయటంతో ఈ తంతు బయటపడిందని తెలిపారు. ఇదే అంశాన్ని డైవర్ట్ చేయడానికి బీసీ సామాజిక వర్గానికి చెందిన వారిని ముందుకు తోసినప్పటికీ ఆ వర్గ ప్రజలు ఎమ్మెల్యే తీరుపై గుర్రుగా ఉన్నారని చెప్పారు. రామవరం ప్రభుత్వ ఆసుపత్రికి నిర్మాణానికి మీ హయాంలో ఖర్చయిన కోట్ల రూపాయలు అవినీతిలో మాయమైపోయాయని ఆసుపత్రి బీటలు వారిందని మాజీ ఎమ్మెల్యే ఆరోపించారు. రామవరంలో సుమారు 13 ఎకరాల ఆలయ భూములపై ఇళ్ల పట్టాలు జారీ చేసి మీ తల్లిదండ్రుల పేరు పెట్టావని అన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత రెండు కోట్ల రూపాయలతో రామవరంలో ఆధునిక పిహెచ్సి నిర్మించానని సత్తి సూర్యనారాయణ రెడ్డి వివరించారు. అదేవిధంగా ఎస్సీ, ఎస్టీ,బీసీ పేదల ఇల్లు కూల్చివేత లో ఎమ్మెల్యే కీలకపాత్ర వహించారని మాజీ ఎమ్మెల్యే ఆరోపించారు. ఇంకా ఎమ్మెల్యే పై మాజీ ఎమ్మెల్యే పలు ఆరోపణలు, విమర్శలు చేశారు.

# సాండ్ బజార్ ఏర్పాటుతో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధి దారులకెంతో ప్రయోజనం

**● ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు తక్కువ ధరలో సాండ్ బజార్ లో ఇసుక లభ్యం ● హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ఉనికిచర్ల పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం టీజీఎండిసి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సాండ్ బజార్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి**







**హన్మకొండ ఆగస్టు 19:** ఇందిరమ్మ ఇండ్ల లబ్ధి దారులకు ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం టీజీఎండిసి ఆధ్వర్యంలో సాండ్ బజార్‌ను ఏర్పాటు చేసిందని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మంగళవారం హనుమకొం డ జిల్లా ధర్మసాగర్ మండ లం ఉనికిచర్ల పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం టీజీఎండి సి ఆధ్వర్యంలో నూతనం గా ఏర్పాటు చేసిన సాండ్ బజార్ ను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, టిజిఎండిసి అధికారులతో కలిసి రిబ్బన్ కట్ చేసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధి దారులకు సాండ్ బజార్ లో నాణ్య మైన ఇసుకను అందుబా టులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు సాండ్ బజార్ లో అందు బాటులో ఉన్న నాణ్యమైన ఇసుకను సద్వినియోగం చేసుకోవా లని కోరారు. టీజీఎండిసి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సాండ్ బజార్ లో వినియోగదారులకు సరిపడే విధంగా ఇసుక నిల్వలను అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. ఇసుక కోసం వచ్చే లబ్ధిదారులకు సిబ్బంది ఉదయం 6 నుండి సాయంత్రం 6 గంటల వరకు అందుబాటులో ఉండాలన్నారు. సాండ్ బజార్ లో లభించే ఇసుకను తీసుకోవడానికి ఆన్లైన్లో బుక్ చేసుకోవాల్సి ఉంటుందని, ఆన్లైన్లో బుక్ చేసుకోవడం రాని వారికి సిబ్బందినే ఆన్లైన్లో ఇసుక బుకింగ్ చేసి అందించాల న్నారు. గ్రామాలలో ఇంది రమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగవంతంగా జరుగుతు న్నందున ఆయా గ్రామాలలో ఇసుక అవసరాలను గుర్తించి ఆయా గ్రామాల వద్దకే ఇసుకను తీసుకెళ్లడానికి ఉన్న మార్గాలను చూడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల ప్రయోజనాల దృష్ట్యా ఎంతో సహకారం అంది స్తుందని అన్నారు. స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గం లో 80% ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ అయిందని, ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే ఇది అత్యధికమని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు తక్కువ ధరలో లబ్ధిదారులకు ఇసుక అందించడమే లక్ష్యంగా సాండ్ బజార్ను ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ జిల్లాలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారు లకు తక్కువ రేట్ లో సాండ్ బజార్ లో ఇసుక లభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. నాణ్యమైన ఇసుకను అందించే సాండ్ బజార్ ఏర్పాటుతో పేద ప్రజలకు లబ్ధి చేకూరుతుందన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడు తూ ఉనికిచర్ల వద్ద రాష్ట్ర ప్రభుత్వం టీజీఎండిసి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సాండ్ బజార్లో నాణ్యమైన ఇసుక తక్కువ ధరలో అందుబాటులో ఉంటుందని, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవా లని సూచించారు. టీజీఎండిసి అధికారులు మాట్లాడుతూ టీజీఎండిసి పోర్టల్ ద్వారా, లేదా మీసేవ కేంద్రాల ద్వారా, ఆన్లైన్లో ఇసుకను బుకింగ్ చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టీజీఎండిసి నోడల్ అధికారి శ్రీనివాస్, పిడి హౌసింగ్ సిద్ధార్థ నాయక్, హనుమకొండ, కరీంనగర్, పెద్దపల్లి ప్రాజెక్ట్ అధికారులు విష్ణువర్ధన్, వినయ్, రాజు, స్థానిక తహసిల్దార్ సదానందం, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**





**హన్మకొండ ఆగస్టు 19:** సీజనల్ వ్యాధుల పట్ల వైద్యాధి కారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు.మంగళవారం హనుమ కొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్యసేవల నిమిత్తం ప్రతి రోజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఎంతమంది వస్తుంటారని కలెక్టర్ అడిగి తెలుసుకుని ఇన్ పేషెంట్ ఔట్ పేషెంట్ కు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో జ్వరాల కేసుల నమోదు, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నారు, ఏయే వ్యాధులకు సంబంధించిన రిపోర్టులను ఏ విధంగా తెప్పించుకుంటున్నారనే వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సంబంధించి కావాల్సిన మందుల ఇండెంట్ ను సంబంధిత పోర్టల్ లో ఏ విధంగా నమోదు చేస్తున్నారని కలెక్టర్ పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని మందుల నిల్వను పరిశీలించారు. అదేవిధంగా టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఇప్పటి వరకు ఎంతమందికి వైద్య పరీక్షలు నిర్వహించారని, హై రిస్క్ గ్రూపుల వారికి స్క్రీనింగ్ పరీక్షలు ఏ విధంగా నిర్వహి స్తున్నారని వైద్యాధికారిని కలెక్టర్ అడిగి తెలుసుకు న్నారు. టీవీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఇప్పటివరకు 820 మందికి స్క్రీనింగ్ పరీక్షలు చేశామని, ఇందులో 84 మందికి ఎక్రే పరీక్షలు నిర్వహించామని వైద్యాధికారి డాక్టర్ అరుణ దేవి కలెక్టర్కు తెలియజేశా రు. కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ హై రిస్క్ గ్రూపుల వారికి స్క్రీనింగ్ పరీక్షలు ఎక్కువగా నిర్వ హించాలని సూచించారు. ప్రణాళిక మేరకు ఎక్కువ సంఖ్యలో స్క్రీనింగ్ పరీక్షలు చేయాలన్నారు. గ్రామాలలో జ్వర సర్వే ను నిర్వహిం చాలన్నారు. సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ప్రజలకు అవగాహన ఇప్పించాలని కలెక్టర్ సూచించారు. ఆయుష్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జగదీశ్వర్ ప్రసాద్, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎరువుల కోసం రైతులకు ఇబ్బందులు రానీయవద్దు



**ధర్మసాగర్‌లోని పిఎసిఎస్ గోదాం, మన గ్రోమోర్ కేంద్రం వద్ద ఎరువులు, పురుగు మందులు, విత్తనాల విక్రయ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్**






**హన్మకొండ ఆగస్టు 19:** వ్యవసాయ సాగులో కావాల్సిన విత్తనాలు, యూరియా సహా ఇతర ఎరువులు, పురుగు మందుల కోసం పిఎసిఎస్, గ్రోమోర్ కేంద్రాలకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు రానీయకుండా తగిన చర్యలు తీసుకోవాల ని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులు, నిర్వాహకుల ను ఆదేశించారు.మంగళవారం హనుమ కొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రం లోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఎరువులు పురుగు మందులు విత్తనాల గోదాం, మన గ్రోమోర్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గోదాం వద్ద యూరియా, ఇతర ఎరువులు, పురుగు మందులు, విత్తనాల విక్రయ ప్రక్రియను కలెక్టర్ దాదాపు నలభై నిమిషాల పాటు అక్కడే ఉండి పరిశీలించారు. పలు ఆధారాలతో యూరియా తోపాటు ఇతర ఎరువులు, పురుగు మందులు, విత్తనాల కోసం వచ్చిన రైతుల వివరాలను బయోమెట్రిక్ విధానంలో నమోదు చేస్తుండగా కలెక్టర్ పరిశీలించారు. పిఎసిఎస్, మన గ్రోమోర్ కేంద్రాలలో సరిపోను యూరియా సహా ఇతర ఎరువుల నిల్వలు ఉన్నాయా లేదా అని అధికారులు, నిర్వాహకుల ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బయోమెట్రిక్ విధానంలో రైతుల వివరాలను త్వరగా నమోదు చేసి రైతులకు కావలసిన యూరియా సహా ఎరువులు, విత్తనాలు, పురుగు మందులను అందించాల న్నారు. బయోమెట్రిక్ సిగ్నల్స్ లేవనే కారణంగా రైతులకు ఇబ్బందులు రానీయవద్దని, బయో మెట్రిక్ సిగ్నల్స్ బాగుండే విధంగా చూసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. యూరియా సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. యూరియా సరఫరా సక్రమంగా సాగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. యూరియా కొరత రానీయకుండా వ్యవసాయ అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ సందర్భంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద రైతులు కలెక్టర్ తో మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, తహసిల్దార్ సదానందం, మండల వ్యవసాయ అధికారి రాజేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



# నిర్విరామంగా కొనసాగుతున్న అన్నదానం




**కడప ఆగస్టు 19:-** అన్నదానం సమాదానం త్రి లోకేషు న విద్యతే" అనే సంకల్పం తో , మాజీ ఎమ్మెల్యే కందుల శివానందరెడ్డి జ్ఞాపకార్థం, అన్నం పరబ్రహ్మ స్వరూపం అనే భావనతో, కడప రిమ్స్ నందు ప్రతి,మంగళవారం మరియు శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నాం అని కందుల విద్యాసంస్థల అధినేత డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి తెలిపారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ 2020 లో తండ్రి మరణించారని, వారి జ్ఞాపకార్థం 2024 నవంబర్ నుంచి అన్నదాన సేవ కార్యక్రమం నిర్వహిస్తున్నాం అనీ తెలిపారు. కడప జిల్లా సుదూర ప్రాంతాల నుంచి వైద్యం కోసం, తమ వారి వైద్య సహాయార్థం మరియు తమకు తెలిసిన వారిని పలకరించడం కోసం వచ్చి తమ దగ్గర ఉన్న డబ్బు సరిపోక ఇబ్బంది పడే వారికి సమయానికి ఆహార అందించాలనే ఉద్దేశంతో వారి అవస్తని గమనించి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని తెలిపారు.ప్రతీ వారం సుమారుగా 1000 భోజన పొట్లాలు మరియు మనిషికి 2 వాటర్ ప్యాకెట్లు పంచు తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానే, రిమ్స్ లో మార్చురి వార్డ్ దగ్గర్లో గల మెంటల్ రీహాబిలిటేషన్ సెంటర్ నందు గల 70 మందికి అదనంగా భోజన పొట్లాలు పంచుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా తమ విద్యా సంస్థలో చదువుతున్నా వివిధ బ్రాంచ్ లో చదువుతున్న విద్యార్థులు, స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ప్రతీ వారం భోజన ప్యాకెట్ ప్యాకింగ్ మరియు వితరణ సమయానికి రిమ్స్ లో సహకరిస్తున్నారు అని తెలిపారు.

# వేంపల్లిలో అనాధ వృద్ధులకు ఫోటోగ్రాఫర్లు అన్నదానం

- వేంపల్లెలో ఘనంగా ఫోటోగ్రఫీ దినోత్సవం జరుపుకున్న ఫోటోగ్రాఫర్లు



**వేంపల్లె ఆగస్టు 19 :-** స్థానిక రాజీవ్ నగర్ కాలనీలోని అనాధం ఆశ్రమంలో వేంపల్లి ఫోటో, వీడియో గ్రాఫర్లు అన్నదానం చేశారు. మంగళవారం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా వేంపల్లి పట్టణంలో ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో ఫొటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగురె చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఫొటో గ్రఫీ అభివృద్ధికి ఆయన చేసిన సేవలను కొనియాడారు.ఒక క్షణాన్ని మధురమైన జ్ఞాపకంగా తీర్చగలిగేది ఫోటోగ్రఫీ అని, ఎన్నో భావాలను ఒక చిత్రంలో తెలిపే గొప్పతనం ఒక ఫోటోగ్రఫీకి మాత్రమే ఉందని అన్నారు. చిత్ర రూపాన్ని ఫోటోగ్రఫీగా మార్చి ఫోటోగ్రాఫర్లు సమాజంలో చైతన్యం తెస్తున్నారని అసోసియేషన్ సభ్యులు గుర్తు చేశారు.అనంతరం రాజీవ్ నగర్ కాలనీ లో ఉన్న అనాధ వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి స్వీట్స్ పండ్లు అందజేశారు. ఫొటో గ్రఫీ అసోసియేషన్ వీడయో గ్రాఫర్స్, ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల ఆత్మీయ కలయిక




**శేర్లింగంపల్లి ఆగస్టు 19: -** అల్విన్ క్రాస్ రోడ్స్ అతిధి బ్యాంకెట్ హాల్ లో శేరిలింగంపల్లి బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ నెల 24 ఆదివారం రోజున కేటీఆర్ అధ్యక్షతన జరగనున్న ఆత్మీయ సమావేశనికి సన్నాహకంగా ఈ సమావేశం నిర్వహించడం జరగనుంది. ఈ కార్యక్రమం లో భాగంగా ఆదివారం సమావేశం కోసం విస్తృతంగా చర్చించడం మరియు సూచనలు సలహాలు తెలుసుకోవడం జరిగింది. నియోజకవర్గం భవిష్యత్తు కార్యాచరణ మరియు పార్టీ అభివృద్ధి కి సంబంధించి చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమం లో కూకట్ పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ ,వివేకానంద నగర్ కార్పొరేటర్ రోజాదేవి , గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ మరియు శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు కొమిరిశెట్టి సాయిబాబా , బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాధవరం రంగారావు , పురుషోత్తం యాదవ్ ,వాళ్ళ హరీష్, మిద్దెల మల్లారెడ్డి, రవీందర్ యాదవ్,సతీష్ రావు, రవి యాదవ్, జమీర్, రోజా, కిరణ్ యాదవ్, బాబు మియా, భద్రయ్య, రాగం జంగయ్య యాదవ్, అంజమ్మ, దార్గుపల్లి నరేష్, శామ్లెట్ శ్రీనివాస్ మరియు శేరిలింగంపల్లి అన్ని డివిజన్ ల ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# వేంపల్లె వై.యస్.మదీనాపురంలో తాగునీటి బోరుకు మరమ్మతులు



**వేంపల్లె ఆగస్టు 19:-**వేంపల్లె పంచాయతీ పరిధిలోని మదీనాపురంలో ఉన్న తాగునీటి బోరుకు మరమ్మతులు చేపట్టారు. గత వారం రోజులుగా నుండి మదీనాపురంలో ఉన్న తాగునీటి బోరులో మోటార్ కాలి పోయి ఆ ప్రాంతంలో ఉన్న ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తినాయి. దీంతో వార్డు మెంబరు ఉమర్ కు ఆప్రాంత ప్రజలు తాగునీటి ఇబ్బందుల గురించి చెప్పడంతో ఆయన సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు దృష్టికి తీసుకెళ్లారు. అయన వెంటనే స్పందించి మోటార్ మెకానిక్ నీ పంపడం జరిగింది. మంగళ వారం వార్డు మెంబరు ఉమర్ దగ్గర ఉండి మోటార్ రిపేర్ చేయించడం జరిగింది.దీంతో మదీనాపురం ప్రజలు హర్షం వ్యక్తం చేయడంతో పాటు తాగునీటి ఇబ్బందులు తొలగించిన సర్పంచ్ రాచినేని శ్రీనివాసులుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

# ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లించాలి

- యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్



**వేంపల్లె ఆగస్టు 19 :-** పి ఆర్ సి ని అమలు చేయడంతో పాటు పెండింగ్ లో ఉన్న డిఎలు, ఆర్థిక బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు డిమాండ్ చేశారు.మంగళవారం సాయంత్రం వేంపల్లెలో జరిగిన మండల కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఉద్యోగుల ప్రభుత్వమని మేము అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావాల్సిన ఆర్థిక బకాయిలను, పీఆర్సీ ని వెంటనే అమలు చేస్తామని హామీ ఇచ్చారని చెప్పారు. ఎన్నికలకు ముందు కూటమి పార్టీ ప్రగల్భాలు పలికి ఇప్పటికి అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచినా ఉద్యోగ,ఉపాధ్యాయుల పట్ల పూర్తిగా నిర్లక్ష్య ధోరణితో ఉందని విమర్శించారు.కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన మెమో 57 ప్రకారం 2003 డీఎస్సీ వారిని పాత పెన్షన్ విధానంలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రభుత్వం ఉపాధ్యాయులను బోధనేతర పనులకు ఉపయోగించుకోబోమని ఒకవైపు చెబుతూనే మరొక వైపు రకరకాల యాప్ లతో, వివిధ రకాల శిక్షణలు, ఫార్మేటివ్ అసెస్మెంట్ పుస్తకాలను ఉపాధ్యాయులే పూర్తించాలని చెప్పడం శోచనీయం అన్నారు. ఇతరత్రా కార్యక్రమాలతో ఉపాధ్యాయులను మానసిక క్షోభకు కూటమి ప్రభుత్వం గురి చేస్తోందన్నారు. ఉపాధ్యాయు బదిలీలు ముగిసినప్పటికీ రిలీవర్ లేక ఎక్కడి వాళ్లు అక్కడే ఆగిపోవడంతో ఉపాధ్యాయుల్లో నిరాశ, ఆందోళన నెలకొందన్నారు. బదిలీ అయిన ఉపాధ్యాయులను రిలీవ్ చేయుటకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. డీఎస్సీ ఉపాధ్యాయుల నియామకం తర్వాత బదిలీ అయిన ఉపాధ్యాయులను రిలీవ్ చెయ్యాలను కుంటే డియస్సీ ఉపాధ్యాయుల సంఖ్యను పెంచితే తప్ప సాధ్యం కాదన్నారు. ఈ సమస్యలు పరిష్కరించుటకు చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో ఉద్యమ కార్యాచరణ చేసి పోరాటానికి దిగుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు సివి రమణ, చెరుకూరి శ్రీనివాసులు, సిపిఎస్ జిల్లా కన్వీనర్ చిట్టిబోయిన సుదర్శన్, జిల్లా ఆడిట్ కమిటీ మెంబర్ తుమ్మల వెంకట రమణ పాల్గొన్నారు .

# జిల్లాలో గంజాయి, మాదకద్రవ్యాల రవాణా వినియోగాన్ని పూర్తిగా అరికట్టాలి

- జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



**కర్నూలు అగస్ట్ 19:-** జిల్లాలో గంజాయి, మాదకద్రవ్యాల రవాణా,వినియోగాన్ని పూర్తిగా అరికట్టాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో నార్కోటిక్స్ కో ఆర్డినేషన్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.సంబంధిత శాఖలు అన్నీ ఈ అంశాన్ని సీరియస్ గా తీసుకుని పూర్తిస్థాయి నిర్మూలనకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.యూనివర్సిటీలు , కాలేజీలలో మత్తు పదార్థాల వినియోగంపై వర్క్ షాపులు, ర్యాలీలు తదితర అవగాహన కార్యక్రమాలను పూర్తిస్థాయిలో నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. కర్నూలు మెడికల్ కళాశాలలో కూడా విద్యార్థులకు అవగాహన కల్పించి మత్తు పదార్థాల వినియోగం జరుగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. డివిజన్ల వారీగా ఈ అంశంపై తీసుకుంటున్న చర్యల గురించి సబ్ కలెక్టర్ ఆదోని, పత్తికొండ, కర్నూలు ఆర్డీవోలను అడిగి తెలుసుకున్నారు. సబ్ కలెక్టర్ ఆదోని మౌర్య భరద్వాజ్ మాట్లాడుతూ.ఆదోని ఆర్ట్స్ కాలేజీలో అవగాహన కార్యక్రమాలు జరిపామని, కమిటీలు ఏర్పాటు చేసి విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్,ఆదోని ఆర్డీవో భరత్ నాయక్ లు మాట్లాడుతూ కమిటీలు ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తున్నామని, ఈ క్రాపింగ్ సమయంలో అంతర పంటలను పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. ఎక్సైజ్, రవాణా శాఖలు కూడా ఈ అంశంపై దృష్టి సారించి, తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.మత్తు పదార్థాలు సేవించేవారికి రిహాబిలిటేషన్ సెంటర్లో వైద్యం అందించి కౌన్సిలింగ్ నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని డిఎం అండ్ హెచ్ ఓ, సంబంధిత వైద్యాధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ.మత్తు పదార్థాల వినియోగం, సాగును పూర్తిగా నియంత్రించే విధంగా అన్ని శాఖల అధికారులు కృషి చేయాలన్నారు.కేసీ కెనాల్, బస్టాండ్ , రైల్వే స్టేషన్ లలో, రాత్రి సమయాల్లో పార్కులు, ఖాళీ ప్రదేశాలు, ఫ్లై ఓవర్ల లాంటి వాటిలో నిఘా ఉంచడం జరుగుతోందన్నారు. మత్తు పదార్థాలు సేవించే వారికి కౌన్సిలింగ్ నిర్వహించి, వారిని తిరిగి మత్తుపదార్థాల వైపు వెళ్ళకుండా చర్యలు తీసుకోవాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు. రైల్వే,లోకల్ పోలీస్, ఈగల్ టీమ్స్, ఎక్సైజ్ సిబ్బంది టాస్క్ ఫోర్స్ గా ఏర్పడి తనిఖీలు నిర్వహించాలని ఎస్పీ సూచించారు.ఈగల్ ఎస్పై సుజన్ కుమార్ కేసుల వివరాలను వివరించారు.అనంతరం మత్తు పదార్థాల నిర్మూలనకు సంబంధించిన వాల్ పోస్టర్లను జిల్లా కలెక్టర్, ఎస్పీ, అధికారులు ఆవిష్కరించారు. సమావేశంలో జిల్లా పరిషత్ సీఈవో నాసర రెడ్డి, కర్నూలు మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ, డిస్ట్రిక్ట్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ శాంతకుమారి, ఆర్టీసీ ఆర్ ఎం శ్రీనివాసులు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వరలక్ష్మి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ సుధీర్ బాబు, మెడికల్ కాలేజ్, వైద్య శాఖ అధికారులు, క్లస్టర్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డిగ్రీ కాలేజ్, జూనియర్ కాలేజ్ ల ప్రిన్సిపల్ లు తదితరులు పాల్గొన్నారు.

# చట్టసభలలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు ఇచ్చేవరకు బీసీ ఉద్యమం కొనసాగాలి

- జాతీయ సెమినార్‌లో 12 పార్లమెంట్ సభ్యుల డిమాండ్




**న్యూఢిల్లీ ఆగస్టు 19:-** చట్టసభలలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు ఇచ్చేవరకు బీసీ ఉద్యమాన్ని కొనసాగించాలని వివిధ పార్టీల 12 పార్లమెంట్ సభ్యులు బీసీలకు పిలుపునిచ్చారు. ఆంధ్ర భవన్ అంబేద్కర్ ఆడిటోరియంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బీసీల హక్కులపై జాతీయ సెమినార్ జరిగింది. వివిధ రాష్ట్రాల నుంచి మేధావులు, ఉద్యమకారులు, బీసీ నాయకులు హాజరయ్యారు. ఈ సమావేశంలో పార్లమెంట్ సభ్యులు ఆర్ కృష్ణయ్య, బీద మస్తాన్ రావు, సురేష్ రెడ్డి, రవిచంద్ర బస్తీ నాగరాజు, అంబికా లక్ష్మీనారాయణ, దూదిమల్ల ప్రసాద్ రావు, పాక సత్యనారాయణ, కేశినేని శివ నాథ్ చిన్ని శాసనమండలి సభ్యులు దాసాజు శ్రావణ్, మాజీ పార్లమెంట్ సభ్యులు బాల్క సుమన్, ప్రవీణ్ కుమార్ మరియు సభకు రాష్ట్ర అధ్యక్షులు పై నాగేశ్వరరావు, ఇంచార్జ్ నూకనమ్మ దక్షిణాది రాష్ట్రాల ఇంచార్జ్ షణ్ముగం, ఢిల్లీ అధికార ప్రతినిధి కర్రి వేణుమాధవ్, తెలంగాణ వర్కింగ్ ప్రెసిడెంట్ నీల వెంకటేష్, అంజి తదితరులు పాల్గొన్నారు. పార్లమెంట్ సభ్యులు ప్రసంగిస్తూ జనగణనలో కుల గణన చేపట్టాలని నిర్ణయించినందుకు మోడికి కృతజ్ఞతలు తెలిపారు.ఆర్ కృష్ణయ్య ప్రసంగిస్తూ బీసీలకు రాజ్యాంగ బద్ధమైన హక్కులు ఇతర డిమాండ్లు ప్రధాన మోడీ ద్వారానే సాధ్యమన్నారు. కుల గణన లెక్కలు వచ్చిన తర్వాత విద్యా ఉద్యోగా, ఆర్థిక, రాజకీయ రంగాలలో బీసీల వాటా బీసీలకు లభిస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ప్రపంచంలోనే భారతదేశం అగ్ర దేశం గా అడుగులు వేస్తున్న ఈ సందర్భంలో భవిష్యత్తులో బీసీలకు మంచి రోజులు వస్తాయన్నారు. సమావేశం ఈ క్రింది తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. **తీర్మానాలు :-** చరిత్రలో తొలిసారిగా జనగణలో కులగనన చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినందుకు ప్రధానమంత్రి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుచున్నాము పార్లమెంట్ లో బి.సి బిల్లు పెట్టి అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికలలో 50 శాతం రిజర్వేషన్లు పెట్టాలి.కేంద్రం లో బి.సి లకు ప్రతేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేసి 2 లక్షల కోట్లతో ప్రతేక అభివృద్ధి పథకం ప్రకటించాలి. బి.సి ల విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లను 25 శాతం నుంచి 50 శాతం పెంచాలి.బి.సి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలి. ఈ మేరకు రాజ్యాంగాన్ని సవరించాలి.

# యూరియా పంపిణీలో అక్రమాలకు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేయాలి: జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా




**కర్నూలు ఆగస్టు 19:-** యూరియా పంపిణీ లో అక్రమాలకు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో యూరియా ఎన్ఫోర్స్మెంట్ కమిటీ సమావేశాన్ని నిర్వహించి యూరియా పంపిణీ పై జిల్లా కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యూరియాను రైతులకు పంపిణీ చేయకుండా అక్రమంగా మళ్లిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రైవేట్ షాపుల్లో అధిక ధరలకు అమ్మినా,లింకేజీలు పెట్టినా కేసులు నమోదు చేయాలని కలెక్టర్ విజిలెన్స్ అధికారులను ఆదేశించారు. బార్డర్ చెక్ పోస్టుల్లో విజిలెన్స్, పోలీసు, రవాణా శాఖ అధికారులతో టీములను ఏర్పాటు చేసి తనిఖీలను నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. నానో యూరియా వాడేలా రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం వచ్చిన యూరియాను ఏ ఏ మండలాల్లో అవసరం ఉందో ఆ మండలాల్లోని రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలని, తదుపరి సహకార పరపతి సంఘాల్లో ఉంచాలని కలెక్టర్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని ఆదేశించారు.ముందుగానే టోకెన్ లు పంపిణీ చేసిన విషయం ప్రస్తావిస్తూ, వ్యవసాయ శాఖ అధికారులు యూరియా పంపిణీ లో పొరపాట్లు చేస్తే చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. యూరియా పంపిణీ సక్రమంగా జరిగేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు.సమావేశంలో జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య, అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా, అగ్రికల్చర్ జెడి వరలక్ష్మి, రాజు డిస్ట్రిక్ట్ మేనేజర్ మార్కెటింగ్, డిఎస్ఓ రాజా రఘువీర్, డిటిసి శాంత కుమారి, డిడి ఫిషరీస్ రంగనాథ్ బాబు, డిఎం సివిల్ సప్లైస్ వెంకట రాముడు , ఎక్సైజ్ సూపరింటెండెంట్ సుధీర్ బాబు, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ వెంకటేశ్వర్లు, రీజనల్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు పాల్గొన్నారు.


# వేంపల్లిలో దెబ్బతిన్న రోడ్లకు మరమ్మత్తులు చేసేందుకు స్పెషల్ గ్రాండ్ మంజూరుకు నివేదిక పంపండి

**● మండల సమావేశంలో సభ్యులు తీర్మానం**



**వేంపల్లె ఆగస్టు 19:-** వేంపల్లెలో దెబ్బతిన్న రోడ్ల కు మరమ్మతులు చేసేందుకు స్పెషల్ గ్రాంట్ కింద నిధులు మంజూరు కై జిల్లా కలెక్టర్ కు సభ్యుల తీర్మానం మేరకు నివేదిక పంపాలని అధికారులను జడ్పీటీసీ రవికుమార్ రెడ్డి కోరారు. మంగళవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి లక్ష్మి గాయత్రీ ఆధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ రవికుమార్ రెడ్డి మాట్లాడుతూ వేంపల్లెలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.ఆ గుంత లు పూడ్చేందుకు రోడ్డు భవనాల శాఖ తరపున స్పెషల్ గ్రాంట్ మంజూరుకు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొని వెళ్లాలన్నారు. రోడ్లలపై ఉన్న గుంతలను రోడ్డు భవనాల శాఖ అధికారులు పూడ్చక పోతే రోడ్లపై ఉన్న గుంతల వద్ద ఎంపిటిసిలు అందరూ నిరసన వ్యక్తం చేస్తామని ఎంపిటిసి కటిక చంద్రశేఖర్, భారతి, పద్మా రాజ్ కుమార్, రవణమ్మ, మోహతాబ్, మణి గోపాల్ రెడ్డిలు తెలిపారు. డ్రెయినేజీ వ్యవస్థ సరిగా లేక పోవడంతో ఎన్టీఆర్ సర్కిల్ నుంచి వర్షపు నీరు ఆయా ప్రాంతాల్లో ప్రవహించడం వలన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వాటిపై రోడ్డు భవనాల శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. రోడ్డుపై వర్షపు నీరు ప్రవహించకుండా ఉండేందుకు పాత డ్రెయినేజీ కాలువల్లోకి అనుసంధానం చేయాలని జడ్పీటీసీ రవికుమార్ రెడ్డి అధికారులను కోరారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి గుంతలు పూడ్చేందుకు కృషి చేస్తానని ఎఇ మనోహర్ రెడ్డి చెప్పారు. వ్యవసాయం శాఖ ద్వారా పనిముట్లును రైతులకు పంపిణీ చేసినట్లు అగ్రికల్చర్ ఎఓ శివశంకర్ రెడ్డి చెప్పారు. మండల వ్యాప్తంగా 540 మంది రైతులకు చెందిన పొలాల్లో భూసార పరీక్షలు చేసినట్లు చెప్పారు. ఒక్కోక గ్రామంలో 30 మంది రైతులకు చెందిన పోలాల్లో భూపరీక్షలు చేసినట్లు తెలిపారు. భూసార పరీక్షల అనుగుణంగా రైతులు పంటలకు ఎరువులను వాడాలని చెప్పారు. 1000 మంది రైతులకు కందులు, 100 మంది రైతులకు మినుము విత్తనాలు ఇచ్చినట్లు చెప్పారు. సబ్సిడీ తో జిప్సం కూడ రైతులకు అందజేయడం జరుగుతుందన్నారు. అవసరం ఉన్న రైతులు జిప్సంను సద్వినియోగం చేసుకోవాలని ఎఓ శివశంకర్ రెడ్డి కోరారు. అన్నదాత సుఖీభవకు మండల వ్యాప్తంగా 5095 మంది రైతులు అర్హత ఉన్నట్లు చెప్పారు. త్వరలో రైతుల ఖాతాల్లో అన్నదాత సుఖీభవ డబ్బులు ప్రభుత్వం వేయడం జరుగుతుందన్నారు.ఉ ద్యానవన పంటలు సాగు చేసే రైతులు ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీలను సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. వేంపల్లె టౌన్ పరిధిలో ఉన్న రైతులకు ఉచితంగా ఇచ్చే విత్తనాలు పంపిణీ చేయలేదని ఎంపిటిసి మణి గోపాల్ రెడ్డి సభ దృష్టికి తెచ్చారు. ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులకు ఇచ్చే సమయంలో ప్రజాప్రతినిధులకు కూడ సమాచారం ఇవ్వాలని ఎంపిటిసిలు కోరారు. ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు గ్రామాల్లో ఉన్న సమస్యలను ఆయా గ్రామాల్లో పని చేసే పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సచివాలయాల ఉద్యోగుల దృష్టికి తీసుకొని వస్తే మొదటి ప్రాధాన్యత ఇచ్చి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జడ్పీటీసీ రవికుమార్ రెడ్డి కోరారు. సర్పంచులు తెచ్చే సమస్యల పట్ల పంచాయతీ కార్యదర్శులు స్పందించాలన్నారు. పథకాలను కూడ మంజూరు చేయాలని చెప్పారు. ప్రభుత్వం అందించే పథకాలపై సర్పంచు. మండల వ్యాప్తంగా ఆయా ప్రభుత్వ పాఠశాలలో చదివే 4500 విద్యార్థులకు విద్యా మిత్రను అందించినట్లు ఎంఇఓ వెంకటరామిరెడ్డి చెప్పారు. వేంపల్లెలో పారిశుధ్యం చాలా ఆధ్వానంగా ఉండడంతో రోగాలు బారిన ప్రజలు పడుతున్నట్లు ఎంపిటిసిలు తెలిపారు. పాత బాలికల పాఠశాలలో నడుపుతున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద కళాశాల విశ్రాంతి సమయంలో పోకిరిలు ఎక్కువగా వస్తున్నారని దీంతో అ ప్రాంతంలో ఉన్న మహిళలు, బాలికలు ఇబ్బందులు పడుతున్నారని కాబట్టి పోలీసులు గస్తీ నిర్వహించాలని ఎంపిటిసి పద్మా జయ లక్ష్మి దేవి కోరారు. ప్రతి రోజూ పాత బాలికల హైస్కూల్ వద్ద పోలీసులతో గస్తిని ఏర్పాటు చేస్తామని ఎస్ఐ తిరుపాల్ నాయక్ హామీ ఇచ్చారు. పాపాఘ్ని నది నుండి వేంపల్లె గ్రామ ప్రజలకు నీటిని అందించాలని ఎంపిటిసిలు అధికారులను కోరారు. వేంపల్లె ప్రభుత్వ ఆసుపత్రిలో ఎక్స్ రే మిషన్ ను అందుబాటులోకి తీసుకొని రావాలని ఉప ఎంపిపి మెహతాబ్ కోరారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఎక్స్ రే మిషన్ ఉన్న రోగులకు అందుబాటులో లేక పోవడం శోచనీయం అన్నారు. వేంపల్లె ఆసుపత్రికి మందుల కొరత కూడ చాలా ఉందని వైద్యులు వైద్యనాథ్ తెలిపారు. మండల కోటా కింద మందులు ఇవ్వడం వలన ప్రభుత్వ ఆసుపత్రికి మందులు తక్కువగా వస్తున్నట్లు చెప్పారు. భవనాలు పూర్తి కాక పోవడం వలన సమస్యలు కూడ వైద్యులకు ఉన్నట్లు చెప్పారు. వైద్యుల కొరత కూడ ఉందని డాక్టర్ వైద్యనాథ్ తెలిపారు. వేంపల్లె ఆసుపత్రికి నాలుగు మండలాల నుంచి రోగులు వస్తుండడంతో ఒపి కూడ ఎక్కువగా ఉందని తెలిపారు. ఎక్స్ రే మిషన్ అందుబాటులోకి తీసుకొని రావాలంటే కొన్ని సమస్యలు ఉన్నట్లు చెప్పారు. డ్రెయినేజీ వ్యవస్థ సరిగా లేక పోవడం వలన ప్రజలు ఎక్కువగా రోగాల భారిన పడుతున్నట్లు తాళ్ళపల్లె వైద్యాధికారి డాక్టర్ నిహారిక తెలిపారు. ఫీల్డ్ కు వెళ్లిన సమయంలో ప్రజల నుండి ఎక్కువగా చెత్త సమస్యనే వస్తున్నట్లు ఆమె అధికారుల దృష్టికి తెచ్చారు. ప్రతి రోజూ చెత్తను తొలగించడం వలన రోగాలు అదుపులోకి తెచ్చేందుకు వీలు ఉంటుందని చెప్పారు. ప్రజలు కూడ ఆర్ ఎంపి వైద్యులను సంప్రదించకుండా ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి వైద్యం చేయించుకోవాలని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రిల్లో రోగులకు అన్ని సౌకర్యాలు ఉన్నట్లు చెప్పారు. అర్హులైన వారి వికలాంగుల ఫించన్లు తొలగించడం సరికాదని ఎంపిటిసిలు అధికారుల దృష్టికి తెచ్చారు. అర్హత కలిగిన వారి ఫించన్లు తొలగించకుండా చేయాలని కోరారు. వేంపల్లెలోని పాత హాల్ వీధిలో నివాసం ఉంటున్న అబ్దుల్ షుకుర్ అనే వ్యక్తి పుట్టుకతోనే గుడ్డి వాడని అలాంటి వ్యక్తికి 45 శాతం మే వికలాకత్వం ఉందని అధికారులు నోటిసులు ఇవ్వడం ఎంత వరకు సబబుని ఎంపిటిసిలు మణి గోపాల్ రెడ్డి, కటిక చంద్రశేఖర్, భారతిలు చెప్పారు. నిజమైన వికలాంగులకు న్యాయం చేయాలని కోరారు. ప్రభుత్వ పథకాలను అర్హులైన వారందరికీ వర్తింప చేయాలని అధికారులను ఎంపిపి లక్ష్మి గాయత్రీ కోరారు. అనంతరం ఉపాధి హామీ, ఐసిడిఎస్, గృహ నిర్మాణ శాఖ, సివిల్ సప్లయ్ పై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ కుళాయమ్మ, తాహసిల్దారు హరినాథ్ రెడ్డి, వైస్ ఎంపిపి రవణమ్మ, ఎంపిటిసిలు పంగా కళ్యాణి, బ్రహ్మయ్య, సర్పంచులు, మండల స్థాయి అధికారులు, గ్రామ సచివాలయాల కార్యదర్శులు పాల్గొన్నారు.

# యాడికి మండలంలో ఫర్టిలైజర్ షాపుల తనిఖీ



**యాడికి, ఆగస్టు 19 :-** యాడికి మండలం యాడికి మరియు రాయలచెరువు గ్రామాలలో మంగళవారం పలు ఎరువుల దుకాణాలను ఆకస్మిక తనిఖీలు జరపడం జరిగింది, ఈ కార్యక్రమంలో గుత్తి డివిజన్ సహాయ సంచాలకులైన వెంకటరాముడు యాడికి మండల తహసిల్దార్ ప్రతాప్ రెడ్డి మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టడం జరిగింది. శ్రీ వెంకట్ ఫర్టిలైజర్స్ దుకాణంలో ఎరువులను తనిఖీ చేసి అనుమతులు లేని ఎరువైన ఏషియన్ బయోటెక్ కంపెనీ నవారా ఎరువును సీజ్ చేయడం జరిగినది. దీని విలువ దాదాపు ఒక లక్ష 69 వేల రూపాయలు. డీలర్లు ఎవరైనా కృత్రిమ యూరియా కొరతను సృష్టిస్తే అట్టి డీలర్ల పై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని యూరియా రేటును ఎమ్మార్పీ కంటే అధిక ధరకు విక్రయిస్తే లైసెన్సులను రద్దు చేస్తామని తెలియజేశారు. తరువాత రాయలచెరువులోని న్యూ లక్ష్మీ వెంకటేశ్వర ఫర్టిలైజర్స్ మరియు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఫర్టిలైజర్ దుకాణాలలో తనిఖీలు చేపట్టి రికార్డులను పరిశీలించడం జరిగినది. మండలంలో డీలర్ల దగ్గర కావలసినంత యూరియా ఉన్నదని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని తెలియజేశారు.

# అగాపే ఆశ్రమంలో అన్నదానం



**యాడికి, ఆగస్టు 19 :-** యాడికి మండలం కమలపాడు రోడ్డు, రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే ఆశ్రమంలో పెళ్లిరోజు సందర్భంగా భోజనాలు సిద్ధపరిచారు. సిద్ధపరిచినవారు కడప జిల్లా, మైదుకూరు మండలం, పెద్ది శెట్టి పల్లి లో నివాసముంటున్న బలగని నాగప్రసాద్ భార్య సావిత్రి వీరు తమ 3వ పెళ్ళి రోజు శుభ సందర్భంగా ఆశ్రమంలో ఉంటున్న పెద్దలకు అన్నదానం చేసి, వారి ఆశీస్సులు తీసుకోవడం మంచిదని భావించి,మంచి విందు ఏర్పాటు చేయించి,వాటితో పాటు స్వీట్లు, పండ్లు పంచిపెట్టి కేక్ కటింగ్ కూడా చేశారు.ఆ తర్వాత ఆశ్రమంలోని పెద్దలందరికీ భోజనాలు వడ్డించారు.ఇంటి నిమిత్తమై ఆశ్రమఫౌండర్ బత్తల ప్రసాద్, ఆశ్రమంలోని వారంతా వారికి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేసి కృతజ్ఞతలు తెలిపారు.

# షాట్ సర్క్యూట్‌తో అగ్నిప్రమాదం.. కుట్టు మిషన్ దుస్తులు దగ్ధం.

**ఆలూరు ఆగస్టు 19:-** ఆలూరు పట్టణంలో మెయిన్ బజార్ ప్రాంతంలోని తేజ టైలర్ షాప్ లో అగ్ని ప్రమా దం జరిగింది.సోమవారం రాత్రి సమయంలో షాప్‌లో విద్యుత్ షాట్ సర్క్యూట్ వల్ల అగ్నిప్రమాదం సంభవించింది. ఈ అగ్నిప్రమాదంలో షాప్ లోని మిషన్, సామాగ్రి, బట్టలు పూర్తిగా కాలిపోయాయి. దాదాపుగా 5 లక్షలు వరకు ఆస్తి నష్టం జరిగినట్లు షాప్ యజమాని తేజ తెలిపారు.గత 25 సంవత్సరాల నుండి ఇదే వృత్తిని కొనసాగిస్తున్నట్లు,దీనిపైనే ఆధారపడి జీవిస్తున్నట్టుగా తెలిపారు.గతంలో కూడా ఇలాగే జరిగింది అని, అప్పుడు కూడా నష్టపోయానని ఆవేదన వ్యక్తంచేశారు.ఇప్పుడు కూడా తీవ్ర నష్టం వాటిల్లిందని ప్రభుత్వం వెంటనే స్పందించి ఆర్థిక సాయం అందించాలని కోరారు.షాట్ సర్క్యూట్ కు గురైనషాపు ను పరిశీలించిన ఆర్.ఐ బసవనగౌడ్‌జరిగిన నష్టం పై ప్రభుత్వానికి నివేదిక అందిస్తానని తెలిపారు.

# 28వ సిపిఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నాగార్జున**




**బొమ్మనహాల్ ఆగస్టు 19:-** రాయదుర్గం పట్టణంలోని.సిపిఐ పార్టీ కార్యాలయంలో అనంతపురం జిల్లా సిపిఐ పార్టీ కార్యవర్గ సభ్యులు.నాగార్జున ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కార్యవర్గ సభ్యులు,నాగార్జున మాట్లాడుతూ, ఈనెల 20 నుంచి 25,వరకు. ఒంగోలు జిల్లాలో.జరగబోయే భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రాష్ట్ర మహాసభలకు ప్రజలు. కార్యకర్తలు.కార్మిక సంఘాలు. విద్యార్థి యువజన సమాఖ్యలు. మహిళ సమాఖ్య.రైతు సంఘం నాయకులు.అందరూ పెద్ద ఎత్తున జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) 1925 డిసెంబర్ 26న ఆవిర్భవించింది.పొత్తిళ్లలోనే పోరాటాన్ని పుణకిపుచ్చుకొని అనేక కుట్ర కేసులును.నిర్బంధాలను. నిషేధాలను ఎదుర్కొని భారత స్వాతంత్ర సంగ్రాయంలో. అగ్రభాగాన నిలిచిందన్నారు.మన స్వాతంత్ర్యానంతరం.రాజ భరణాలు రద్దు.బ్యాంకుల జాతీయకరణ.భూసంస్కరణల చట్టం అమలు కోసం పోరాడి సాధించింది.ప్రభుత్వ రంగ పరిశ్రమల ఏర్పాటుకు,పరిరక్షణకు అనేక వీరోచిత పోరాటాలను నిర్వహించింది.మన భారతదేశ సార్వభౌమాధికారం.మత సామరస్యత.రాజ్యాంగం. ప్రజాస్వామ్యం.లౌకికతత్వం. పరిరక్షణ కోసం రాజీలేని పోరాటాలు నిర్వహిస్తున్న. కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) దాదాపుగా.25 కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన నరేంద్రమోడీ.ప్రభుత్వం ప్రజా విధానాలను అమలుపరచడంలో. ప్రజలకు ఇచ్చిన ఎన్నికల వాగ్దానాలకు.నల్లధనం వెలికితీత, ఏడాదికి 2 కోట్ల ఉద్యోగా కల్పన వంటి హామీలనింటిని మంటగలిసిందన్నారు.మేక్ ఇన్ ఇండియా.డిజిటల్ ఇండియా. నినాదాలు ఆర్భాటాలే తప్ప.ఒక మ్యానుఫ్యాక్చరింగ్ ఫ్యాక్టరీ కూడా ఏర్పాటు చేయలేకపోయారాన్నారు. కేవలం ఒక మోడీ హయాంలోనే దాదాపుగా రూ.100 లక్షల కోట్ల అప్పులు తెచ్చి దేశాన్ని.అప్పుల భారత్ మార్చారు.బేటీ బచావో. బేటి పడావో.వంటి మాటలు శుష్క వాగ్దానాలుగా మిగిలిపోయాయి. మతోన్మాదాన్ని రెచ్చగొట్టేలా.ముస్లింమైనారిటీలను.టార్గెట్ చేస్తూ మత విద్యేషాలను ప్రాంతీయ విభేదాలను రెచ్చగొట్టడం ద్వారా రాజకీయ లబ్ధిపొందేందకు.బిజెపి చేస్తున్న కుట్రలను వ్యతిరేకిస్తూ “బిజెపి పాటవో- భారత్ బచవో” లాంటి స్ఫూర్తిదాయకమైన ఉద్యామాలను చేపట్టిందన్నారు.అదేవిదంగా సిపిఐ,వక్ బోర్డు సవరణ చట్టాన్ని వ్యతిరేకిస్తు. మతపరమైనటువంటి ఆస్తుల విషయంలో ప్రభుత్వాలు. అనవసరమైన జోక్యం వ్యతిరేకిస్తూ అనేక ఆందోళన కార్యక్రమాలు నిర్వహించింది.అది సిపిఐ పార్టీ అని దాదాపుగా.100 సంవత్సరాలు పూర్తి కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న.పనిగంటలు హక్కులు హరిస్తున్నది.ప్రభుత్వ రంగం సంస్థలను ఎక్కువగా నమ్ముతున్నదనీ.దాదాపుగా 32 మంది ప్రాణత్యాగాలతో ఆంధ్రుల హక్కుగా సాధించుకున్న.విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని తెగనమ్మడానికి పూనుకున్నది.పెట్రోల్.డీజిల్.గ్యాస్ నిత్యవసర వస్తువుల ధరలను ఇబ్బదిగా పెంచింది.రైల్వే. ఓడరేవులు.ఎయిర్పోర్టులు. బ్యాంకులు.ఎల్.ఐ.సి, బియస్ఎన్ఎల్. తపాల.విద్యుత్. గ్యాస్.నిక్షేపాలు.గనులు.జాతీయ రహదారులను. ఇలాంటి అనేక రంగాలను ప్రైవేటీకరించేందుకు సిద్ధమైనదన్నారు. దేశ సంపదను కట్టబెడుతూ ఆధాని,అంబాని. వంటి కార్పోరేట్ శక్తులకు మోడీ, అమిత్ షా.ఊగిడం చేస్తున్నారన్నరు. ఆంధ్రప్రదేశకు ప్రత్యేక హెూదా. కల్పించాల్సి అవసరం ఎతైన ఉందని.ప్రస్తుతం రాయలసీమ. ఉత్తరాంధ్రలకు.ప్రత్యేక ప్యాకేజీ నిధులు.కడప ఉక్కు ఫ్యాక్టరీ పోలవరం జాతీయ ప్రాజెక్ట్.విశాక రైల్వే జోన్ ప్రకటించి చేతులు దులుపుకుంది.రాష్ట్ర వ్యాప్తంగా ఆర్హులైన పేదలకు పట్టణ ప్రాంతంలో రెండు సెంట్లు.గ్రామీణ ప్రాంతంలో మూడు.సెంట్లు ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు కేటాయించాలన్నారు. సిపిఐ.రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో.15 వేల కోట్ల రూపాయలుప్రజలపై భారం మోపుతున్నదని.తక్షణమే ఆ భారాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని కోరుతున్నాము. రాష్ట్రంలో మౌలిక సదుపాయలైన రోడ్లు.కాలువలు.విధీలైట్లు.త్రాగు నీరు.వసతుల కల్పించాడంలో తీవ్రమైన నిర్లక్ష్యం జరుగుతున్నదన్నరు.విద్యార్థులకు పెండింగో ఉన్న ఫీజు రీయింబర్స్ మెంట్.వసతి దీవెన బకాయిలు. ఎన్నికలలో విద్యార్థులకు ఇచ్చిన హామీలు అమలు చేయలాని. యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీలు డిమాండ్ నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశలు లేక పక్క రాష్ట్రలకు వలసలు వెలుతున్న పరిస్థితి మన ఆంధ్ర రాష్ట్రంలో ఉన్నదన్నారు.ప్రతి సంవత్సరము జాబ్ క్యాలండర్ ను విడుదల చేస్తామన్న హామీని అమలు చేయాలి.ఉపాధ్యాయ వర్గాలకు ఉద్యోగ భద్రత కరువైనది.సిపిఎస్ రద్దు పిఆర్సి అమలు హామీలకు మంగళం పాడింది.తమ సమస్యల పరిష్కారం కోసం ఆందోళన చేస్తున్న పాలకులకు చెవికెక్కడం లేదు.మరియు కమ్యునిస్టులు పేదలు కోసము పోరాడి సాధించుకున్న.ఉపాదిహమీ పథకమును ఎన్.డి.ఏ,ప్రభుత్వము ప్రతి బడ్జెట్లో నిధులను తగ్గిస్తూ. ఉఫాధీ హమీ కూలీలకు అన్యాయము చేస్తున్నదన్నారు. అందుకోసం ఉపాదీహమీ కూలి పనిదినాలు 200 రోజులకు పెంచాలని, రోజుకూలీ 700రూ పెంచాలని డిమాండ్ చేస్తున్నాము. ఈ నేపథ్యంలో ఈ సంవత్సరం ఆగస్టు 20 నుండి 25వరకు తేదీలలో ఒంగోలు నగరంలో. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర మహాసభలు జరుగుతున్నాయి.అన్ని చెప్పడానికి సంతోషం వ్యక్తం చేస్తున్నాం. ఈ యొక్క కార్యక్రమానికి పెద్ద ఎత్తున పాల్గొన్ని ఈ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతున్నాము.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్.జిల్లా అధ్యక్షులు.కావలి కోట్రేష్.ఏపీ రైతుసంఘం తాలుక కార్యదర్శి.తిప్పేస్వామి.సిపిఐ నాయకులు.నాగయ్య.తేజ.సురేష్. వంద్రప్ప.తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర సరిహద్దు స్టేజ్ వరకు శ్రీ శక్తి పథకాన్ని అమలు చేయండి

**● ఏపీఎస్ ఆర్టీసీ ఎండి ద్వారక తిరుమలరావుకు ఎమ్మెల్యే కాలవ విజ్ఞప్తి**

**బొమ్మనహాల్ ఆగస్టు 19:-** అంతరాష్ట్ర బస్సు సర్వీసులో రాష్ట్ర సరిహద్దు స్టేజ్ వరకు మహిళల ఉచిత ప్రయాణానికి అనుమతి ఇవ్వాలని.ఏపీఎస్ ఆర్టిసి ఎండి ద్వారకా తిరుమలరావుకు. రాయదుర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్.కాలవ శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు. రాయదుర్గం విచ్చేసిన ఆయనను స్థానిక ఆర్.అండ్.బి,అతిథి గృహంలో మంగళవారం ఎమ్మెల్యే కలసి వివిధ అంశాలపై వినతి పత్రాలు సమర్పించారు.ముఖ్యంగా వివిధ రాష్ట్రాలతో సరిహద్దు ఉన్న ప్రాంతాల్లో రాష్ట్ర సరిహద్దు స్టేజ్ వరకు మహిళలకు ఉచిత ప్రయాణం అమలు చేయకపోవడం పట్ల ఆందోళన వ్యక్తమవుతోందని వివరించారు.వెనుక పడ్డ రాయదుర్గం నియోజకవర్గంలో రాయదుర్గం నుండి కర్ణాటక సరిహద్దు ప్రాంతాలు చాలా దగ్గరలో ఉన్నాయని తెలిపారు.ఆయా ప్రాంతాలకు అనేక పల్లె వెలుగు బస్సులు అంతరాష్ట్ర సర్వీసులుగా నడుస్తున్నాయన్నారు.శ్రీ శక్తి పథకం అంతరాష్ట్ర సర్వీసులకు వర్తించకపోవడం వల్ల మహిళలు ఉచితంగా ప్రయాణించలేక పోతున్నారని వివరించారు. రాయదుర్గం నుండి బళ్లారి కి వెళ్లే పల్లె వెలుగు బస్సులు ఆంధ్ర సరిహద్దు వరకు దాదాపు 48 కిలోమీటర్లు ప్రయాణం చేస్తాయని, ఆ తర్వాత కేవలం 11 కిలోమీటర్లు మాత్రమే కర్ణాటకలో ప్రయాణిస్తాయని పేర్కొన్నారు. ఇలాంటి ప్రాంతాలలో నడిచే పల్లె వెలుగు అంతర్రాష్ట్ర బస్సు సర్వీసుల్లో రాష్ట్ర సరిహద్దు స్టేజ్ వరకు శ్రీ శక్తి పథకాన్ని అమలు చేయడం వల్ల మహిళలకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు.రాయదుర్గం నియోజకవర్గంతో పాటు రాష్ట్రంలోని అనేక సరిహద్దు ప్రాంతాల్లో ఇలాంటి సమస్యలే ఉన్నాయని వెల్లడించారు. ఇదివరకే ముఖ్యమంత్రితో ఈ అంశంపై ప్రాథమికంగా చర్చించడం జరిగిందని ఆయన వివరించారు. రాష్ట్ర సరిహద్దు స్టేజ్ వరకు అమలు చేయడం వల్ల ఆర్టీసీపై ఏ మేరకు అదనపు భారం పడుతుందో సమగ్ర వివరాలు అందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారని.ఎండి తెలియపరి చారు. వెనుకబడ్డ ప్రాంతమైన రాయదుర్గం నుండి.గ్రామీణ ప్రాంతాలకు వెళ్లే అనేక సర్వీసులను రద్దు చేశారని ఎండికి కాలవ వివరించారు. దానివల్ల విద్యార్థులు,మహిళలు, రైతులు ఎక్కువ ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు. రాయదుర్గం నుండి తాళ్లకేర. గుడిసెలపల్లి.రంగసముద్రం. మేచ్చిరి.కెంచానపల్లి.గవి సిద్దేశ్వర. గోవిందవాడ.కూడ్లిగి.రంగచేడు. కలుగోడు.రాయంపల్లి. చెల్లికేర. ప్రాంతాలకు నడిచే బస్సు సర్వీస్ లను యధావిధిగా పునరుద్ధరించాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ మేరకు మురడిబినేమకల్లుకు తాను ప్రారంభించిన సర్వీసు ను కూడా రద్దు చేశారని,తిరిగి పునరుద్ధరించాలని విన్నవించారు. కళ్యాణదుర్గం నుండి కనేకల్ మీదుగా బళ్లారికి వెళ్లే రద్దయిన సర్వీసులను తిరిగి ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. కనేకల్ మండలం నాగేపల్లికి ఓ సర్వీసు ప్రారంభించాలని కోరారు. రాయదుర్గం నుండి దూర ప్రాంతాలైన మంత్రాలయం, దావనగేర.నంద్యాల.కడపలకు బస్సు సర్వీసులు ప్రారంభించాలని, అదేవిధంగా ధర్మస్థలం.నెల్లూరుకు. సూపర్ లగ్జరీ బస్సులు నడపాలని కాలవ విజ్ఞప్తి చేశారు.



తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
బుధవారం, 20 ఆగస్టు 2025



# పోగొట్టుకున్న హ్యాండ్ బ్యాగ్ తిరిగి భక్తురాలికి అప్పగింత



**తిరుమల ఆగస్టు 19:-** బెంగళూరుకు చెందిన శ్రీ జ్యోత్స్న అనే భక్తురాలు 18వ తేది రాత్రి సర్వదర్శనం క్యూలైన్ లో స్కానింగ్ సమయంలో తన రూ.2,07,494 ఉంచిన హ్యాండ్ బ్యాగ్ పోగొట్టుకుంది. ఆ సమయంలో విధులు నిర్వహిస్తున్న ఎస్పీఎఫ్ కానిస్టేబుల్ జీ.రాజీవ్ హ్యాండ్ బ్యాగ్ ను గుర్తించి భద్రపరచి భక్తులకు సమాచారం అందించారు. మంగళ వారం వేకువజామున వైకుంఠం క్యూ కాంప్లెక్స్ లో సదరు భక్తురాలికి హ్యాండ్ బ్యాగ్ తిరిగి అప్పగించారు.ఈ సందర్భంగా టీటీడీ సిబ్బందికి భక్తురాలు కృతజ్ఞతలు తెలియజేశారు

# ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం



**పులివెందుల టౌన్ ఆగస్టు 19:-** పులివెందుల పట్టణం లో నీ ఫోటోగ్రాఫర్స్ ,వీడియోగ్రాఫర్స్ లూయిస్ డాగురె కు మంగళవారం ఘనంగా నివాళులర్పించారు . ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు .పులివెందుల తాలూకాలో ఉన్నటువంటి మండలాలు పులివెందుల సింహాద్రిపురం తొండూరు లింగాల వేముల మండలాల్లో ఉన్నటువంటి ఫోటో స్టూడియో మరియు వీడియో గ్రాఫర్స్ అందరూ కలిసి ఫోటోగ్రఫీ పంచ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. నేటి జ్ఞాపకాలను రేపటి తరం ఫోటోస్ వీడియోలు చూసి కన్నులకు ఆనందం కలిగించడానికి ఫోటోగ్రాఫర్స్ ఎనలేని కృషి చేసిన అందమైన క్షణాలను అందంగా అద్భుతంగా బంధించి ప్రపంచానికి చూపించిన కెమెరాలను సృష్టించిన సృష్టికర్త లూయిస్ డాగురె కి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసినందుకు ఫోటోగ్రాఫర్స్ మరియు వీడియో గ్రాఫర్స్ కి వైయస్సార్ ఫోటో యూనియన్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీవారి సేవలో తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ



**తిరుమల ఆగస్టు 19:**తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. మంగళవారం ఉదయం విఐపి విరామ సమయంలో స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనంఅందించగా... ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు. ఆలయం వెలుపల కొండా సురేఖ మాట్లాడుతూ%ొ%. నా జన్మదినాన్ని పురస్కరించుకుని కుటుంబ సభ్యులతో కలిసి శ్రీవారి సేవలో పాల్గొనటం సంతోషంగా ఉందన్నారు. మా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు ప్రజలకు చేరువ కావాలని ఆకాంక్షించారు. రేవంత్ రెడ్డి హయాంలో ప్రజలు మరింత అభివృద్ధి చెందాలని కోరుకున్నట్లు తెలిపారు.

# మాజీ సీఎం జగన్‌ను కలిసిన పలువురు నేతలు

**రాజంపేట ఆగస్టు 19:-** రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్‌నాథ్ రెడ్డి సోదరుడు అనిల్‌కుమార్ రెడ్డి కుమారుడు ఆకేపాటి అనురాగరెడ్డి, వరదీక్షిత్ రెడ్డి వివాహ రిసెప్షన్‌లో పాల్గొనడానికి రాజంపేట మండలం ఆకేపాడు లోనే ఎమ్మెల్యే ఆకే పార్టీ ఎస్టేట్ కు విచ్చేసిన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని హెలిపాడ్ వద్ద పలువురు నేతలు కలిసి పుష్పగుచ్ఛాలని అందజేసి స్వాగతం పలికారు. మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డిని కలిసిన వారిలో మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ భాష, మాజీ మంత్రి ఆదిమూలం సురేష్, కడప కార్పొరేషన్ చైర్మన్ సురేష్ బాబు, సుగవాసి బాలసుబ్రమణ్యం, రాజంపేట మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులు రెడ్డి, అన్నమాచార్య యూనివర్సిటీ అధినేత చొప్పా గంగిరెడ్డి, కార్యదర్శి చొప్పా ఎల్లారెడ్డి మిరియాల సురేఖ తదితరులు ఉన్నారు.

# బ్రహ్మోత్సవ ఏర్పాట్లపై టీటీడీ ఈవో సమీక్ష



**తిరుమల ఆగస్టు 19:-** తిరుమలలో ఈ ఏడాది వార్షిక బ్రహ్మోత్సవాలు సెప్టెంబర్ 24 నుండి అక్టోబర్ 2 వరకు జరుగనున్న నేపథ్యంలో టీటీడీ ఈవో జె. శ్యామలారావు, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి, జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్పీ హర్షవర్ధన్ రాజులతో పాటు టీటీడీ జేఈవో వీరబ్రహ్మం, సీవీఎస్వో మురళీకృష్ణలతో కలిసి అన్నమయ్య భవనంలో సమీక్షా సమావేశం నిర్వహించారు సమావేశంలోని ముఖ్యాంశాలు- రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సెప్టెంబర్ 24న బ్రహ్మోత్సవాల తొలి రోజు పట్టు వస్త్రాల సమర్పణ.సెప్టెంబర్ 28న గరుడ సేవ, అక్టోబర్ 2న చక్రస్నానం.రద్దీ నిర్వహణకు రద్దీని ముందుగా అంచనా వేసి ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని ఈవో ఆదేశం.అలిపిరి తనిఖీ కేంద్రం వద్ద వాహన రాకపోకలను అంచనా వేసేందుకు టెక్నాలజీ సాయం తీసుకోవాలని ఆదేశం.ఎక్కువమంది భక్తులు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించేలా చర్యలు చేపట్టాలని ఆదేశం.ఆలయంలో, గ్యాలరీల్లో, భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో జిల్లా పోలీసులతో సమన్వయంతో భద్రత, బందోబస్తు ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఈవో ఆదేశం.తిరుమలలో పార్కింగ్ స్థలాలను ఎంపిక చేసి ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలని ఆదేశం.ఆలయ కైంకర్యాలు, వాహనసేవలు, ఇంజినీరింగ్ పనులు, వసతి గృహాలు, కల్యాణకట్ట, అన్నప్రసాదం, పారిశుద్ధ్యం, గార్డెన్ విభాగం అలంకరణలు, శ్రీవారి సేవకుల సేవలు, మీడియా %డ% సోషల్ మీడియాలో ప్రచారం, మే ఐ హెల్ప్ యూ సెంటర్లు, సాంస్కృతిక కార్యక్రమాలు, టీటీడీ మరియు ఏపీఎస్ఆర్టీసీ తరపున రవాణా సదుపాయాలు, పార్కింగ్ ఏర్పాట్లపై సమగ్రంగా చర్చ జరిగింది.ఈ సమావేశంలో టీటీడీ ఎఫ్ఏ అండ్ సీఏఓ బాలాజీ, సీఈ సత్యనారాయణ, ఏపీఎస్ ఆర్టీసీ ఆర్ఎం జగదీష్, ఇతర టీటీడీ, పోలీసు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# వినాయక విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి

● డీజేలకు అనుమతి లేదు ఏర్పేడు సిఐ బి శ్రీకాంత్ రెడ్డి.



**ఏర్పేడు ఆగస్టు 19 :-** వినాయక విగ్రహాల ఏర్పాటుకు విగ్రహాలు ఏర్పాటు చేసే గ్రామస్తులు వినాయక కమిటీలు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పోలీసుల అనుమతులు తీసుకోవాలి అని ఏర్పాటు సీఐ బి శ్రీకాంత్ రెడ్డి స్పష్టం చేశారు ఏర్పేడు లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన వినాయక విగ్రహాల ఏర్పాటుపై పలు సూచనలను ఇచ్చారు. వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసే ఆయా కమిటీలు గ్రామస్తులు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవడం వల్ల ప్రతి విగ్రహం ఏర్పాటుకు పోలీసులు నంబర్ ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. వినాయక విగ్రహాల ఏర్పాటు సమయంలో అవసరమైన భద్రతా ఏర్పాట్లను కూడా ఏర్పాటు చేసుకోవాలని ఆయా కమిటీలకు ఆయన సూచించారు. విగ్రహాల ఏర్పాటు సమయంలో విద్యుత్ వైర్లకు దగ్గరగా లేకుండా విశాలమైన ప్రదేశాలలో విగ్రహాలు ఏర్పాటు చేసుకోవాలని ఆయన చెప్పారు. వినాయక చవితి సంబరాలలో ఎలాంటి పరిస్థితుల్లోనూ డీజేకి అనుమతి లేదని ఆయన స్పష్టం చేశారు. డీజే లను అనుమతి లేకుండా ఏర్పాటు చేసుకున్న ఇతర డాన్స్ కార్యక్రమాలు ఏర్పాటు చేసిన ఆయా కమిటీలపై తప్పనిసరిగా చర్యలు తీసుకోనున్నట్లు ఆయన వివరించారు. దీంతోపాటు ఊరేగింపు తేదీ,సమయం కచ్చితంగా పోలీసులకు తెలియపరచడం వల్ల అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. వినాయక చవితి పేరుతో చందాలు నిర్బంధంగా వసూలు చేయడం గాని మరి ఏదైనా అల్లర్లకు పాల్పటడడం గానీ చేసినట్లు తమ దృష్టికి వస్తే ఖచ్చితంగా చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. వినాయక విగ్రహాల ఏర్పాటు నుంచి నిమజ్జనం వరకు పోలీసుల పర్యవేక్షణలోని ప్రతీ కార్యక్రమం నిర్వహించడం వల్ల శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగదని ఇందుకు ప్రతి పౌరుడు ప్రతి కమిటీ సహకరించాలని సిఐ బి శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ప్రతి ఒక్కరు కూడా వినాయక చవితిని ఆనందోత్సాహాల మధ్య ఆధ్యాత్మిక భావంతో పండుగ సంబరాలు జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు

# సమాచార హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

● జిల్లా కో-ఆపరేటివ్ అధికారి గురు ప్రకాష్

**రాజంపేట ఆగస్టు 19:-** అధికారులందరూ సమాచార హక్కు చట్టంపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండి ఈ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసేందుకు సత్వర చర్యలు చేపట్టాలని రాజంపేట స్పెషల్ ఆఫీసర్ జిల్లా కో-ఆపరేటివ్ అధికారి గురు ప్రకాష్ తెలిపారు. రాజంపేట పట్టణంలో సమాచార హక్కు చట్టం అమలపై అవగాహన ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం స్థానిక డిసిసి బ్యాంకు లో సమాచార హక్కు చట్టం పై అధికారులకు అవగాహన సదస్సు నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 సంవత్సరం నుండి అమలు అవుతున్నప్పటికీ చట్టంపై చాలామంది అధికారులకు సరైన అవగాహన లేక పౌరులు తమ హక్కులను వినియోగించలేక పోతున్నారని చెప్పారు కావున అధికారులందరూ సమాచార హక్కు చట్టంపై పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకోవా లన్నారు. సమాచార హక్కు చట్టం అర్జీ దారులకు వారు అడిగిన సరైన సమాచారం ఇవ్వడం సిబ్బంది బాధ్యత అని గుర్తుపెట్టుకోవాలన్నారు ఈ కార్యక్రమములోడిసిసి బ్యాంకు అధికారులు సిబ్బంది, ఆర్టీసీ ఎన్ఎంయు అధికారులు, ఆరోగ్య వెటర్నరీ శాఖ అధికారులు పాల్గొన్నారు.



# రెవెన్యూ అధికారులు పనితీరే ప్రభుత్వ పనితీరుకు ప్రామాణికం

● రెవెన్యూ, సర్వే శాఖలకు నిర్దేశించిన లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి




**రాజంపేట ఆగస్టు 19:-** రెవిన్యూ అధికారుల పనితీరే ప్రభుత్వ పనితీరుకు ప్రామాణికమని రెవెన్యూ, సర్వే శాఖలకు నిర్దేశించిన లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఈరోజు రాజంపేట పట్టణంలోని కళాంజలి కళ్యాణ మండపంలో రాజంపేట సబ్ కలెక్టర్ హెచ్ ఎస్ భావన ఆధ్వర్యంలో రాజంపేట డివిజన్ పరిధిలోని తహశీల్దార్లు, డీటిలు, ఆర్ఐలు, మండల సర్వేయర్లు, ఆర్ఎస్డిటిలు, విఆర్ఓ, విఆర్ఏలకు నరెవెన్యూ అంశాలపై నిర్వహించిన డివిజన్ స్థాయి రెవెన్యూ అధికారుల అవగాహన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై అధికారులకు రెవెన్యూ అంశాలపై అవగాహన కల్పించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూరెవెన్యూ అధికారుల పనితీరును ప్రజలందరూ పరిశీలిస్తూ ఉంటారని రెవెన్యూ సిబ్బంది పనితీరు రాష్ట్ర పనితీరుగా ప్రజలు భావిస్తారని పేర్కొన్నారు. చట్ట ప్రకారం మార్గదర్శకాలు మేరకు పని చేయాలని సూచించారు. ప్రభుత్వ భూములు ఎట్టి పరిస్థితులలో అన్యాక్రాంతం కాకూడదని ఆదేశించారు. ఈ సర్వే కి ముందు ఫ్రీ సర్వే తర్వాత ప్రభుత్వ భూమి లో ఎటువంటి మార్పు రాకూడదని స్పష్టం చేశారు. హౌసింగ్ పట్టాల హరి వెరిఫికేషన్ ప్రక్రియలో ఎటువంటి తప్పులు జరగరాదని ఆదేశించారు. ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాలకు ప్రభుత్వం అందిస్తున్న అదనపు ఆర్థిక సహాయాన్ని ప్రజలలోకి తీసుకెళ్లి వారందరూ వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలకు గుర్తించాల్సిన భూముల విషయంలో ఏమైనా పెండింగ్ పనులు ఉంటే వెంటనే పూర్తి చేయాలన్నారు. పిజిఆర్ఎస్ ద్వారా అందిన దరఖాస్తులను నాణ్యతగా పరిష్కరించాలన్నారు. రెవెన్యూ సదస్సులలో అందిన దరఖాస్తులను పూర్తిగా పరిష్కరించారన్నారు. సమస్యల పరిష్కారంలో తీవ్ర జాప్యం చేయడం, నిర్లక్ష్యం వహిస్తే మాత్రం చర్యలు తప్పవని హెచ్చరించారు. భూముల అంశంలో నిబంధనలను దృష్టిలో ఉంచుకొని క్షేత్రస్థాయిలో పారదర్శకంగా విచారణ చేసి చట్ట ప్రకారం పరిష్కరించాలని తెలిపారు. మండలాలలో ప్రభుత్వ భూములకు తగిన రక్షణ కల్పించాలన్నారు. కోర్టు కేసులలో ఎప్పటికప్పుడు కౌంటర్లు దాఖలు చేయాలన్నారు. గ్రామాలలో రీ సర్వే చేయాల్సి వచ్చినప్పుడు.. వీఆర్వో, గ్రామ సర్వేయర్లు సమన్వయంగా పనిచేయాలన్నారు. వీరి పనితీరును తాసిల్దార్ మరియు మండల సర్వేయర్లు ఏ రోజు కా రోజు తగిన పర్యవేక్షణ చేయాలన్నారు.కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ మాట్లా డుతూ... రెవెన్యూ సిబ్బంది చేపడుతున్న వివిధ కార్యక్రమాలలో రకరకాల అనుమానాలు వస్తాయని వాటన్నిటిని ఈ సదస్సు ద్వారా నివృత్తి చేసుకోవాలని సూచించారు. పూర్తి అయిన ప్రతి పనిలో రిమార్క్స్ కాలమును తప్పనిసరిగా వాడి సంబంధిత అంశాలను చేర్చాలని ఆదేశించారు. రెవిన్యూ అంశాలలో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను బాధ్యతాయుతంగా పూర్తి చేయాలన్నారు. హౌసింగ్ కు సంబంధించి పొజిషన్ సర్టిఫికెట్ల జారీలో నిబంధనలను తప్పనిసరిగా పాటించాలన్నారు. సర్వేకు సంబంధించి గ్రౌండ్ ట్రూథింగ్, పిఓటి లలో లక్ష్యాలను చేరుకోవాలని రెవెన్యూ అంశాలలో పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని, గ్రామాల్లో తమ పరిధిలో లేని సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట సబ్ కలెక్టర్ హెచ్ ఎస్ భావన, సబ్ కలెక్టర్ కార్యాలయ ఏవో శ్రీధర్ రావు, డివిజన్లోని తహసిల్దార్లు ఇతర రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వేంపల్లెలో రెస్టారెంట్‌ను అకస్మిక తనిఖీలు చేసిన అధికారులు

నిల్వ ఉంచిన చికెన్ బయటపడేసిన అధికారులు



**వేంపల్లె ఆగస్టు 19:-**స్థానిక పులివెందుల రోడ్డులో ఉన్న విహారి రెస్టారెంట్ ను ఫుడ్ సేఫ్టీ అధికారి హరిత ఆకస్మిక తనిఖీ చేశారు. మంగళవారం తనిఖీల్లో భాగంగా ఆమె వేంపల్లే వేంపల్లె ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విహారి రెస్టారెంట్లో ఫ్రిడ్జ్ లో నిలువ ఉంచిన చికెన్ ను గుర్తించి బయటపడేశామని తెలిపారు. అలాగే ఫ్రిడ్జ్, కిచెన్ పరిశుభ్ర విషయమై క్షుణ్ణంగా పరిశీలించడం జరిగిందన్నారు. నిల్వ ఉంచిన ఆహార పదార్థాలు టేస్టీ సాల్ట్ , కలర్ వాడకాలపై తనిఖీలు నిర్వహించామని తెలిపారు. వంటకు సిద్ధంగా ఉంచిన ఆహార పదార్థాలను క్షుణ్ణంగా పరిశీలించి శాంపుల్స్ ను స్టేట్ ఫుడ్ లాబరేటరీ కి పంపించామని తెలిపారు. రిపోర్టుల అనంతరం తదుపరి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఫుడ్ సేఫ్టీ సిబ్బంది, ఎస్సై తిరుపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలతో పంట దెబ్బతిన్న రైతులను ఆదుకోవాలి

**మహబూబాబాద్ ఆగస్టు 19:-** గత నాలుగైదు రోజులుగా మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలతో పంట దెబ్బతిన్న రైతాంగాన్ని తక్షణమే ఆదుకోవాలని అఖిలభారత ఐక్య రైతు సంఘం సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ మహబూబాబాద్ జిల్లా కమిటీ ఒక ప్రకటనలో మంగళవారం ప్రభుత్వాన్ని కోరారు. మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలతో రైతాంగానికి అపార నష్టం వాటిల్లిందని దెబ్బతిన్న పంటల పరిశీలన చేసి 30000 నష్టపరిహారం అందించాలని తెలిపారు. భారీ వర్షాలతో పొంగిన వాగులు వంకలతో పత్తి, మొక్కజొన్న, వరి,పెసర, కూరగాయల పంటలు ఇసుక మేటలతో కప్పివేగ మరికొన్నిచోట్ల నీట మునిగి పంటలు దెబ్బతిన్నాయి. లక్షల రూ.లు పెట్టుబడి పెట్టిన రైతులకు ఈ భారీ వర్షాలతో కోలుకోలేని నష్టం జరుగుతుంది. ఇప్పటికే అప్పుల పాలైన రైతాంగానికి మూల్గే నక్కపై తాటి పండు పడ్డ చందంగా భారీ వర్షాలు వచ్చాయి. వాణిజ్య పంటలు దెబ్బతిన్న రైతుకు ఎకరాకు 30000,ఆహార పంటలు దెబ్బతిన్న రైతుకు ఎకరాకి 25,000 నష్టపరిహారం అందించాలని వారు కోరారు. రైతులకు పంట ఇన్సూరెన్స్ ప్రీమి యం రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించాలని రైతాంగానికి పంట బీమా గడువును పెంచాలని ఆ ప్రకటనలో కోరారు. మాది ప్రజా ప్రభుత్వం అని చెబుతున్న కాంగ్రెస్ యుద్ధ ప్రాతిపదికన వ్యవసాయ,రెవెన్యూ శాఖ అధికారులను క్షేత్రస్థాయికి పంపి పంట నష్టం అంచనా తో పాటు పరిహారం కూడా అందించాలని అఖిలభారత ఐక్య రైతు సంఘం, సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ పార్టీలు డిమాండ్ చేస్తున్నాయి. కొత్తపల్లి రవి సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి.

# కేంద్రం యూరియా రాజకీయం !

యూరియా కొరత,సరఫరాపై కేంద్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. బిజెపినేతలు కూడా సమస్యను పరిష్కరించేందుకు సాయం చేయకుండా ఎదురుదాడి చేస్తున్నారు.ఉభయ తెలుగు రాష్ట్రాల్లో రైతులు పొలాలు వదిలి క్యూలో నిలబడి పోరాటం చేస్తున్నారు. చాలాకాలం తరవాత మళ్లీ యూరియా కోసం క్యూలు కడుతున్నారు. ఇది స్థానిక బిజెపి నేతలకు కనిపించక పోవడం దారుణం. సమస్యలను తెలుసుకుని వారధిగా నిలవాల్సిన స్థానిక బిజెపి నేతలు రాజకీయ విమర్శలకు ప్రాధాన్యం ఇస్తున్నారు.వీరు ప్రజలకోసం పాలిస్తున్నారా లేక,విపక్ష పార్టీలను వేధించేందుకు పాలిస్తున్నారా అన్న అనుమానం కలుగుతోంది. పార్లమెంట్ వేదికగా ఆందోళన చేస్తున్నా పట్టించుకోక పోవడం రైతుల పట్ల తీవ్ర నిర్లక్ష్యంగానే చూడాలి.యూరియా కోసం పార్లమెంట్ ఎదుట రైతులు ఆందోళన చేస్తున్నా పట్టించుకోని కేంద్రం తీరు క్షంతవ్యం కాదు. ఇది రైతులను మోసించడమే తప్ప మరోటి కాదు. వ్యవసాయరంగంపై సరైన అవగాహన లేని పాలకుల తీరుకారణంగా రైతులు ఆందోళన చెందుతున్నారు. యూరియా ఎంత ఇచ్చాం..ఎంత అవసరం అన్నది కూడా తెలియకుండా విమర్శలతో కాలం గడిపితే నష్టపోయేది రైతులే అని తెలుసుకోవాలి. రైతులకు అనవరమైన ఎరువులు,పురుగు మందులు, విత్తనాల కోసం రోడ్డెక్కకుండా చూడడం ప్రథమం. ఇవి కూడా చేయకుండా కల్లబొల్లి కబుర్లతో కాలం గడిపస్తున్నారు. ప్రకృతి సేద్యం, సేంద్రియ సాగు, జీవ ఎరువుల ముసుగులో రాష్ట్రాల ఎరువుల కేటాయింపులకు కోతలు విధించిందని ఆరోపిస్తున్నారు. ఏటేటా ఐదు నుంచి పది శాతం ఎరువుల వినియోగం పెరుగుతున్నది. దీనిని తగ్గించడానికి ముందు



కార్యాచరణ అవసరం. రైతుల్లో చైతన్యం తీసుకుని రావాలి. అలాగే రైతులకు అవసరమైన సేంద్రియ ఎరువులను సిద్ధం చేయాలి. అలాగే సేంద్రియ ఎరువుల ఉత్పత్తిని పెద్ద ఎత్తున చేపట్టాలి. ఇవేవీ చేయకుండా యూరియా కోటాను ఈ మేరకు కుదించడం సరికాదు. కేంద్రం కేటాయింపులు పెంచాల్సిందిపోయి కుదించడటం సేద్యాన్ని, రైతులను ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం చేయడమే కాగలదు. ఖరీఫ్ రైతుకు అదనకు అవసరమైన యూరియా పుట్టని దుస్థితి దాపురించడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి తార్కాణం. మరోవైపు ఎరువులపై రైతులకు ఇచ్చే సబ్సిడీని భారంగా భావించిన కేంద్ర బిజెపి ప్రభుత్వం బడ్జెట్‌లో నిధులను తగ్గిస్తూ వస్తోంది. పర్యావరణం, ప్రజల ఆరోగ్యం కూడా ముఖ్యమే.

ఇందుకు ఎరువుల వాడకాన్ని తగ్గించాలి. కానీ అందుకు తగినకార్యాచర ఒకటి తయారు కావాలి. రైతులకు సేంద్రియ ఎరువులు అందుబాటులోకి తీసుకుని రావాలి. ఇవేవి చేయకుండా అమ్మకాలపై ఆంక్షలు పెట్టడం సరికాదు. గతేడాది పదిశాతం కేటాయింపులు తగ్గించిందని ఎపి రైతులు వాపోతున్నారు. ఆంధ్రా రాష్ట్రంలో నిరుడు 39 లక్షల టన్నుల అమ్మకాలు జరగ్గా 35 లక్షల టన్నులకు ఈ ఏడాది కేటాయింపులు కుదించబడ్డాయి. నాలుగు లక్షల టన్నులు తగ్గిపోయాయి. కేంద్రం ఎరువుల కేటాయింపులను తగ్గిస్తే మారు మాట్లాడకుండా కూటమి నేతలు భారాన్ని రైతులపైకి నెట్టేసారు. కేంద్ర మంత్రులు, ఎన్‌డిఎ ఎంపిలు ప్రధాని మోడీని మాటమాత్రం అడగడం లేదు. వ్యవసాయ రాష్ట్రాలైన తెలంగాణ,ఆంధ్రప్రదేశ్‌కు, ఇక్కడి రైతాంగానికి మోడీ ప్రభుత్వం అన్యాయం తలపెట్టినా కూటమి నేతలు, బిజెపి నేతలు, కేంద్రమంత్రులు చోద్యంచూస్తున్నారు. 2024 ఖరీఫ్‌లో ఎ.పి. యూరియా వినియోగం 6.32 లక్షల టన్నులు కాగా 2025లో 6.22 లక్షల టన్నులకు కేటాయింపు తగ్గింది. నెలనెలా కేటాయింపులు, వచ్చినది చూస్తే కోత ఇంకా ఎక్కువే.ఉదాహరణకు జులైలో 3.05 లక్షల టన్నుల యూరియా రావాల్సి ఉండగా 2.85 లక్షల టన్నులే వచ్చాయి. ఈ కోతలు ఒక వైపు కొనసాగుతుండగా, గతేడాది ఖరీఫ్‌లో ఎప్పటి కంటే నైరుతి

రుతుపవనాలు ఈ మారు మే 26న రాష్ట్రంలోకి ప్రవేశించడంతో సీజన్ నెల రోజులు ముందుకొచ్చింది. రాయలసీమ, మరికొన్ని ప్రాంతాల్లో రైతులు ముందస్తుగా పంటలు సాగు చేయడంతో ఒక్కసారిగా యూరియాకు డిమాండ్ వచ్చింది. ధరలు, తెగుళ్ల, నీటి సదుపాయం ఇత్యాది కారణాలతో రైతులు పంటలను మారుస్తున్నారు. యూరియా డిమాండ్‌కు పంటల సరళిలో చోటు–చేసుకున్న మార్పులు కొంత వరకు కారణం. కేంద్రం కోతలను మేనేజ్ చేసే పనిలో వ్యవసాయశాఖ తలమునకలై ఈ పరిస్థితులను అంచనా వేయలేకపోయింది. ఇవన్నీ కలిసి ఖరీఫ్ రైతును ఎరువుల కోసం రోడ్డెక్కేలా చేన్నాయి. ఎరువులు అందుబాటులో ఉన్నాయని కొరత లేదని ప్రభుత్వం ఎంతగా మభ్యపెట్టాలని ప్రయత్నించినా ఆ ప్రచారంలో నిజం లేదనడానికి పెద్ద పెద్ద క్యూలైన్లలో గంటల కొలది పడిగాపులు పడుతున్న అన్నదాత అవస్థలు కళ్లకుకడుతున్నాయి. సగం జిల్లాల్లో యూరియా, డిఎపి లభ్యత అవసరం కంటే తక్కువగా ఉందని ప్రభుత్వ గణాంకాలే వెల్లడిస్తున్నాయి. ప్రభుత్వ లెక్కల్లో పొంతన లేకుండా మాట్లాడుతోంది. మార్క్‌ఫెడ్ వద్ద బఫర్ స్టాక్ అంటున్నా ఎటు తరలుతున్నాయో తెలీదు. ఇదే అదనుగా ప్రైవేటు డీలర్లు బ్లాక్ చేసి అధిక ధరలకు అమ్ముతున్నారు. వేరే ఎరువుకు లింక్ పెట్టి సొమ్ము చేసుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వమే పెద్ద ఎత్తున నానో ఎరువులను అంటగట్టడంతో వాటిని వదిలించు కునేందుకు తంటాలు పడుతున్నారు. క్షణాల్లో సమాచారం అందించే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, వాట్సాప్, రియల్ –టైం గవర్నెన్స్‌లు, డాష్ బోర్డులు రైతుల యూరియా కష్టాలను ఎందుకు పసిగట్టలేకపోతున్నాయో ముఖ్యమంత్రికి, ప్రభుత్వానికే తెలియాలి. రైతులకు మేలు చేసే విధంగా వ్యవసాయశాఖతో పని చేయించాలి. తెలంగాణకు మొత్తం 9 లక్షల టన్నుల యూరియా రావాల్సి ఉండగా 3 నుంచి 4 లక్షల టన్నుల యూరియా మాత్రమే ఇచ్చినట్లు ఎంపిలు ఆరోపించారు. ఫెర్టిలైజర్స్ పార్లమెంటరీ కమిటీ– ఛైర్మన్ క్రితీ ఆజాద్‌ను సోమవారం ఎంపీలు అంతా కలిసి ఈ అంశంపై వివరించినట్లు– చెప్పారు.కూటమి ప్రభుత్వాలున్న రాష్ట్రాలకు యూరియా పంపుతూ.. విపక్ష పార్టీల పాలనలో ఉన్న రాష్ట్రాలపై వివక్ష చూపిస్తున్నట్లు ఆరోపించారు.

# పెను విపత్తులపై పాలకుల మొద్దునిద్ర



మేఘ విస్ఫోటాలు, మెరుపు వరదలు.. ఇటీవలి కాలంలో తరచూ వినబడుతున్న మాటలివి. కుండపోత వర్షాల గురించే తప్ప, వీటి గురించి ఐదారేళ్ల కిందటి వరకూ ఎవరికీ అంతగా తెలియదంటే అతిశయోక్తి కాదు. హిమాలయ పర్వత ప్రాంతాల్లోనూ, దేశంలోని ఇతర పర్వత పంక్తుల్లోనూ ఈ మధ్యకాలంలో తరచూ చోటు చేసుకుంటున్న ఈ తరహా ప్రకృతి వైపరీత్యాలు వెన్నులో వణుకుపుట్టిస్తున్నాయి. మొన్న సంభవించిన మెరుపు వరదల్లో జమ్ము కశ్మీర్ లోని చిసోటీ అనే కుగ్రామం దాదాపు తుడిచిపెట్టుకుపోయింది. ఇప్పటికి 65మంది గల్లంతు కాగా, మరో వందమంది జాడ తెలియడం లేదు. ఇక్కడ మేఘ విస్ఫోటం జరిగిన సమయంలోనే, సరిహద్దులకు ఆవలివైపు పాకిస్తాన్ లోని ఖైబర్ ఫక్తుంఖ్వా ప్రావిన్స్ లో పది గ్రామాలను భారీ వరదలు ముంచెత్తాయి. మూడువందల మందికి పైగా వరదల్లో కొట్టుకుపోయారు. ఇల్లూవాకిలీ కోల్పోయి అధిక శాతం మంది నిరాశ్రయులయ్యారు. ఇదంతా జరగడానికి పది రోజుల ముందు ఉత్తర కాశీని సైతం మేఘ విస్ఫోటం వణికించింది. గంగోత్రికి వెళ్లే మార్గంలోని ధరాలీ అనే గ్రామాన్ని భారీ వర్షాలు ముంచెత్తాయి. యాభైమంది దుర్మరణం పాలు కాగా, వందలాది మంది జాడ ఇప్పటికీ తెలియలేదు. నేపాల్ కూడా తరచూ వర్షాలు, వరదలతో అతలాకుతలమవుతూ ఉండటం వింటూనే ఉన్నాం. సరిగ్గా ఏడాది క్రితం కేరళలోని వయనాడ్ లో పశ్చిమ కనుమలకు సమీపాన ఉన్న గ్రామాలపై కొండ చరియలు విరిగిపడి వందలాది మంది దుర్మరణం పాలైన సంఘటన గుర్తుండే ఉంటుంది. ఇదంతా చూస్తుంటే మంచుకొండలు, పర్వత పరిసర ప్రాంతాలు తరచూ మేఘవిస్ఫోటానికి, వరదలు, వర్షాల తాకిడికి గురవుతున్నట్లు అర్థమవుతుంది.దీనికంతటికీ కారణం వాతావరణ మార్పులేనని నిపుణులు చెబుతున్న మాటలు కొట్టిపారేయడానికి వీలు లేదు. అడవుల నరికివేత, పట్టణీకరణ పేరిట రోడ్లు, భవంతుల నిర్మాణం ఊపందుకోవడంతో ప్రకృతి సమతుల్యత దెబ్బతింటోంది.ఏదైనా ఒక ప్రాంతంలో గంట వ్యవధిలో వంద మిల్లీమీటర్లకు పైగా వర్షపాతం సంభవించడాన్ని మేఘ విస్ఫోటమని అంటున్నారు. నిజానికి ఈ తరహా కుంభవృష్టి హిమాలయ రాష్ట్రాలకు కొత్తేమీ కాదు. అయితే, ఇటీవలికాలంలో వాటి తీవ్రత, సంభావ్యత పెరగడమే ఆందోళనకరం. భారీ వర్షాలు కురవడానికి సముద్రాలు వేడెక్కడం, భూతాపం వంటి వాతావరణ మార్పులు కారణమవుతున్నాయి. హిందూ మహాసముద్రంలో చోటు చేసుకుంటున్న ఈ రకమైన మార్పుల వల్ల భారత్ సహా పాకిస్తాన్, బంగ్లాదేశ్, నేపాల్ తదితర దేశాలు తరచూ ప్రకృతి వైపరీత్యాలకు గురవుతున్నాయి.వరుసగా కొన్ని రోజులపాటు అసలు వర్షాలే లేకపోవడం, అకస్మాత్తుగా కొన్ని రోజులపాటు కుండపోత వర్షాలు కురవడం వంటి సంఘటనలకు భూతాపమే కారణమన్నది శాస్త్రవేత్తల అభిప్రాయం. వయనాడ్, ధరాలీ, చిసోటీ గ్రామాల్లో చోటు చేసుకున్న ప్రకృతి వైపరీత్యాలు ఎన్నికలు, ఓట్ల చోరీ తాజా రాజకీయ పరిణామాల చాటున మరుగున పడిపోతున్నాయి. ఒకదాని వెంట ఒకటిగా సంభవిస్తున్న ఈ పెను ఉత్పాతాలపై దృష్టి సారించి, శాశ్వత పరిష్కారం కనుగొనాలన్న చిత్తశుద్ధి రాజకీయ వర్గాలలో కరవవుతోంది. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టడం, మృతుల కుటుంబాలకు, క్షతగాత్రులకు నష్టపరిహారం ప్రకటిస్తే చాలునన్న ధోరణి పాలకులలో ప్రబలిపోతోంది. దేశవ్యాప్తంగా ఏయే ప్రాంతాల్లో కొండ చరియలు విరిగిపడే అవకాశం ఉందో కళ్లకు కడుతూ గతంలోనే ఇస్రో లాండ్ స్లైడ్ అట్లాస్ ఆఫ్ ఇండియా పేరిట డేటాబేస్ తయారు చేసింది.ఉపగ్రహాల ద్వారా అందుతున్న సమాచారమూ ప్రకృతి వైపరీత్యాల గురించి అప్రమత్తం చేస్తూనే ఉంది. వీటన్నింటినీ క్రోడీకరించి విపత్తుల నివారణ, నిర్వహణకు ఆయా రాష్ట్రప్రభుత్వాలతో కలసి విధివిధానాలను రూపొందించి, భవిష్యత్తులో మరింతమంది అమాయకులు బలికాకుండా కాపాడవలసిన బృహత్ బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉంది. ప్రకృతి వైపరీత్యాలకు మనం పగ్గం వేయలేకపోవచ్చు. కానీ, వాటి ఉధృతి పెరిగేందుకు దోహదపడుతున్న మానవ తప్పిదాలను అరికట్టడం మన చేతుల్లోనే ఉంది. వాతావరణ నిపుణులు, ఇస్రో, ఖగోళ శాస్త్రవేత్తలు, విపత్తు నిర్వహణ విభాగపు అధికారులతో సంప్రదింపులు జరిపి, హిమాలయాలు, దేశంలోని ఇతర పర్వత ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజల రక్షణకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలతో కలసి ఓ పథకాన్నిరూపొందించడం అత్యంత ఆవశ్యకం. లేనట్లయితే, ఇలాంటి పెను ఉత్పతాలకు భవిష్యత్తులో మరిన్ని వందలాదిమంది అమాయకులు బలయ్యే ప్రమాదం ఉంటుంది. తస్మాత్ జాగ్రత్త!




# నాగా ఒప్పందంపై తాత్సారం దేనికి

ఈశాన్య భారతంలోని నాగాలాండ్ లో తిరుగుబాటును పరిష్కరించేదిశగా 3015 ఆగస్టు 3న భారత ప్రభుత్వం, నేషనల్ సోషలిస్ట్ ఆఫ్ నాగలిమ్(ఇనాక్–మయినా) (ఎన్ఎస్ సిఎన్–ఐఎం) మధ్య సంతకాలు జరిగిన ఫ్రేమ్ వర్క్ ఒప్పందం ఓ చరిత్రాత్మక ముందడుగు. భారతదేశంలో చాలా దీర్ఘకాలం పాటు సాగిన అంతర్గత సంఘర్షణల్లో ఒకటైన దీనికి శాంతియుత, సమగ్ర పరిష్కారాన్ని వాగ్దానం చేస్తూ, స్వతంత్ర ప్రతిపత్తి, నాగా గుర్తింపు డుమాండ్ల ను పురిష్కరించడం ఈ ఒప్పందం లక్ష్యం. అయితే, ఈ ఫ్రేమ్ వర్క్ అగ్రమెంట్, 2019 ఆగస్టు 5న జమ్మూకశ్మీర్ లో ఆర్టికల్ 370 తో కలిపి అమలు కాకపోవడం, ప్రాంతీయ స్వయం ప్రతిపత్తి, ప్రత్యేక హెూదాతో కూడిన ఒప్పందాలను గౌరవించడంలో భారత ప్రభుత్వం నిబద్ధత పై ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి.ఈ వ్యాసం నాగా ఫ్రేమ్ వర్క్ ఒప్పందం లో చిక్కులు, దాని అమలులో లోపాలు, ఆర్టికల్ 370 రద్దుతో దాని సంబంధాన్ని చర్చిస్తున్నది. భారతదేశంలోని సమైక్యవాదం, నమ్మకం, ప్రాంతీయ ఆకాంక్షలపై దాని ప్రభావాలను పరిశీలిస్తుంది. నాగా ప్రజలు ప్రత్యేక చరిత్ర, గుర్తింపును గుర్తించడం, సార్వభౌమాధికారం కోసం డిమాండ్లతో 1940 నుంచి నాగా తిరుగుబాటు భారతదేశానికి ఓ ముఖ్యమైన సవాల్ గా నిలిచింది. అత్యంత ముఖ్య నాగా తిరుగుబాటు గ్రూప్ లలో ఒకటైన ఎన్ఎస్సిఎన్ –ఐఎంతో భారత ప్రభుత్వం శాంతి చర్చలు జరిపింది. ఇది ముసాయిదా ఒప్పందంతో ముగిసింది. ఒప్పందంపై అట్టహాసంగా సంతకం చేశారు. ప్రధాని మోదీ దీనిని నాగాలాండ్ , విస్తృత ఈశాన్య ప్రాంతాలలో శాంతి, అభివృద్ధికి మార్గం సుగమం చేసే ఒక మైలురాయిగా అభివర్ణించారు.ఈ ముసాయిదా ఒప్పందం నాగాల ప్రత్యేక చరిత్ర, ఉనికిని గుర్తించింది. భాగస్వామ్య సార్వభౌమాధికారం ఆధారంగా, భారత ప్రభుత్వం, నాగా ప్రజల మధ్య పరస్పర సంబందాన్ని ఏర్పరచడానికి ప్రయత్నించింది. ఈ ఒప్పందం లోని కచ్చితమైన వివరాలు బహిర్గతం కాలేదు. ముఖ్యమైన డిమాండ్లలో స్వయంప్రతిపత్తి, ప్రత్యేక నాగా రాజ్యాంగం, జెండా, నాగాలాండ్, మణిపూర్, అసోం, అరుణాచల్ ప్రదేశ్ లోని నాగా నివాస ప్రాంతాలను ఒకే పరిపాలనా సంస్థగా ఏకీకృతం చేయడం, ఉన్నాయి. దీనిని తరచుగా గ్రేటర్ నాగలిమ్ అని పిలుస్తారు. ఈ ఒప్పందం అహింస, నాగా ప్రజల ఆకాంక్షలను గౌరవించడానని కూడా వాగ్దానం చేసింది. ఒప్పందంపై ఎన్నోఆశలు ఉన్నా,దాని అమలులో పురోగతి నత్తనడకన సాగింది.

# మానవ చరిత్రలో ఒక అద్భుత యానం

జాతీయ విమాన యాన దినోత్సవం ప్రతి సంవత్సరం ఆగస్టు 19న ఘనంగా జరుపుకుంటారు. మానవ చరిత్రలో అత్యద్భుతమైన విప్లవ ఘట్టాల్లో ఒకటైన గగన యానం సాధనకు గుర్తుగా, విమాన యాన రంగంలో మార్గదర్శకుల కృషిని స్మరించుకునేందుకు ఈ రోజు ప్రత్యేకంగా నిలుస్తుంది. రైట్ బ్రదర్స్ 1903 డిసెంబర్ 17న తొలి విజయవంతమైన యాంత్రిక విమానాన్ని ఆకాశంలో ఎగరవేయడం ద్వారా మానవ కలలకు రెక్కలు వచ్చాయి. ఆర్విల్లే రైట్ జన్మదినం ఆగస్టు 19 కావడంతోనే అమెరికా అధ్యక్షుడు ఫ్రాంక్లిన్ డి. రూజ్వెల్ట్ 1939లో ఈ రోజును విమానయాన దినోత్సవంగా ప్రకటించారు. అప్పటి నుంచి ప్రపంచవ్యాప్తంగా విమానయాన రంగం సాధించిన పురోగతిని గుర్తు చేసుకుంటూ ఈ రోజును జరుపు కుంటున్నారు. భారతీయ సంస్కృతిలో గగనయాన భావన పూర్వం నుంచే ఉంది.రామాయణం లోని పుష్పక విమానం, మహాభారతం లోని దివ్య రథాలు మన పూర్వికుల ఊహా శక్తిని ప్రతిబింబిస్తాయి. శాస్త్రీయ యుగంలో ఆ కలలు వాస్తవ రూపం దాల్చాయి. భారత దేశంలో విమానయాన చరిత్ర 1911 ఫిబ్రవరి 18న అలహాబాద్ నుండి నైనికి పంపిన పోస్టల్ మెయిల్తో ప్రారంభమైంది. ఆ తర్వాత 1932 అక్టోబర్ 15న జె.ఆర్.డి. టాటా తన డీహావిలాండ్ పూసా–38 విమానం నడిపి కరాచీ నుండి మద్రాస్ వరకు పోస్టు, ప్రయాణికులను రవాణా చేయడం ద్వారా భారతీయ పౌర విమానయాన రంగానికి నూతన దారులు తీశారు. ఆయన ప్రారంభించిన టాటా ఎయిర్లైన్స్ తరువాత ఎయిర్ ఇండియాగా మారి దేశ గౌరవానికి ప్రతీకగా నిలిచింది. జె.ఆర్.డి. టాటా అందుకే భారతీయ పౌర విమానయాన పితామహుడిగా చిరస్థాయిగా గుర్తింపు పొందారు. స్వాతంత్ర్యం తరువాత భారత ప్రభుత్వం 1953లో ఎయిర్లైన్స్ జాతీయీకరణ చేసి ఎయిర్ ఇండియా ఇంటర్నేషనల్, ఇండియన్ ఎయిర్లైన్స్ను ఏర్పాటు చేసింది.1990ల ఆర్థిక స్వేచ్ఛా విధానాల తరువాత ప్రైవేట్ రంగానికి అవకాశం లభించడంతో జెట్ ఎయిర్వేస్, సహారా, కింగ్ఫిషర్, స్పైస్ జెట్, ఇండిగో, విస్తారా వంటి విమానయాన సంస్థలు రంగప్రవేశం చేశాయి. ప్రస్తుతం ఇండిగో



సంస్థ 60 శాతం మార్కెట్ వాటాతో భారత గగనంలో అగ్ర స్థానంలో నిలిచింది. దేశవ్యాప్తంగా ప్రస్తుతం 148 ఆపరేషనల్ విమానాశ్ర యాలు ఉన్నాయనే గణాంకం ఈ రంగం విస్తృతతను తెలియజేస్తుంది. ఢిల్లీ ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం, ముంబై ఛత్రపతి శివాజీ మహారాజ్ విమానాశ్రయం, బెంగళూరు కేమ్పేగౌడ, హైదరాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయాలు ప్రపంచస్థాయి సౌకర్యాలను కలిగి దేశ గర్వంగా నిలుస్తున్నాయి. 2017లో ప్రారంభమైన ఉడాన్ పథకం ద్వారా చిన్న పట్టణాలు, దూరప్రాంతాలు కూడా గగనతల రవాణాతో అనుసంధానమవడం సామాన్య ప్రజలకు విమాన ప్రయాణం అందుబాటులోకి తెచ్చింది. ఇప్పటివరకు 500కి పైగా కొత్త మార్గాలు ప్రారంభమైనట్లు ప్రభుత్వ గణాంకాలు చెబుతున్నాయి.రక్షణ రంగంలోనూ విమాన శక్తి భారత భద్రతకు కంచుకోటగా నిలిచింది. 1932లో స్థాపించబడిన భారత వైమానిక దళం స్వాతంత్ర్యం తరువాత అనేక యుద్ధాల్లో కీలక పాత్ర పోషించింది. 1965, 1971 యుద్ధాల్లోనూ, 1999 కార్గిల్ ఘర్షణలోనూ వాయుసేన ప్రదర్శించిన ధైర్య సాహసాలు చరిత్రలో నిలిచి పోయాయి. నేడు టెజాస్ వంటి స్వదేశీ యుద్ధ విమానాలతో పాటు సుఖోయ్–30 ఎంఎంకేఐ, రాఫేల్ వంటి ఆధునిక యంత్రాలు భారత రక్షణ శక్తికి బలాన్నిస్తున్నాయి. అంతరిక్ష పరిశోధనలోనూ విమాన శాస్త్రం పునాదిగా నిలిచింది. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) రూపకల్పన చేసిన ఉపగ్రహ ప్రయోగాలు, చాంద్రయాన్, మంగళయాన్ విజయాలు ప్రపంచ దృష్టిని ఆకర్షించాయి. త్వరలో జరగబోయే గగనయాన్ మిషన్ ద్వారా భారతీయులు అంతరిక్షంలో అడుగు పెట్టబోతున్న సందర్భం విమానయాన దినోత్సవానికి మరింత విశిష్టతనిస్తోంది.

# 2024 ఫైనల్లో బౌండరీ రోప్ జరిపారు

**● అంబటి రాయుడు సంచలన ఆరోపణలు**




గతేడాది జరిగిన టీ20 ప్రపంచకప్ 2024 ఫైనల్లో టీమిండియా విజేతగా నిలిచింది. సౌతాఫ్రికాతో ఉత్కంఠగా సాగిన ఫైనల్లో సూర్యకుమార్ యాదవ్ స్టన్నింగ్ క్యాచ్‌తో చిరస్మరణీయ విజయాన్నందుకుంది. 11 ఏళ్ల ఐసీసీ టైటిల్ నిరీక్షణకు రోహిత్ సేన తెరదించింది. అయితే బౌండరీ లైన్‌పై సూర్య పట్టిన మ్యాచ్ విన్నింగ్ క్యాచ్‌పై అప్పట్లో తీవ్ర దుమారం రేగింది. అది క్లియర్ సిక్స్ అని కొందరంటే.. ఔట్ అని మరికొందరు కామెంట్ చేశారు. ఇంకొందరు బౌండరీ రోప్ జరిపారని ఆరోపించారు. సరిగ్గా ఏడాది తర్వాత ఈ క్యాచ్ వెనుక ఉన్న మిస్టరీని టీమిండియా మాజీ క్రికెటర్ అంబటి రాయుడు వెల్లడించాడు.ఆ ఫైనల్ మ్యాచ్‌కు అంబటి రాయుడు కామెంటేటర్‌గా వ్యవహరించాడు. తాజాగా ఓ పాడ్ కాస్ట్ ఇంటర్వ్యూలో సూర్య క్యాచ్‌పై రాయుడు స్పందించాడు. కామెంటేటర్ల సౌకర్యం కోసం బ్రాడ్ కాస్టర్స్ సిబ్బంది బౌండరీ లైన్ జరిపారని చెప్పాడు.'ఆ ఫైనల్ మ్యాచ్ బ్రేక్ సమయంలో వరల్డ్ ఫీడ్ కామెంటేటర్ల సౌకర్యం కోసం బౌండరీ రోప్‌ను వెనక్కి జరిపి ఒక కుర్చీ, స్క్రీన్ ఏర్పాటు చేశారు. మ్యాచ్ తిరిగి ప్రారంభమయ్యేముందు కుర్చీ, స్క్రీన్ తీసేసిన సిబ్బంది రోప్‌ను తిరిగి సెట్ చేయడం మర్చిపోయారు. అలా ఎవరికి తెలియకుండానే బౌండరీ సైజ్ పెరిగిపోయింది. ఈ విషయాన్ని మేం కామెంట్రీ బాక్స్ నుంచి గమనించాం. అదంతా దేవుడి ప్లాన్‌లా అనిపించింది.బౌండరీ లైన్ జరపకుండా ఉంచితే మాత్రం సూర్య పట్టిన ఆ క్యాచ్ సిక్స్ అయ్యేదా అంటే కచ్చితంగా చెప్పలేను. ఎందుకంటే సూర్య ఇంకాస్త ముందు నుంచి పరుగెత్తి క్యాచ్ పట్టేవాడేమో. ఏది ఏమైనా సూర్య పట్టిన క్యాచ్ విషయంలో ఎలాంటి సందేహం అక్కర్లేదు. అది క్లియర్ క్యాచ్. ఆ రోజు లక్ భారత్‌వైపు ఉంది.'అని రాయుడు చెప్పుకొచ్చాడు. ప్రపంచకప్ విజయానంతరం వివాదాస్పదంగా మారిన ఈ క్యాచ్‌పై రాయుడి మాటలతో క్లారిటీ వచ్చేసింది. డేవిడ్ మిల్లర్ కొట్టిన భారీ షాట్‌ను సూర్య బౌండరీ లైన్‌పై అందుకున్నాడు. ఈ క్యాచ్ మ్యాచ్‌ను భారత్‌వైపు మలుపు తిప్పింది.

# ప్రసిధ్ కృష్ణ విషయంలో నిర్ణయాలు కరెక్ట్ కాదు

**● గంభీర్, మోర్కెల్ పై భరత్ అరుణ్ సీరియస్**

టీమ్ హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ , బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ పై టీమిండియా మాజీ బౌలింగ్ కోచ్ భరత్ అరుణ్ సీరియస్ అయ్యాడు. ఇంగ్లాండ్ సిరీస్‌లో పేసర్ ప్రసిధ్ కృష్ణ విషయంలో టీమ్ మేనేజ్‌మెంట్ తీసుకున్న నిర్ణయాలు కరెక్ట్ కాదని విమర్శించాడు. ప్రసిధ్ కృష్ణ తన బౌలింగ్ లెంగ్త్‌ను మార్చుకుని, బాగా బౌలింగ్ చేస్తున్న టైమ్‌లోనే అతన్ని పక్కనపెట్టేశారని అభిప్రాయపడ్డాడు. ఈ నిర్ణయంతో అతని రిథమ్ పోయిందని, గ్రోత్ ఆగిపోయిందని భరత్ అరుణ్ అసహనం వ్యక్తం చేశాడు. ఇంగ్లాండ్‌తో ఆడిన అండర్సన్- టెండూల్కర్ సిరీస్‌లో ప్రసిధ్ ఐదు టెస్టుల్లో మూడింటిలో ఆడి 14 వికెట్లు తీశాడు. కానీ, స్టార్టింగ్ మాత్రం చాలా టఫ్‌గా సాగింది. హెడింగ్లీలో జరిగిన ఫస్ట్ టెస్టులో, ప్రసిధ్ ఎక్కువగా షార్ట్ బాల్స్ వేసి, ఓవర్‌కు ఐదుకు పైగా రన్స్ ఇచ్చేశాడు. ఆ మ్యాచ్ ఇండియా ఓడిపోయింది. ఆ మ్యాచ్ తర్వాత, ఇంగ్లాండ్ కండిషన్స్‌లో గుడ్-లెంగ్త్ బాల్స్ వేయాలని అతనికి క్లియర్‌గా చెప్పినట్టు అరుణ్ గుర్తుచేశాడు. షాకింగ్ విషయం ఏంటంటే, నెక్స్ట్ మ్యాచ్‌లోనే ప్రసిధ్ తన లెంగ్త్‌ను మార్చుకుని, కంట్రోల్‌తో బౌలింగ్ చేయడం స్టార్ట్ చేశాడు. సరిగ్గా అదే టైమ్‌లో అతన్ని డ్రాప్ చేశారు.బుమ్రా టీమ్‌లోకి రీ-ఎంట్రీ ఇచ్చినప్పుడు, ఎవరో ఒకరు తప్పుకోవాల్సిందేనని అరుణ్ ఒప్పుకున్నాడు. కానీ, లార్డ్స్‌లో తీసుకున్న నిర్ణయమే అతనికి నచ్చలేదు. అప్పుడప్పుడే ఫామ్ అందుకుంటున్న ప్రసిధ్ కృష్ణను పక్కనపెట్టి, డెబ్యూ ప్లేయర్ అన్షుల్ కంబోజ్‌ను టీమ్‌లోకి తీసుకున్నారు. ఆ టెస్టులో ఇండియా 22 రన్స్‌తో ఓడిపోయింది. గంటకు 140 కి.మీ స్పీడ్‌తో బౌలింగ్ చేసే ఒక బౌలర్, కరెక్ట్ లెంగ్త్ అందుకున్నప్పుడు, అతన్ని ఎంకరేజ్ చేయాలి గానీ, బెంచ్‌కి పరిమితం చేయడం ఏంటని అరుణ్ క్వశ్చన్ చేశాడు."మీరు గేమ్‌కు కాదు, ప్లేయర్‌కు, అతని మైండ్‌సెట్‌కు కోచింగ్ ఇవ్వాలి" అని అరుణ్ స్ట్రాంగ్‌గా చెప్పాడు. ఒక ఫాస్ట్ బౌలర్‌కు పిచ్, కండిషన్స్ ఎలా ఉన్నాయో అర్థమయ్యాక, అతనికి బ్యాకప్‌గా ఉండాలి. ముఖ్యంగా, ఒక మిస్టేక్‌ను సరిదిద్దుకున్నాక అతన్ని టీమ్ నుంచి తీసేస్తే, అది అతని కాన్ఫిడెన్స్‌ను దెబ్బతీయడమే కాకుండా, లెర్నింగ్ కర్వ్‌ను కూడా పాడు చేస్తుందని అరుణ్ చెప్పుకొచ్చాడు.సిరీస్ డిసైడ్ చేసే ఓవల్ టెస్టులో ప్రసిధ్‌ను మళ్లీ టీమ్‌లోకి తీసుకోగా, ఆ మ్యాచ్‌లో అతను చెలరేగిపోయాడు. మ్యాచ్ మొత్తంలో 8 వికెట్లు పడగొట్టి, సిరాజ్‌తో కలిసి ఇంగ్లాండ్ బ్యాటింగ్‌ను కుప్ప కూల్చేశాడు. ఈ పెర్ఫార్మెన్స్‌తో ఇండియా సెన్సేషనల్ విక్టరీ కొట్టి సిరీస్‌ను లెవెల్ చేసింది. దీంతో, అరుణ్ చెప్పిన మాటలు 100% కరెక్ట్ అయ్యాయి. సరైన టైమ్‌లో నమ్మకం పెట్టి ఉంటే, ప్రసిధ్ ఈ ఫామ్‌ను ఎప్పుడో అందుకునేవాడు.అయితే, అరుణ్ కామెంట్స్ ప్రసిధ్ టాలెంట్‌ను క్వశ్చన్ చేసేవి కాదు. "గంటకు 140 కి.మీ స్పీడ్‌తో కన్సిస్టెంట్‌గా బౌలింగ్ చేసే ఏ బౌలర్‌కైనా టాలెంట్ ఉంటుంది" అని క్లారిటీ ఇచ్చాడు. ప్రాబ్లమ్ అతని ఎబిలిటీతో కాదు, ఇంగ్లాండ్ కండిషన్స్‌లో సరైన లెంగ్త్ ఎంచుకోవడంలోనే వచ్చింది. అది కోచింగ్ ద్వారా ఈజీగా సెట్ చేయొచ్చని, దానికోసం అతన్ని డ్రాప్ చేయాల్సిన అవసరం లేదని అరుణ్ స్పష్టం చేశాడు.



# షఫాలీ వర్మకు దక్కని అవకాశం

**● వరల్డ్ కప్ జట్టు ప్రకటించిన బీసీసీఐ**

ఈ ఏడాది జరగనున్న మహిళల ప్రపంచకప్ కోసం టీమ్‌ఇండియా సభ్యుల పేర్లను ప్రకటించింది భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ). స్వదేశంలో జరగనున్న ఈ టోర్నీకి 15 మంది సభ్యులతో కూడిన జట్టును కూర్పు చేసింది. ఈ జట్టుకు హర్మన్‌ప్రీత్ కౌర్ కెప్టెన్ కాగా.. స్మృతి మంధాన వైస్ కెప్టెన్‌గా వ్యవహరిస్తారు. అయితే ఈ టీమ్‌లో స్టార్ బ్యాటర్ షఫాలీ వర్మకు అవకాశం దక్కకపోవడం గమనార్హం. ఇటీవల ముగిసిన ఆస్ట్రేలియా పర్యటనలో షఫాలీ ఇండియా %ూ% జట్టులో భాగమైంది. కానీ ఆమె ఆడిన గత మూడు వన్డే మ్యాచ్‌లతో సహా ఆరు వైట్-బాల్ మ్యాచ్‌లలో పెద్దగా ఆకట్టుకోలేకపోయింది. దీంతో షఫాలీ వర్మను పక్కన పెట్టనట్లు తెలుస్తోంది. అయితే టీమ్ విషయానికొస్తే.. అంచనాలకు తగ్గట్టుగానే జట్టు కూర్పు జరిగినట్లు తెలుస్తోంది. అందరూ ఆశ్చర్యకరంగా భావించే పెద్దపెద్ద మార్పులేవి జరగలేదు. ఆల్ రౌండర్ అమన్‌జోత్ కౌర్ ప్రస్తుతం గాయపడి బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (%జశీజు%)లో కోలుకుంటోంది. ఆస్ట్రేలియాతో జరిగే వన్డే సిరీస్‌కు ఆమెను ఎంపిక చేయలేదు. వరల్డ్ కప్ కోసం ఆమె ఫిట్ గా అవుతుందని భావిస్తున్నట్లు కెప్టెన్ హర్మన్ ప్రీత్ సింగ్ చెబుతోంది. మహిళల ప్రపంచకప్ కోసం ఎంపిక చేసిన టీమ్‌ఇండియా జట్టు ఇదే. హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన (వైస్ కెప్టెన్), ప్రతికా రావల్, హర్లీన్ డియోల్, దీప్తి శర్మ, జెమిమా రోడ్రిగ్స్, రేణుకా సింగ్ ఠాకూర్, అరుంధతి రెడ్డి, రిచా ఘోష్ (వికెట్ కీపర్), క్రాంతి గౌడ్, అమంజోత్ కౌర్, రాధా యాదవ్, శ్రీ చరణి, యాస్తిక భాటియా (వికెట్ కీపర్), స్నేహ్ రాణా.రిజర్వ్ ప్లేయర్స్: తేజల్ హసబ్నిస్, ప్రేమా రావల్, ప్రియా మిశ్రా, ఉమా చెత్రీ, మిన్ను మణి, సయాలి సత్ఘారే. ప్రపంచ కప్‌తో పాటు ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్ కోసం భారత మహిళా జట్టును కూడా ప్రకటించింది బీసీసీఐ. అయితే ప్రపంచకప్ జట్టుతో పోలిస్తే ఆస్ట్రేలియా సిరీస్‌లో జట్టులో ఒకేఒక్క మార్పు జరిగింది. సయాలి సత్ఘారే ఈ సిరీస్ కోసం జట్టులో చేర్చారు. ఆస్ట్రేలియా సిరీస్ కోసం ఎంపిక చేసిన భారత జట్టు: హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన (వైస్ కెప్టెన్), ప్రతీకా రావల్, హర్లీన్ డియోల్, దీప్తి శర్మ, జెమీమా రోడ్రిగ్స్, రేణుకా సింగ్ ఠాకూర్, అరుంధతీ రెడ్డి, రిచా ఘోష్ (వికెట్ కీపర్), క్రాంతి గౌడ్, సయాలీ చారియా సతారే (వికెట్ కీపర్), స్నేహ రానా.


# తిరిగి జట్టులోకి వచ్చిన జస్ప్రీత్ బుమ్రా

**శ్రేయాస్ అయ్యర్‌కు సెలక్టర్లు మొండిచేయి**

**వైస్ కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ ఎంపిక**

**ఆసియా కప్‌కు భారత జట్టు ప్రకటన**

ఆసియా కప్ 2025 టోర్నీకి బీసీసీఐ సెలక్షన్ కమిటీ టీమ్‌ను ప్రకటించింది. యూఏఈ వేదికగా సెప్టెంబర్ 9వ తేదీ నుంచి ఆసియా కప్ ప్రారంభంకానుంది. టీ20 ఫార్మాట్‌లో జరుగుతున్న ఈ టోర్నీకి ఎంతో ఉత్కంఠ తరువాత టీమ్‌ను ఎంపిక చేశారు. ముంబైలో వాతావరణం సరిగా లేకపోవడంతో టీమ్ ఎంపిక ఆలస్యమైంది. టెస్ట్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌కు జట్టులో చోటు కల్పిస్తూ.. వైస్ కెప్టెన్‌గా ఎంపిక చేశారు. ఐపీఎల్‌లో అదరగొట్టిన శ్రేయాస్ అయ్యర్‌కు సెలక్టర్లు షాకిచ్చారు. కచ్చితంగా టీమ్‌లో ఉంటాడని భావించిన యశస్వి జైస్వాల్‌ను కూడా పక్కనపెట్టారు. జైస్వాల్‌ను స్టాండ్ బై ప్లేయరగా ఎంపిక చేశారు. జితేష్ శర్మ రెండో వికెట్ కీపర్‌గా ఎంపికయ్యాడు. జస్ప్రీత్ బుమ్రా తిరిగి జట్టులోకి వచ్చాడు. ఇంగ్లాండ్‌తో టెస్ట్ సిరీస్‌లో అదరగొట్టిన సిరాజ్ పేరును కూడా పరిగణలోకి తీసుకోలేదు. జైస్వాల్‌తోపాటు ప్రసిద్ధ్ కృష్ణ, ధ్రువ్ జురెల్, రియాన్ పరాగ్, వాషింగ్టన్ సుందర్‌ను ఎంపిక చేశారు.ఈ టోర్నీ మొదట భారత్ వేదికగా జరగాల్సి ఉంది. అయితే భారత్-పాకిస్థాన్ దేశాల మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తతల కారణంగా యుఎఈకి మార్చారు. డిఫెండింగ్ ఛాంపియన్స్ భారత్ సెప్టెంబర్ 10న దుబాయ్‌లో యూఏఈతో పోరుతో ఆసియా కప్ వేట ప్రారంభిస్తుంది. మూడు రోజుల తర్వాత అదే వేదికపై పాకిస్థాన్‌తో తలపడుతుంది. ఆసియా కప్‌కు టీమిండియా జట్టు: సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్ (వైస్ కెప్టెన్), అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, అక్షర్ పటేల్, జితేష్ శర్మ, జస్ప్రీత్ బుమ్రా, వరుణ్ చకరవర్తి. అర్ష్‌దీప్ సింగ్, కుల్దీప్ యాదవ్, సంజూ శాంసన్, హర్షిత్ రాణా, రింకూ సింగ్.




# శ్రేయస్ అయ్యర్ తప్పిదం లేదు

**● అగార్కర్ ఆసక్తికర వ్యాఖ్యలు**

టీమిండియా వెటరన్ బ్యాటర్స్ శ్రేయస్ అయ్యర్‌కు చోటు దక్కలేదు. ఐపీఎల్ 2025లో మెరుగైన ప్రదర్శన చేసినా.. అతనికి అవకాశం ఇవ్వకపోవడం అందర్నీ ఆశ్చర్యపరిచింది. ఇదే విషయాన్ని అగార్కర్‌ను ప్రశ్నించగా.. ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.అయ్యర్‌కు భారత టీ20 జట్టులో చోటు లేదని, అతని కోసం ఎవర్నీ తప్పించాలని ప్రశ్నించాడు. ఈ విషయంలో శ్రేయస్ అయ్యర్ తప్పిదం లేదని, తమ తప్పు కూడా లేదన్నాడు. జట్టులోకి 15 మంది ఆటగాళ్లను మాత్రమే ఎంపిక చేయగలమన్నాడు. 'శ్రేయస్ అయ్యర్, యశస్వి జైస్వాల్‌లు తప్పని పరిస్థితుల్లో జట్టులో చోటు కోల్పోవాల్సి వచ్చింది. యశస్వి జైస్వాల్ అవకాశం కోసం వేచి చూడటం దురదృష్టకరం. అభిషేక్ శర్మ ఓపెనర్‌గా అద్భుత ప్రదర్శన కనబరుస్తున్నాడు. అంతేకాకుండా అతని వల్ల టీమిండియాకు ఎక్స్‌ట్రా బౌలింగ్ ఆప్షన్ లభిస్తోంది. శ్రేయస్ అయ్యర్ పరిస్థితి కూడా దురదృష్టకరమే. శ్రేయస్ అయ్యర్ కోసం జట్టులో ఎవర్నీ తప్పించాలి మీరే చెప్పండి ఈ విషయంలో శ్రేయస్ అయ్యర్ తప్పిదం లేదు. అదే సమయంలో మా తప్పు కూడా లేదు. మేం కేవలం 15 మంది ఆటగాళ్లను మాత్రమే ఎంపిక చేయగలం. ప్రస్తుత పరిస్థితుల్లో శ్రేయస్ అయ్యర్ తన అవకాశం కోసం ఎదురు చూడాల్సిందే.'అని అగార్కర్ చెప్పుకొచ్చాడు. మరోవైపు సంజూ శాంసన్ గురించి మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశాడు. 'టీ20 జట్టును ఎంపిక చేసేటప్పుడు ఐపీఎల్ ప్రదర్శనలను కూడా పరిగణలోకి తీసుకోవాల్సి ఉంటుంది. కొన్ని టెస్ట్ సిరీస్‌ల కారణంగా.. టీ20ల్లో చాలా మంది ఆటగాళ్లు ఆడాల్సి వచ్చింది. దాంతో టెస్ట్ క్రికెట్ ఆడే ఆటగాళ్ల టీ20 సామర్థ్యం తగ్గినట్లు కాదు. శుభ్‌మన్ గిల్, యశస్వి జైస్వాల్‌లు టీ20 ఫార్మాట్‌కు అందుబాటులో లేనప్పుడు సంజూ శాంసన్, అభిషేక్ ఓపెనర్లుగా బరిలోకి దిగారు. అభిషేక్ అద్భుతమైన ప్రదర్శన తనను పక్కన పెట్టలేని పరిస్థితిని తీసుకొచ్చాడు. అంతేకాకుండా అతని ద్వారా టీమిండియాకు అదనపు బౌలింగ్ ఆప్షన్ లభిస్తోంది. టీ20 ప్రపంచకప్ తర్వాత శ్రీలంక వేదికగా జరిగిన టీ20 సిరీస్‌లో శుభ్‌మన్ గిల్ వైస్ కెప్టెన్‌గా ఉన్నాడు. ఇప్పుడు అతను అందుబాటులో ఉండటంతో జట్టులోకి తీసుకున్నాం. సెలెక్షన్ కమీటీగా 15 మందిని ఎంపిక చేయడం మా పని. బ్యాటింగ్ లైనప్ ఎంచుకోవడం టీమిండియా మేనేజ్‌మెంట్ తలనొప్పి. టీ20 క్రికెట్‌లో భారత్‌కు చాలా డెప్త్, ఆప్షన్స్ ఉన్నాయి.'అని చెప్పుకొచ్చాడు. అగార్కర్ కామెంట్స్‌ను బట్టి చూస్తే శుభ్‌మన్ గిల్ ఓపెనర్‌గా బరిలోకి దిగుతాడనిపిస్తోంది. అదే జరిగితే సంజూ శాంసన్ బెంచ్‌కే పరిమితమయ్యే అవకాశాలు ఉన్నాయి.



# భారత క్రికెట్‌లో కోహ్లీది మరో స్థాయి!

భారత క్రికెట్ చరిత్రలో విరాట్ కోహ్లీ ఒక అసాధారణ వ్యక్తిత్వమని, ఒక అద్భుతమని మాజీ టీమ్‌ఇండియా క్రికెటర్ అంబటి రాయుడు ప్రశంసించాడు. విరాట్ కోహ్లీకి నైపుణ్యంతో పాటు, ఫిట్‌నెస్ అదనపు బలమని అతడు కొనియాడాడు. ఈ మేరకు పాడ్‌కాస్ట్‌లో పలు వ్యాఖ్యలు చేశాడు. ప్రస్తుతం అవి సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.విరాట్ కోహ్లీ టీమ్‌ఇండియా కోసం ఎంతో చేశాడు. అతడిలా మరెవ్వరూ చేయలేదు. భారత జట్టు రాబోయే వందేళ్లలో ఆధిపత్యం చెలాయించేలా బాటలు వేశాడు. అతడికి ఎంతో నైపుణ్యం ఉంది. దాంతోపాటు చక్కటి ఫిట్‌నెస్ అతడి సొంతం. ఫిజికల్‌గా ఫిట్‌గా ఉంటే మానసికంగా కూడా బలంగా తయారవుతారు. ఇది క్రికెట్‌కు ఎంతో అవసరం. కోహ్లీ కేవలం మంచి బ్యాటర్ మాత్రమే కాదు. ఫిట్‌నెస్ విషయంలో అతడో మార్గదర్శి. అతడి వల్లే ఫిట్‌నెస్‌లో భారత జట్టు అత్యున్నత ప్రమాణాలను అందుకుంది. టాలెంట్ ఉన్న ప్రతి ఆటగాడికి ఫిట్‌నెస్‌ను జోడించడం ద్వారా టీమ్ ఇండియా నాణ్యత మరింత మెరుగైంది" అని అన్నాడు.



కోహ్లీని ప్రశంసించిన రాయుడు, అతని టెస్టు రిటైర్మెంట్‌పై మాత్రం నిరాశ వ్యక్తం చేశాడు. "నా అభిప్రాయం ప్రకారం కోహ్లీ రిటైర్మెంట్ తీసుకోవడం చాలా తొందరపాటు నిర్ణయం. అతడు కచ్చితంగా ఇంకా ఆడాల్సింది. ముఖ్యంగా ఇంగ్లాండ్ సిరీస్‌లో అతడు ఉండాల్సింది. ఇంకా చాలా మ్యాచ్‌లు ఆడాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే, ఫిట్‌నెస్ పరంగా చూసుకుంటే టీమ్ ఇండియాలో సగం మంది ఆటగాళ్లు కూడా అతడంత ఫిట్‌గా లేరు" అని రాయుడు తెలిపాడు.అదే సమయంలో, కోహ్లీ వ్యక్తిగత ఆనందమే తాను కూడా కోరుకుంటున్నానని తెలిపాడు. "కొన్నిసార్లు ప్రజలు భావిస్తారు, వందల సెంచరీలు కొట్టాడని, కోట్ల రూపాయలు సంపాదించాడని అందుకే సంతోషంగా ఉంటాడని. కానీ నిజంగా మనసారా సంతోషంగా ఉండటం వేరే విషయం. నేను కోరుకునేది అతడు ఎప్పుడూ సంతోషంగా ఉండాలని మాత్రమే" అని తెలిపాడు.అంబటి రాయుడు తన కెరీర్‌లో ఎక్కువ భాగం విరాట్ కెప్టెన్సీ కిందే ఆడారు. 55 వన్డేలు, ఆరు టీ20లు ఆడిన రాయుడు, చెన్నై సూపర్ కింగ్స్ , ముంబై ఇండియన్స్ తరఫున ఐపీఎల్‌లోనూ మంచి గుర్తింపు పొందారు. అందుకే కోహ్లీపై ఆయన కామెంట్స్‌కు ప్రత్యేక ప్రాధాన్యం లభిస్తోంది.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

## మెగాస్టార్ చిరంజీవి 'స్టాలిన్' రీ రిలీజ్ ట్రైలర్ విడుదల



మెగాస్టార్ చిరంజీవి కెరీర్‌లో ప్రత్యేకంగా నిలిచిన చిత్రాల్లో ఒకటైన 'స్టాలిన్' మళ్లీ థియేటర్లలో సందడి చేసేందుకు సిద్ధమైంది. చిరంజీవి పుట్టినరోజును పురస్కరించుకుని ఈ చిత్రాన్ని ఆగస్టు 22న 4%ఖ% టెక్నాలజీతో రీ-రిలీజ్ చేయనున్నారు. ఈ నేపథ్యంలో, చిత్ర బృందం మంగళవారం 'స్టాలిన్' 4%ఖ% రీ-రిలీజ్ ట్రైలర్‌ను విడుదల చేసింది. ప్రస్తుతం ఈ ట్రైలర్ సోషల్ మీడియాలో మెగా అభిమానుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతోంది. 2006లో ప్రముఖ దర్శకుడు ఏఆర్ మురుగదాస్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం అప్పట్లో బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకుంది. ఒక మంచి సామాజిక సందేశానికి యాక్షన్, ఎమోషన్స్ జోడించి మురుగదాస్ ఈ చిత్రాన్ని అద్భుతంగా తెరకెక్కించారు. ఇందులో చిరంజీవి నటన, ఆయన పలికిన శక్తివంతమైన సంభాషణలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. తాజాగా విడుదలైన 4%ఖ% ట్రైలర్‌లో ఆ పదునైన డైలాగులు, యాక్షన్ సన్నివేశాలు మరోసారి అభిమానులను అలరిస్తున్నాయి. ఈ చిత్రాన్ని చిరంజీవి సోదరుడు నాగబాబు నిర్మించగా, త్రిష కథానాయికగా నటించారు. ప్రకాశ్ రాజ్, ఖుష్బూ కీలక పాత్రల్లో కనిపించి మెప్పించారు. సందేశాత్మక చిత్రం కావడంతో పాటు, చిరంజీవి మార్క్ నటనతో ఈ సినిమా కుటుంబ ప్రేక్షకులకు కూడా చేరువైంది. రీ-రిలీజ్ సందర్భంగా మెరుగుపరిచిన సాంకేతిక నాణ్యతతో 'స్టాలిన్' చిత్రాన్ని మరోసారి వెండితెరపై చూసేందుకు ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ రీ-రిలీజ్ కూడా మంచి వసూళ్లు సాధించే అవకాశం ఉందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## కమల్, రజనీలతో లోకేశ్ మల్టీస్టార్టర్ మూవీ




కూలీ సినిమాతో సూపర్ హిట్‌ని అందుకున్న దర్శకుడు లోకేష్ కనగరాజ్ మరో క్రేజీ ప్రాజెక్ట్‌ని ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు- తెలుస్తుంది. ఇప్పటికే నటుడు కార్తీతో ఖైదీ 2 సినిమాను లైన్‌లో పెట్టిన లోకేష్.. ఈ సినిమా కంటే ముందే మరో బిగ్ ప్రాజెక్ట్‌ను తెరకెక్కించబోతున్నాడని సమాచారం. సూపర్ స్టార్ రజనీకాంత్, లోకనాయకుడు కమల్ హాసన్‌లతో కలిసి కలిసి లోకేష్ ఒక భారీ మల్టీస్టారర్ చేయబోతున్నట్లు- కోలీవుడ్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. ఇద్దరు వయసు మళ్లిన గ్యాంగ్‌స్టర్ల కథ అని తెలుస్తుంది. ఇద్దరు లెజెండరీ నటుల ఇమేజ్‌కు తగ్గట్టుగా లోకేష్ కనగరాజ్ ఈ కథను సిద్ధం చేశాడని.. ఈ కథకు ఇద్దరు హీరోలు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఇక ఈ చిత్రాన్ని కమల్ హాసన్ సొంత నిర్మాణ సంస్థ అయిన రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ నిర్మించనుందని సమాచారం. దీనికి సంబంధించి త్వరలోనే ప్రకటన రాబోతుంది.

## థగ్ లైఫ్ ఫలితం.. నాన్నను దెబ్బతీయదు

### నటి శృతి హాసన్ కామెంట్స్



అగ్ర హీరోల సినిమాల్లో నటిస్తూ శ్రుతిహాసన్ హిట్‌లను సొంతం చేసుకుంటున్నారు. తాజాగా 'కూలీ' సినిమాతో ప్రేక్షకులను పలకరించి ఆకట్టుకున్నారు. ఇటీవల విడుదలైన ఈ చిత్రం విజయాన్ని అందుకుంది. ఈసందర్భంగా హాలీవుడ్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో శ్రుతి తన తండ్రి కమల్‌హాసన్ గురించి పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆయన ప్రభావం తనపై ఎంతో ఉందన్నారు. నేను కమల్ హాసన్ కుమార్తెగా పరిచయమయ్యాను. కాబట్టి నాపై ఆయన ప్రభావం చాలా ఉంటుంది. నా నటనను ఆయన యాక్టింగ్‌తో పోలుస్తుంటారు. కానీ దానివల్ల నేనెప్పుడూ ఇబ్బంది పడలేదు. ఆయన ఎప్పుడూ నావెంట ఉండడం నా అదృష్టంగా భావిస్తాను. ఇండస్ట్రీలోని ఎంతోమందిలో ఆయన స్ఫూర్తి నింపారు. నాన్న నుంచి ఎన్నో పాఠాలు నేర్చుకోవచ్చు. ఎంత ఎదిగినా ఒదిగిఉండాలని ఆయన దగ్గర నుంచే నేర్చుకున్నాను' అని తెలిపారు. ఇక కమల్ హాసన్ నటించిన 'థగ్‌లైఫ్' మిశ్రమ ఫలితాలను సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. దీనిపై శ్రుతిహాసన్ మాట్లాడుతూ.. బాక్సాఫీస్ నంబర్లు కమల్‌హాసన్‌ను ప్రభావితం చేయలేవని తెలిపారు. 'పదేళ్ల క్రితం ఇండస్ట్రీలో ఈ నంబర్ల ప్రస్తావన ఉండేది కాదు. మా నాన్న తన సొంత డబ్బు పెట్టి సినిమా తీసిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఆయనది నంబర్ల గురించి ఆలోచించే మనస్తత్వం కాదు. వాటి గురించి పట్టించుకోకుండా తన పని తాను చేసుకుంటారు' అని శ్రుతి హాసన్ వివరించారు.

## దరుంధర్ మూవీ షూట్‌లో ఫుడ్ పాయిజనింగ్




బాలీవుడ్ నటుడు రణ్‌వీర్ సింగ్ నటిస్తున్న ధురంధర్ మూవీ సెట్స్‌లో అపశృతి చోటుచేసుకుంది. కలుషిత ఆహారం తిని దాదాపు 120 మందికి పైగా సినీ కార్మికులు అస్వస్థత గురయ్యారు. దీంతో వీరిని ఆసుపత్రికి తరలించగా.. కార్మికులందరి ఆరోగ్యం స్థిరంగా ఉన్నట్లు- అధికారులు చెప్పారు. ధురంధర్ మూవీ షూటింగ్ కోసం వీరందరూ లేహ్‌కి వచ్చినట్లు తెలుస్తుంది. ఇక ఈ ఘటన జరిగిన ప్రదేశం నుంచి ఆహార శ్యాంపిళ్లను విశ్లేషణ కోసం సేకరించారు. ఫుడ్ పాయిజనింగ్ జరిగినట్లు- ఆస్పత్రి డాక్టర్లు చెబుతున్నారు. రణ్‌వీర్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'ధురంధర్'. ఈ సినిమాకు నేషనల్ అవార్డు విన్నర్ ఆదిత్య ధర్ దర్శకత్వం వహిస్తున్నాడు. 'ఉరి: ది సర్జికల్ ÷-టస్రైక్' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత ఆదిత్య ధర్ దర్శకత్వం వహిస్తున్న రెండవ చిత్రం ఇది. ఈ చిత్రం 2025 డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా విడుదల కాబోతుండగా.. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది.


## బిగ్ బాస్ హోస్ట్ గా నయనతారకు ఆఫర్!



ఇప్పటివరకూ బాలీవుడ్ బిగ్ బాస్ ని లేడీ బాస్ రూల్ చేసింది రెండు సీజన్లు మాత్రమే. లేడీ సూపర్ స్టార్ నయనతారకు బిగ్ బాస్ హోస్ట్ ఆఫర్ వరించిందా? ఏకంగా బాలీవుడ్ బిగ్ బాస్ హోస్టింగ్ బాధ్యతలే ఇవ్వాలనుకుంటున్నారా? అంటే అవుననే ప్రచారం తెరపైకి వస్తోంది. ఇప్పటివరకూ బాలీవుడ్ బిగ్ బాస్ ని లేడీ బాస్ రూల్ చేసింది రెండు సీజన్లు మాత్రమే. రెండవ సీజన్ ని శిల్పా శెట్టి హోస్ట్ చేయగా, మరో సీజన్ ని పరాఖాన్ హోస్ట్ చేసారు. ఆ తర్వాత మరే నటి హోస్టింగ్ బాధ్యతలు చేపట్టలేదు. అర్షద్ వార్సీ, అమితాబచ్చన్, సల్మాన్ ఖాన్, అమీర్ ఖాన్ ఇలా కొంత మంది స్టార్లు హోస్ట్ చేసారు. ఇప్పటికే బిగ్ బాస్ లో మేల్ డామినేషనే కనిపిస్తుంది. ఈ నేపథ్యంలో తదుపరి సీజన్ హోస్టింగ్ బాధ్యతలు నయనతారు కు అప్పగించాలని నిర్వాహకులు భావిస్తున్నారట. ఈ నేపథ్యంలో ఇటీవలే నిర్వాహకులు ఆమెను కలిసినట్టు తెలిసింది. నయనతార కూడా పాజిటివ్ గానే స్పందించిందట. కానీ చేస్తాను? లేదా? అన్న తుది నిర్ణయం ఇంకా వెల్లడించనట్లు తెలుస్తోంది. తాను ఎస్ చెప్పినా? నో చెప్పినా పాజిటివ్ గా తీసుకోవాల్సిందిగా కోరిందట. దీన్ని బట్టి నయనతార లో మార్పు స్పష్టంగా కనిపిస్తుంది. గతంలో ఇలాంటి అవకాశాలు వస్తే మరో మాట లేకుండా నో చెప్పేది. సినిమా ప్రచారానికి, ప్రకటనలకు చాలా కాలంగా నయనతార దూరంగా ఉంటోన్న సంగతి తెలిసిందే. ప్రచారం కోసం ప్రత్యేక ప్యాకేజీ ఆఫర్ చేసినా ? నో చెప్పేది. అయితే ఇటీవలి కాలంలో లేడీ సూపర్ స్టార్ కూడా పద్ధతి మార్చింది. మెగా స్టార్ చిరంజీవి 157వ సినిమా ప్రారంభానికి ముందే ప్రీ లాంచ్ ప్రచారంలో పాల్గొంది. దీంతో నిబంధనలు సడలించినట్లు నెట్టింట హైలైట్ అయింది. సొంత బ్యానర్లో సినిమా నిర్మాణం చేపట్టిన నాటి నుంచి ప్రచారం విలువ తెలుసుకున్న నటిగా హైలైట్ అయింది. ఈ నేపత్యంలోనే చిరంజీవి సినిమా విషయంలో ప్రచారం పరంగా పాజిటివ్ గా ఉన్నట్లు కనిపించింది. తాజాగా బిగ్ బాస్ నిర్వాహకులుతోనూ పాజిటివ్ గా మాట్లాడటం ఆసక్తికరం. మరి ఆమె హోస్ట్ చేస్తుందా? లేదా? అన్నది తేలాలంటే ఇంకా సమయం పడుతుంది.

## సందేశ సినిమాల్లో నారాయణమూర్తిదే పైచేయి

### నటుడు బ్రహ్మానందం కితాబు



ఆర్.నారాయణమూర్తి స్వీయ దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'యూనివర్సిటీ- పేపర్ లీక్'. ఇది ఆగస్టు 22న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో టీమ్ ప్రెస్‌మీట్ నిర్వహించింది. ఈ కార్యక్రమానికి బ్రహ్మానందం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆర్.నారాయణమూర్తితో తనకున్న అనుబంధాన్ని పంచుకున్నారు. ఈరోజు మన దేశ విద్యావ్యవస్థ మారిపోయింది. అది ఎలా ఉంది అనే అంశంపై తమ్ముడు నారాయణమూర్తి రూపొందించిన గొప్ప చిత్రమిది. నాకు ఆయన 40 సంవత్సరాలుగా తెలుసు. నిరంతరం ప్రజల గురించే ఆలోచిస్తారు. ఈ సినిమా కూడా పేద ప్రజల కోసమే తీశారని అన్నారు. నారాయణమూర్తి ఎన్నో త్యాగాలు చేశారు. ఆయన జీవితం మీకు అంకితం. చివరిశ్వాస వరకూ మీకోసం కష్టపడుతూనే ఉండాలని కోరుకుంటున్నాను. ఇది ఎంతో అందమైన సినిమా. ఇందులో నిజాలుంటాయి.. బూతులు ఉండవు, జీవితపు లోతులుంటాయి. 'పెద్ద వాళ్లకు కావాలంటే నాలో అమ్మడానికి చాలా ఉన్నాయి.. కిడ్నీ కూడా ఉంది' అంటూ సాగే కొన్ని డైలాగులు వింటే హృదయం కదిలిపోయింది. ఈ సినిమాను అందరూ చూడాలి. నాకు తెలిసినప్పటినుంచి ఆయన ఒకేలా ఉన్నారు. అవే చెప్పులు.. అదే ప్యాంటు-షర్ట్.. అదే ఆటో. ఒక్క సినిమా హిట్ అయితే ఈ రోజుల్లో మనం ఎలా ప్రవర్తిస్తున్నామో అందరికీ తెలుసు. 40 సంవత్సరాల కెరీర్‌లో ఎంతోమంది ఎన్నో ప్రలోభాలు పెట్టినా వాటికి తలొంచలేదు. నాకు వెంకటేశ్వరస్వామి అంటే ఇష్టం.. నారాయణమూర్తి అంటే ఇష్టం' అని అన్నారు. ఇక సినిమాను ఉద్దేశిస్తూ.. ఈ దేశాన్ని మళ్లీ బడిలో వేయాలి అని బ్రహ్మానందం చెప్పారు. నారాయణమూర్తి మాట్లాడుతూ.. 'తెలుగు చిత్ర పరిశ్రమలో బ్రహ్మానందం మహానటుడు, మహా జ్ఞాని. అన్నిటికీ మించి మాస్టారు. అందుకే ఈ సినిమాను ఆయనకు చూపించాను. ఆయన వెంటనే నా విజ్ఞప్తిని మన్నించి 'యూనివర్సిటీ'ని చూశారు. నన్ను ఆశీర్వదించారు. ఆయన స్పీచ్ వింటుంటే నాకు ఆనందబాష్పాలు ఆగలేదు' అంటూ భావోద్వేగానికి గురయ్యారు.

Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656